మంచి మాట*

"ఎత్తైన వాటిమీద కూర్చోవడం వల్ల ఎవరైనా గొప్పవారు కాగలిగితే ఎక్కువ ఎత్తుపైన కూర్చున్న కాకి మనకన్నా గొప్పది. ఉన్నతమైన గుణాలు మాత్రమే మనిషి విలువను పెంచుతాయి"..! ఎత్తైన శిఖరాలు కాదు...!


నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 93 ఆదివారం, డిసెంబర్ 28, 2025 , పేజీలు - 12 వెల : 2/-


## నేరాల నియంత్రణలో

# మెరుగైన ఫలితాలు

- ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నాం
- హైదరాబాద్‌కు నేరస్థులు రవాలంటే భయపడాలి
- కఠినంగా వ్యవహరిస్తూ గట్టి చర్యలు తీసుకుంటున్నాం
- గతేడాది కాలంలో నగరంలో తగ్గిన నేరాల సంఖ్య
- న్యూ ఇయర్ వేడుకల్లో అప్రమత్తంగా ఉండాల్సిందే
- వార్షిక నివేదిక విడుదల సందర్భంగా కమిషనర్



**హైదరాబాద్,డిసెంబర్ 27:** నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించామని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ అన్నారు. ఆపరేషన్ కవచ్, డ్రోన్ల వినియోగంలో ముందున్నట్లు తెలిపారు. తెలంగాణలో అడుగుపెట్టేందుకు ఇతర రాష్ట్రాల నేరగాళ్లు భయపడుతున్నారని చెప్పారు. 2025 వార్షిక నేర నివేదికను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నాం. ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో నేరాలు 15 శాతం తగ్గాయి. సైబర్ నేరాలు 8 శాతం, మహిళలపై నేరాలు 6 శాతం తగ్గాయి. పోక్సో కేసులు కూడా బాగా తగ్గాయి. గతేడాది అత్యాచార కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 నమోదయ్యాయి. కిడ్నాప్ కేసులు

మిగతా2లో...





## ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి

# తీవ్ర ముప్పు

- ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు నష్టం
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ,డిసెంబర్ 27:** దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శ లు గుప్పించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఖర్గే పలు కీలక అంశాలపై మాట్లాడారు. నరేగా రద్దును మహాత్మాగాంధీకి అవమానంగా, 'రైట్ టు వర్క్'పై మోదీ సర్కార్ క్రూర దాడిగా ఖర్గే అభివర్ణించారు. 'పేదల కడుపుపై తన్నిన మోదీ ప్రభుత్వం... పేదల కంటే కార్పొరేట్ల లాభాలే ముఖ్యం' అని ఖర్గే విమర్శించారు. ఐఖం హయాంలో అమలైన హక్కులను కాలరాస్తు న్నారని ఆరోపించారు.

మిగతా2లో...



## బంగ్లాదేశ్‌లో హిందువులను

# రక్షించాలి

- ప్రతి ఒక్కరూ ఇందుకోసం గళమెత్తాలి
- బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

**అమరావతి,డిసెంబర్ 27 :** బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పించాలని బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కోరారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దారుణాలపై ప్రతి ఒక్కరూ స్పందించాలన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడిన మాధవ్..

మిగతా2లో...

## మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై

# దర్యాప్తు

**పరారీలో నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్**



2లో

## పంచాయితీ ఎన్నికలు

# క్వార్టర్ మాత్రమే...

- సెమీ ఫైనల్ ఫైనల్ ఎన్నికలు ముందున్నయ్
- పంచాయితీలకు మీ అబ్బ సొమ్ము ఇవ్వడం లేదు
- రెండేళ్లలో గ్రామాలను పడావు పెట్టిన ఘనత రేవంత్‌ది
- మళ్లీ కెసిఆర్ సిఎం కావాలన్నదే జనం మాట
- ఒక్క భాషలో తిడితే..మూడు భాషల్లో తిడుతా
- మహబూబాబాద్ సర్పంచ్‌ల సభలో కెటిఆర్ ఎదురుదాడి



**మహబూబాబాద్,డిసెంబర్ 27 :** రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమే నని, సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు మున్ముందు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా కూడా అద్భుత ఫలితాలు సాధించాలని సూచిం చారు. మహబూబాబాద్‌లో సర్పంచ్‌లో సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక అని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే సెమీఫైనల్. ఆ తర్వాత 2028 అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్ అన్నారు. ఈ అన్ని దశల్లో అద్భుత ఫలితాలు సాధిస్తూ ఫైనల్‌లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నదే మనందరి కోరిక. ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక. ఎందుకంటే పాడై పోయిన వ్యవసాయాన్ని బాగుచేసింది కేసీఆర్. రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్' అని గుర్తుచేశారు. 'ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం

మిగతా2లో...

# డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

- అకున్ సబర్వాల్‌ను తిరిగి నియమించండి
- మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌ను విచారించండి
- రాష్ట్రం తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం



**హైదరాబాద్,డిసెంబర్ 27:** రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ కేసులను తీవ్రంగా పరిగణించడంలేదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితమవుతు న్నారని ఆక్షేపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు డ్రగ్స్ కేసులపై బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగల అప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు

మిగతా2లో...



# జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఆపాలి

**వారిని వెంటనే విడుదల చేయాలి: హరీశ్ రావు**

**హైదరాబాద్,డిసెంబర్ 27:** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్ట్‌ల న్యాయమైన పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందని

మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో

# పెరిగిన చలి

- పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**హైదరాబాద్,డిసెంబర్ 27:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత రోజు రోజుకూ ప ఎరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. దీంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గత పదేళ్లలో ఎక్కువ రోజులు తీవ్రమైన చలి కమ్ముకున్నది ఈసారి శీతాకాలంలోనే అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దాదాపు నెల రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా తక్కువగా నమోదవుతు న్నాయి. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఆరేడు డిగ్రీలకు పడిపోతున్నాయి. హైదరాబాద్‌లోనూ ఈసారి చలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఇంట్లో వెచ్చగా, బయట చలిగా ఉంటే...

మిగతా2లో...

ఆదివారం,
డిసెంబర్ 28, 2025

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



# మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు

**హైదరాబాద్,డిసెంబర్ 27:** మాసబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసుపై దర్యాప్తు కొనసాగు తోంది. మాసాబ్‌ట్యాంక్ డ్రగ్స్ కేసులో ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ పరారీలో ఉన్నాడు. అతడి కోసం ఈగల్ టీమ్, పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసులో ఈ నెల 17న ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వి ని అరెస్టు చేశారు. వారిని విచారించగా అమన్‌ప్రీత్ పేరు బయటకు వచ్చింది. ఈ ఇద్దరు వ్యాపారుల నుం చి అతడు డ్రగ్స్ కొన్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఇద్దరు వ్యాపారుల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ స్వాధీనం చేసుకుంది. గతేడాది కూడా అమన్‌ప్రీత్ సైబరాబాద్ పోలీసులకు పట్టుబడ్డాడు. మరోవైపు నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్వికి మరో నలుగురు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈకేసులో నిందితుడు ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నాడు. హీరోయిన్ సోదరుడి కోసం ఈగల్ టీం, మాసబ్ ట్యాంక్ పోలీసులు తీవ్రంగా గాలిస్తు న్నారు. ట్రూప్ బజార్‌కు చెందిన నితిన్ సింఘానియా, శ్రనిక్ సింఘ్విల అరెస్టుతో నటి సోదరుడు పేరు బయటకు వచ్చిన విషయం తెలిసిందే. పట్టుబడ్డ ఇద్దరు వ్యాపారులకు నలుగురు రెగ్యులర్ కస్టమర్లు సప్లై చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు వ్యాపారవేత్తల నుంచి నటి సోదరుడు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు బయటపడింది. వ్యాపారవేత్తల నుంచి 43 గ్రాముల కొకైన్, ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే టాలీవుడ్, బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉన్న ప్రముఖ నటి సోదరుడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాగా.. న్యూఇయర్ వేడుకల సందర్భంగా ఈగల్ టీం హైదరాబాద్ వ్యాప్తంగా దృష్టి సారించింది. డ్రగ్స్ నివారణకు ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇటీవల డిసెంబర్ 19న మాసబ్ ట్యాంక్ వద్ద ట్రూప్‌బజార్‌కు చెందిన ఇద్దరు వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు తరచుగా డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతని కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా.. గత సంవత్సరం కూడా డ్రగ్స్ కేసులో సైబరాబాద్ పోలీసులకు నటి సోదరుడు పట్టుబడిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరోసారి డ్రగ్స్ వ్యవహారంలో ఇరుక్కోవడం సంచలనంగా మారింది.

# డ్రగ్స్ కేసులో నిర్లక్ష్యం ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)

విచారణ ఏమైంది..? అని నిలదీశారు. అనేకమంది సెలబ్రిటీల పేర్లు బయటకు వచ్చాయి కదా..? ఏం చేశారని ప్రశ్నించారు. తమతోపాటు కేసీఆర్ కుటుంబ సభ్యులు కూడా డ్రగ్స్ తీసుకున్నారని.. గతంలో నిందితులు వాంగ్మూలం ఇచ్చారు కదా అని గుర్తుచేశారు. శనివారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు బండి సంజయ్. నిందితుల వాంగ్మూలం ఆడియో, వీడియో రికార్డు చేశారని తెలిపారు. తమ కుటుంబ సభ్యుల భవిష్యత్ నాశనమవుతుందనే భయంతోనే.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ కేసు నీరుగార్చారని ఆరోపించారు. అకున్ సబర్వాల్‌ను డ్రగ్స్ కేసు నుంచి ఎందుకు తప్పించారని ప్రశ్నించారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, వీడియో స్టేట్‌మెంట్స్‌ను నాటి సీఎస్ సోమేశ్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారని ప్రస్తావించారు. గతంలో సేకరించిన ఆధారాలు ఏమయ్యాయని నిలదీశారు. ఈ విషయంలో సోమేశ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని అన్నారు. డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ లీగల్‌గా విధులు నిర్వహిస్తోందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈగల్ టీమ్‌లో కొంతమంది డ్రగ్ పెద్దర్లతో రాజీపడుతున్నారని ఆరోపణలు చేశారు. అకున్ సబర్వాల్‌కి తిరిగి డ్రగ్స్ కేసు బాధ్యతలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తులు, సినీ ప్రముఖులు ఉన్నారు. పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే.. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదిక, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీమ్‌కు అప్పగించలేదు.. వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదు.కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఈగల్ టీమ్ వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్‌ను విచారించాలని అన్నారు. ఈగల్ టీమ్‌లో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు మాత్రం డ్రగ్స్ పెద్దర్లతో రాజీపడుతున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయా లపై ఉక్కుపాదం మోపాలంటే.. అకున్ సబర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన చలి

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత ఇంట్లో చలి వేస్తోంది, బయటికెళితే మాత్రం కాస్త ఉపశమనం అనిపిస్తోంది. శీతల గాలులు, మన ఇళ్ల గోడలే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి. దీనితో ఇళ్ల కాంక్రీటు గోడలు, శ్లాబులు రాత్రంతా చల్లబడి చలి పెరుగుతోంది. ఇళ్ల గోడలు, శ్లాబ్ నుంచి రోజంతా చల్లదనం వెలువడుతోంది. దీనితో ఇంట్లో చలివేస్తోంది. పై అంతస్తు, ఆపైన ఉండే వారికి శీతలగాలుల ప్రభావంతో మరింత ఎక్కువగా చలి ఉంటోంది. మరోవైపు ఆకాశంలో మేఘాలు లేకపోవడంతో, గాలిలో తేమశాతం తక్కువగా ఉంటుండటంతో సూర్యకిరణాలు నేరుగా దూసుకొస్తున్నాయి. సూర్యాస్తమయం వరకు ఈ ప్రభావం ఉంటోంది. తర్వాత మళ్లీ బయట చలిపెరుగుతోంది. ఇళ్లలో వెచ్చగా ఉంటోంది. హెచ్‌సీయూ, పటాన్‌చెరు, గచ్చిబౌలి, రాజేంద్రనగర్ వంటి శివారు ప్రాంతాల్లో 6-8 డిగ్రీల మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.తెలంగాణలో జనవరి రెండో వారం నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13 డిగ్రీలు, ఆపైన నమోదవుతాయని వాతావరణ వివరాలు, ముందస్తు అంచనాలు అందించే 'స్కైమెట్ ' వెబ్‌సైట్ అంచనా వేసింది. మరో వాతావరణ వెబ్‌సైట్ ఆక్యువెదర్.. జనవరి తొలివారం తర్వాత చలి నుంచి ఉపశమనం ఉంటుందని, నెలాఖరుకల్లా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 18-19 మధ్యకు చేరుతాయని పేర్కొంది. ఈనెల 31వరకు తీవ్రమైన చలి పరిస్థితులు కొనసాగుతాయని.. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరో 3-4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ నిపుణులంతా చెబుతున్నారు. సాధారణంగా 12 డిగ్రీలకుపైన ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు కాంక్రీటు గోడలు, శ్లాబులు ఆ చల్లదనానికి పెద్దగా ప్రభావితం కావు. అంతకన్నా ఎంత తగ్గుతూ పోతే.. అంతగా చల్లబడి, 'ప్రభావం అంతగా పెరుగుతుంది. రాత్రి ఉష్ణోగ్రతలు 8, 9 డిగ్రీలకు తగ్గిపోతే... గోడలు, శ్లాబు నుంచి తర్వాతి రోజంతా చల్లదనం వెలువడుతూనే ఉంటుంది. దానితో బయటికంటే ఇంట్లో చలి ఎక్కువగా ఉంటుంది. ఈ ఏడాది వానలు ఎక్కువగా కురవడం, ఉత్తర వాయవ్య దిశ నుంచి వీస్తున్న శీతల గాలులతో కనిష్ఠ ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి.

# పంచాయితీ ఎన్నికలు క్వార్టర్ మాత్రమే...

(మొదటి పేజీ తరువాయి)

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది కేసీఆర్. వ్యవసాయం కోసం 24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆర్. వెనుకబడ్డ మహబూబాబాద్‌ను జిల్లా కేంద్రం చేసింది కేసీఆర్. మహబూబాబాద్‌లో ఒక మెడికల్ కాలేజీని, ఒక నర్సింగ్ కాలేజీని, ఒక సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌ను పెట్టింది కేసీఆర్. అందుకే మళ్లొక్కసారి కేసీఆర్ అధికారంలోకి రావాలె అంటున్న' అని కేటీఆర్ చెప్పారు.గ్రామ పంచాయతీలకు ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులు ఎవని అత్త సొమ్ము కాదని కేటీఆర్ అన్నారు. మీ పంచాయతీకి నిధులు ఇవ్వం అని బెదిరిస్తారని, ఆ నిధులు ఎవని అబ్బ సొత్తో, అత్త సొమ్మో కాదని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో మనం ఎన్ని పంచాయతీలు గెలిచినం అన్నది లెక్కగాదు. మనం నూట ముప్పయో.. నూటా నలభయో గెలిచినం. వాళ్లు తొండిచేసి మనం గెలిచిన మరో పదో, ఇరవయో పంచాయతీలను లాక్కున్నరు. అయినా మనం బాధపడేది లేదు. భయపడేది లేదు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచి వచ్చిన సర్పంచ్ సోదరులారా.. ఇప్పుడు మీ మీద ఒత్తిడి ఉంటది. మీ ఎమ్మెల్యే మీకు నిధులు ఇయ్యనంటడు. మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనంటడు. మిమ్మల్ని ఇబ్బంది పెడుతడు. కానీ నేను ఒక్కటే చెబుతున్నా.. మీమీ గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి అబ్బ సొత్తో, ఎవరి అత్త సొమ్మో కాదు. అది ప్రభుత్వ సొమ్ము' అని చెప్పారు. గ్రామంలో మీదే పవర్. పంచాయతీకి వచ్చే నిధులను ఏ ఎమ్మెల్యే, ఏ ఎంపీ అడ్డుకోలేదు. అడ్డుకునే ప్రయత్నం చేసినా అది చెల్లదని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక రెండేళ్లలో పల్లెలు మాసిపోయినయ్. ట్యాంకర్లల్ల నీళ్లు పోసేటోడు లేడు. ట్రాక్టర్లలో డీజిల్ పోసెటోడు లేడు. కరెంటు బుగ్గపోతే పెట్టించేటోడు లేడు. పారిశుద్ధ్యం కూడా సక్కగ లేదు. అందుకే నేను బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లను కోరుతున్నా. మీ పని తీరు ఈ ముఖ్యమంత్రికి, మంత్రులకు సిగ్గొచ్చే విధంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ నేతలు గెలిచిన 4 వేల ఊళ్లు కళకళలాడు తున్నయ్.. మిగతా ఊళ్లు వెలవెలబోతున్నయ్' అనే చెప్పుకునే విధంగా మీరు పనులు చేయాలని, మిమ్మల్ని చూసి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు రావాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చే బాపతు కాదని, అవసరమైతే మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకమని కేటీఆర్ విమర్శించారు. అడ్డిమార్ గుడ్డిదెబ్బల సీఎం అయిన రేవంత్‌రెడ్డి సంతోషంగా ఉండక.. పొద్దున లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, ఏడ్సుడు తప్ప ఇంకో పని చేస్తలేదని ఎద్దేవా చేశారు. కొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్ అంటడు. కొన్ని రోజులు ఫార్ములా-ఇ అంటడు. ఎనకటికి ఎవడో ముఖం బాగలేక అద్దం పగులగొట్టుకున్నడట. రేవంత్‌రెడ్డి తీరు గూడా గట్లనే ఉన్నది. తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది.. 'కట్టిన ఇళ్లు, పెట్టిన పొయ్యి' లెక్క చేతుల పెడితే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు' అని కేటీఆర్ మండిపడ్డారు. 'ఆడబిడ్డలకు ఇస్తనన్న నెలకు రూ.2,500 సంగతి ఏమైందంటే.. నీ గుడ్లు పీకి గోటీలు ఆడుత అంటడు. రైతులకు ఇస్తనన్న రూ.15 వేల రైతుబంధు ఏమైందంటే.. నీ పేగులు తీసి మెడల ఏసుకుంట అంటడు. ఇసుంటి మాటలే తప్ప, పని చేసుడు చేతగాదు. అత్తకు రూ.4 వేలు అంటివి, కోడలికి రూ.2 వేలు అంటివి. నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అంటివి. తులం బంగారం అంటివి. నీ బొంద అంటివి. ఏడబాయె ఇయ్యన్నీ' అని దుమ్మెత్తి పోశారు.పాలిచ్చే బర్రెను అమ్మి, తన్నే దున్నపోతును తెచ్చుకున్నం' అని బాధపడుతున్నారు. ఇప్పటికైనా గుర్తుపెట్టుకోండి. కేసీఆర్ ఎవరికి బీఫామ్ ఇస్తే వాళ్లనే గెలిపించండి. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ బీఫామ్ ఇచ్చిన నేతలనే గెలిపించాలె. ఎందుకంటే మీరంతా ఒక్కటే గుర్తుపెట్టుకోవాలని చెప్పారు.

## జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఆపాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తెలిపారు. 'జీవో 252 సవరణను డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్న జర్నలిస్ట్‌లను అక్రమ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం. స్తున్నాం. జర్నలిస్టులకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 26,000 అక్రిడిటేషన్ కార్డు లు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు అనే బేధం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారు కేసీఆర్. కానీ, రేవంత్ రెడ్డి అక్రిడిటేషన్ కార్డులను 10 వేలకు తగ్గిస్తామని చెప్పడం దుర్మార్గం. డెస్క్ జర్నలిస్ట్‌లకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం. జర్నలిస్టుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తిగా మద్దతు తెలుపుతుంది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టుల తరఫున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం' అని ఎమ్మెల్యే వెల్లడించారు.

## పశుసంవర్ధక రంగ అభివద్ధికి పెద్దపీట: మంత్రి

**జగిత్యాల,డిసెంబర్ 27:** రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివద్ధికి పెద్దపీట వేస్తోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. పాడి రైతులకు అండగా నిలిచిందన్నారు. శనివారం నక్కలపేటలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో నట్టల నివారణకు ప్రభుత్వం రూ.4,43,70,974 ఖర్చు చేస్తుందన్నారు. వ్యాధులు తగ్గి జీవాల మరణాలు అదుపులో ఉంటాయన్నారు. రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో పశుపోషకుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. వ్యవసాయానికి అనుబంధంగా పాడి, గొర్రెల పెంపకం చేపట్టాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు.

# ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి తీవ్ర ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

2006లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ఈ పథకం గ్రామీణ భారత ముఖచిత్రాన్ని మార్చిందని, దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిందని, పేదరికం నుంచి బయటపడ్డ తరాన్ని సృష్టించిందని ఖర్గే చెప్పుకొచ్చారు. ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారని మండిపడ్డారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాల తరహాలోనేనని, రైతు ఉద్యమంలా దేశవ్యాప్త పోరాటం అవసరమని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. ఓఉఔఖీఇఉంపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సభ్యులకు ఖర్గే సూచించారు.కాంగ్రెస్ 'సంస్థా సృజన అభియాన్'ను కొనసాగిస్తామని ఖర్గే తెలిపారు. 500 జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తయిందని, బూత్ స్థాయి వరకూ పార్టీని బలోపేతం చేస్తున్నామని ఖర్గే చెప్పారు. 2026 ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమని ఆయన ప్రకటించారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులను రక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దురాగతాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రాజకీయ పార్టీ బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనించి.. పొరుగు దేశంలో హిందువుల రక్షణ కోసం గళం విప్పాలని కోరారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మూక దాడులను, హత్యలను సినీ ప్రముఖులు ఖండిస్తున్నారని మాధవ్ పేర్కొన్నారు. హీరోయిన్లు జాన్వీపూర్, కాజల్ అగర్వాల్, సీనియర్ నటి, మాజీ ఎంపీ జయప్రద చేసిన పోస్టులు కొంత ఊరట నిస్తున్నాయన్నారు. భారత విదేశాంగశాఖ బంగ్లాదేశ్‌పై ఘాటు గానే స్పందించిందన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు మాధవ్.

# నేడు అయోధ్యకు సిఎం చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్ 27:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివార) షెడ్యూల్ బిజీ బిజీగా ఉండనుంది. హైదరాబాద్ నుంచి ఉత్తరప్రదేశ్‌కు ముఖ్యమంత్రి వెళ్లనున్నారు. అయోధ్య రామ జన్మభూమిలోని శ్రీ రాముడు దర్శనం చేసుకోనున్నారు. మూడు గంటల పాటు అయోధ్యలో శ్రీ రాముని సన్నిధానంలో ఉండనున్నారు. సాయంత్రం ఐదు గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకోనున్నారు.సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు.. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబం విదేశీ పర్యటనకు వెళ్లనుంది. ఈ నెల 30వ తేదీ ఉదయం విదేశాలకు సీఎం కుటుంబం బయలుదేరనుంది. తిరిగి జనవరి నాలుగో తేదీన రానున్నారు. వ్యక్తిగత పర్యటన కోసం సీఎం చంద్రబాబు విదేశాలకు వెళ్తున్నట్లు సమాచారం.

# దళితుల భూమిని దౌర్జన్యంగా లాక్కుంటారా..?

- దుండిబీ నదిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల ఇసుకదోపిడీ
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**నాగర్ కర్నూల్,డిసెంబర్ 27:**మెడికల్ కాలేజీకి 40 ఎకరాల దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకువచ్చారని ఆక్షేపించారు. దుండిబీ నదిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ఇసుక దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన అని విమర్శలు చేశారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లాలోజాగృతి జనం బాటలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టకి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. అభివృద్ధి అవకాశాలు అందరికీ సమానంగా రావాలని సూచించారు. సామాజిక తెలంగాణ సాధనకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని పరుగులు పెట్టించినట్లుగా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. నల్ల మట్టి తీసేందుకు రైతుల వద్ద తీసుకున్న900 ఎకరాల భూమిని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో డిండి ప్రాజెక్ట్‌కి నీటిని తరలించలేదని.. ప్రభుత్వం మారిన కూడా ఇంకా సర్వేలే జరుగుతున్నాయని కవిత విమర్శించారు.

# నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

గతేడాది 324 నమోదైతే ఈ ఏడాది 166 అయ్యాయి. ప్రాపర్టీ వివాద కేసులు 64 శాతం మేర తగ్గాయి. నేరాల్లో శిక్షలు పడిన కేసుల సంఖ్య కూడా బాగా పెరిగింది. రోడ్డు ప్రమాదాల సంఖ్య 3,058 నుంచి 2,678కి తగ్గిందని వివరించారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్థంగా పనిచేస్తోంది. నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించాం. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. మాదకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని టీమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది జోనల్ వారీగా నార్కోటిక్ టీమ్‌లు ఏర్పాటు చేస్తాం. న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి. బహిరంగ వేడుకలు నిర్వహించాలని సూచిస్తున్నాం. మద్యం తాగిన వారు బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నాం. కుటుంబ సభ్యులతో ఇళ్లలోనే వేడుకలు చేసుకుంటే మంచిది. రాష్ అండ్ డేంజరస్ డ్రైవింగ్ కట్టడికి మరిన్ని చర్యలు చేపడతాం అని సజ్జనార్ తెలిపారు. చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోకూడదని.. చట్టాన్ని ఎవరు ఉపేక్షించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరించారు. హైదరాబాద్ పోలీసులు చాలా గట్టిగా యాక్షన్ తీసుకుంటారున్నారు. పెట్రోలింగ్ మెరుగుగా చేయడం, నిఘా పెంచడంతో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే గ్యాంగులు కూడా తెలంగాణలోకి రావాలంటే భయపడుతున్నారు.. నగరంలో ఎక్కడ దొంగతనం చేసిన పట్టు పడతామన్న భయం ఇతర రాష్ట్రాల్లో దొంగల్లో ఉంది.. అందుకే చాలామంది నేరస్తులు నగరానికి రావాలంటే భయపడుతున్నారు.. ఈ క్రమంలో కమిషనర్ సజ్జనార్ వార్షిక నివేదికను విడుదల చేశారు. హైదరాబాదులో నేరాల సంఖ్య 15శాతం తగ్గినట్లు వెల్లడించారు. మహిళల పై నేరాలు, ఫోక్సో కేసుల సంఖ్య పెరిగాయని తెలిపారు. ఈ ఏడాది 30,690 ఎఫ్ఐఆర్ లు నమోదు కాగా గతేడాది 35944 ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయని వెల్లడించారు. న్యూ ఇయర్ సందర్భంగా 126 ప్రత్యేక టీం లు పనిచేయబోతున్నాయని సజ్జనార్ వెల్లడించారు. న్యూ ఇయర్ రోజు తాగి వాహనాలు నడపొద్దని కోరుతున్నాము.. హైదరాబాద్ వాసులు పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తున్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా సహకరించాలని సీపీ కోరారు.డేంజరస్ డ్రైవింగ్ పై 5518 మంది పై కేసు నమోదు చేసి చార్జిషీట్లు దాఖలు చేశాము.. రాబోయే రోజుల్లో మెరుగైన పోలీసింగ్ చేయడానికి కసరత్తు చేస్తున్నాము.. ఈ ఏడాది మాదిరిగానే 2026 ఏడాదిలో హైదరాబాద్ వాసులందరూ కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని కోరుతున్నాము.. రోడ్డు ఎ హెడ్ అని వచ్చే ఏడాదికి ప్రత్యేక కార్యాచరణ పెట్టుకున్నాము.. సైబర్ క్రైమ్ ద్వారా ఈ ఏడాది 251.14 కోట్లు కొల్లగొట్టారు.. 30 కోట్లు రికవరీ చేశాం.. హైదరాబాద్ లో ఆహార పదార్థాల కల్తీ ఎక్కువగా మారింది.. ఎక్కడ అసలైందో ఏది నకలీయో తెలియని పరిస్థితి చోటు చేసుకుంది ఇందుకోసం ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశాము.. తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ పోలీసు, దేశంలోనే నెంబర్ వన్ పోలీస్ గా మంచి పేరుగాంచింది. ఆర్థిక సంబంధాలే మానవ సంబంధాలు కావు భార్యాభర్తలు ఇష్టముంటే ఒకరికొకరు కలిసి ఉండాలి లేదా విడిపోవాలి అంతేగాని ఒకరినొకరు చంపుకోవడం

## 12 వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలు







**కరీంనగర్ జిల్లా చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ పట్టణంలోని డా,, బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో 12 వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అథ్లెటిక్స్ గౌరవ అధ్యక్షులు పద్మా దేవేందర్ రెడ్డి, శ్రీధర్, మర్రి లక్ష్మారెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యజీవితంలో రాజకీయంగా ఎంత ఇబ్బంది ఉన్న ఆరోగ్యపరంగా, శారీరకంగా ఉండే మర్రి లక్ష్మారెడ్డిని రోల్ మోడల్ గా తీసుకుంటామని అన్నారు. ఎక్కడ మ్యాచ్ ఉన్నా నిర్వహణకు ప్రభుత్వంలో ఉన్నవారు మద్దతిస్తారని క్రీడాకారులకు తెలిపారు. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, చిత్తశుద్ధితో స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చిందని తెలిపారు. అందరికీ శారీరక శ్రమ తక్కువై ఆరోగ్యానికి ఇబ్బంది వస్తుందని, అందరూ ఉదయం లేవగానే వాకింగ్ ట్రాక్స్ కి వచ్చి ఉదయం నడక ద్వారా శారీరక ఫిట్నెస్ ఉంచుకోవాలని సూచించారు. మన ముఖ్యమంత్రి క్రీడల్లో నైపుణ్యాలను మెరుగుపరిచి ఒలంపిక్స్ లో రాష్ట్రం నుండి మెడల్ తెచ్చేలా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అనేక జాతీయ స్థాయి క్రీడలు హైదరాబాద్ లో ఇతర జిల్లాల్లో జరుగుతున్నాయని అన్నారు. భవిషత్ లో అథ్లెటిక్స్ మాత్రమే కాదు, ప్రతి ఆటలో ఒలంపిక్స్ లో రాష్ట్రం నుండి క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించాలని సూచించారు.ం

## కోతుల బారి నుండి రక్షించండి
### మున్సిపాలిటీలో టీచర్స్ కాలనీవాసుల ఫిర్యాదు



**చర్చ:- హుస్నాబాద్:-**కోతుల నుడి ప్రజలను కాపాడాలి కోరుతూ శనివారం రోజున హుస్నాబాద్ పట్టణం లోని టీచర్స్ కాలనీవాసుల ఆధ్వర్యంలో హుస్నాబాద్ మున్సిపల్ కార్యలయం సారిటరీ ఇన్స్పెక్టర్ బాలు ఎల్లం గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది
కోతుల సమస్య తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కోతుల నుడి ప్రజలను రక్షించాలి కోతుల పట్టేందుకు మున్సిపల్ ప్రత్యేక నిధులు కేటాయించాలి .టీచర్స్ కాలనీవాసులుకోతుల సమస్య తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు వాటిని వెంటనే పట్టుకొనిదుకు మున్సిపల్ శాఖ నుడి ప్రత్యేక నిధులు కేటాయించి కోతుల నుడి ప్రజల్ని కాపాడాలని కోరుతున్నాం వంద కొద్దీ కోతులు రాత్రి పగలు రోడ్ల వెంట తిరుగుతు ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి ఒక్క ఒక్క సారి తలుపులు తీసి ఉన్న ఇంటిలోకీ జోరపడి తినే వస్తువులు తీసుక వెళుతున్నాయి ఏదిరి తిరిగు తే గుంపుల కొద్దీ కోతులు వచ్చి ప్రజల మీదికీ కరువడానికీ వస్తున్నాయి కొంత మందని కరిచినాయి కూడా కోతులు రాత్రి పగలు ఇండ్లపైనే ఉంటున్నాయి కోతుల తోనే భయపడుతూ గడుపలిసి వస్తుంది కోతుల నుడి ప్రజల ఎదురుకొనే సమస్య ను ప్రభుత్వం పట్టించుకోని వెంటనే పరిష్కారించాలని కోరుతున్నాము ఈ కార్యక్రమం లో టీచర్స్ కాలనీ వాసులు అయిలేని మల్లికార్జున రెడ్డి అయిత కైలసం పూదరి మల్లేశం సావుల రవీందర్ సదానదం దుర్గయ్య కనుకయ్య గోవింద్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




**చర్చ:- కోహెడ : మండలంలో :**శనివారం రోజున సముద్రాల గ్రామపంచాయతీ మరియు సముద్రాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు కోలిపెల్లి వీరయ్య సోమయ్యకు 25,000/- గుండ ప్రసన్న చంద్రం గార్లకు 22,500/- విలువగల చెక్కులు అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో సముద్రాల గ్రామ నూతన సర్పంచ్ అట్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ చింతకింది సింగరయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం సత్తయ్య, ఉపాధ్యక్షులు మరియు వార్డ్ మెంబర్ గట్టు శ్రీనివాస్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంతంగి కనకయ్య, పరకాల శ్రీనివాస్, ఉప్పుల వెంకన్న, గడ్డం లక్ష్మారెడ్డి, చేర్యాల తిరుపతి, ఈసంపల్లి తిరుపతి, మెతుకు రజనీకర్ రెడ్డి, పిల్లి మహేందర్ పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మొదటి ప్రాధాన్యత పనులు



**చర్చ:- కోహెడ :- మండలంలో :** వింజపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి అన్నాడి శ్రీజ-జీవన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామంలో గల మొదటి ప్రాధాన్యత పనులు అయినటువంటి నల్లాల బావి మంచి నీటి సరఫరా, వీధిలైట్లు, మురుగు కాలువల నిర్వహణ పనులను



పరిశీలించడం జరిగిందిగ్రామ అభివృద్ధి పనులలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ ప్రజల రవాణా సౌకర్యార్థం కల్పించిన ఆర్టీసీ బస్సు ప్రయాణం చేయుటకు గ్రామానికి రోడ్డుకు ఇరువైపుల ప్రయాణానికి ఇబ్బంది గా ఉన్న ముళ్ల చెట్లు,ఏపుగా పెరిగిన పెద్ద చెట్ల కొమ్మలను ద్వారా తొలగించుటకు గాను గ సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీ కోరుకొప్పుల సుధీర్ గారు, ఉపసర్పంచ్ శ్రీ రంగనవేణి వెంకటస్వామి గారు మరియు పాలక వర్గ సభ్యులు శ్రీమతి మంద స్రవంతి-ధర్మేందర్,శ్రీమతి చిట్యాల కవిత-సంపత్, శ్రీ అన్నాడి రాజేందర్ రెడ్డి, శ్రీమతి మోర వైశాలి-రాజు, శ్రీ గర్రెపల్లి వేణు గౌడ్, శ్రీమతి కొమ్ముల దీప్తి-సునీల్ రెడ్డి,శ్రీ ద్యాగటి సతీష్,శ్రీ బోదాసు తిరుపతి, శ్రీ అక్కరవేణి సంపత్ గార్లు మరియు గ్రామ కారోబార్ బొమ్మడవేని ఆంజనేయులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలు ఎంపీ ఈటెల





**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు 80 ఏళ్ల వయసులో కూడా యువకులుగా ఉన్నారని చమత్కరించారు. ఈ సందర్భంగా 95 సంవత్సరాల వయసులో కూడా ఎక్కడ క్రీడలు నిర్వహిస్తే అక్కడ హాజరవుతున్న నల్లగొండకు చెందిన నిరంజన్ రెడ్డిని ఈటల రాజేందర్ సన్మానించారు. ఆటలు లేకపోవడం వల్ల పిల్లల్లో అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. మనదేశంలో మానవ సంపదకు, విద్యకు కొదువలేదు కానీ యువత ఆరోగ్యవంతంగా లేదని గమనించి ప్రధాని నరేంద్ర మోదీ క్రీడలను





ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఖేలో ఇండియా పేరుతో స్కూల్స్ లో మాత్రమే కాకుండా.. ప్రతి పార్లమెంట్ సభ్యుడు వారి నియోజకవర్గాల్లో క్రీడాకారులను కలవాలని, అన్ని రకాల క్రీడలను ప్రోత్సహించాలని ఆదేశించారు అంటే ప్రధానమంత్రి మోడీ క్రీడలకు ఎంత ప్రాముఖ్యత ఇస్తున్నారు అర్థం చేసుకోవచ్చని అన్నారు. మోడీ పిలుపు మేరకు కోట్ల మంది ఖేలో ఇండియా కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. ఏషియన్ గేమ్స్, కామన్ వెల్త్ గేమ్స్ ప్రపంచ క్రీడలలో భారతదేశం గణనీయమైన ప్రగతి సాధిస్తుందని, ఇంకా ఎక్కువ పథకాలు సాధించాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు.నా పక్కన ఉన్న లక్ష్మారెడ్డికి 81 సంవత్సరాలు ప్రతిరోజు గ్రౌండ్లో ఉంటారు. ఆయనే మనకు ఆదర్శనం. వారి స్ఫూర్తిని అందుకొచ్చుకోవాలని అన్నారు. కేవలం సెల్ఫోన్, కంప్యూటర్లలోనే మునిగి తేలకుండా పిల్లలను ఆటలు ఆడించాలని, మానసిక ఉల్లాసానికి, మానవ సంబంధాలకు కనెక్టివిటీ ఈ క్రీడలని పేర్కొన్నారు. ఆరోగ్యం లేకపోతే అన్నీ వ్యర్థమని, పిల్లలు చెడు అలవాట్లకు పోకుండా ఉండాలంటే క్రీడల మీద దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు పిల్లలను నిర్వీర్యం చేస్తున్నాయని, వీటిని అంతం చేయడానికి నషా ముక్త్ భారత్ అంటూ నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. చెడు అలవాట్లను అంతం చేయగలిగిన శక్తి క్రీడలకు ఉందని, మానవ సంబంధాలను పరిపుష్టి చేసే సత్తా కూడా క్రీడలకు ఉందని, అందుకే గ్లక్రీడలను ప్రోత్సహించాలని,
క్రీడల పోటీలకు మా సహకారం కూడ ఉంటుందని తెలిపారు.

## సత్తుపల్లి లో సైబర్ క్రైమ్ కేసు కలకలం...

- రూ 2.50.కోట్లు ఖాతాలో జమ పై ఫిర్యాదు
- పోలీసుల గోప్యత పై అనుమానాలు

**చర్చ, సత్తుపల్లి:**సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు మండలం ఎర్రబోయిన పల్లి గ్రామానికి చెందిన పోట్రు ప్రవీణ్, ప్రకాష్, యేపూరి గణేష్, వేంసూరు మండలం లింగపాలెం గ్రామానికి చెందిన మోరంపూడి చెన్నకేశవ, టీ పవన్ కుమార్ తో కలిసి హైదరాబాద్, కలకత్తాలో ఏడుగురు కాల్ సెంటర్లు ఉద్యోగులను ఏర్పాటు చేసి కాల్ సెంటర్లో టెక్నికల్, సాఫ్ట్వేర్ హ్యాకింగ్, మీద అనుభవం ఉన్న ఉద్యోగులను రిక్రూట్మెంట్ చేసుకొని ఆస్ట్రేలియా దేశానికి చెందిన పౌరులకు ఫేక్ మెయిల్స్, పంపి వారి కంప్యూటర్స్ హ్యాక్ చేసి కస్టమర్ సర్వీస్ నెంబర్ వారు వీళ్ళని సంప్రదించే లాగా నెంబర్లు ఇచ్చి ఎనీ డెస్ క్ సహాయంతో సూమారు 40.మంది ఆస్ట్రేలియా దేశానికి చెందిన పౌరులు ఎనీ డెస్క్ సహాయంతో హెల్ప్ లైన్ ను సంప్రదించగా వారి కంప్యూటర్లు యాక్ చేసి ఎకౌంటు వివరాలతో కూడిన సమాచారం అకౌంట్లో ఉన్న డబ్బులు ఆస్ట్రేలియాలో ఉన్న ఇండియన్ స్టూడెంట్స్ ఖాతాలకు మళ్లించి అక్కడి నుంచి కీప్టో కరెన్సీ ద్వారా తిరిగి ఇండియాకి రప్పించారని ఫిర్యాదు మేరకు ఆస్ట్రేలియా ఇంటిలిజెన్సీ విభాగం హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించగా సుమారు రూ.8 నుంచి 10 కోట్ల సైబర్ క్రైమ్ భారీ కుంభకోణం వెలుగులోనికి వచ్చింది. దీనిపై ఆరుగురు వ్యక్తులపై సైబర్ క్రైమ్ ఎస్ ఓ టి పోలీసులు కేసు నమోదు చేసి పలువురిని ఇటీవల అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు,రూ 2.50 కోట్లు ఖాతాలో చేరటం పై ఫిర్యాదు
సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామానికి చెందిన ఒకరు ఖాతాలో ఇటీవల రూ 2.50.కోట్లు రూపాయలు నగదు విదేశాల నుంచి హవాలా రూపంలో వచ్చి చేరటం పై పోలీసులకు ఖాతా దారుడు ఫిర్యాదు చేయగా ఆ కేసు దర్యాప్తు జరుగుతుండగా ఈ కేసులో పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు ముఖ్య




అనుచరులు 4.గురు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఎన్నికల సందర్భంలో సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో హవాలా డబ్బుతోనే రెబల్ అభ్యర్థులను గెలుపుకు వినియోగించారని పలువురు నాయకులు ఫిర్యాదు చేయడంతో సత్తుపల్లి లోని ముఖ్య అనుచరులు ఆందోళనకు గురి అవుతున్నారు. ఇది ఇలా ఉండగా ముఖ్య అనుచరుల్లో కొందరు ఇటీవలే ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని విలాసవంతమైన వాహనాలు కొనుగోలు చేసి దర్జాగా తిరుగుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీని వెనకాల నలుగురు పాత్ర కూడా ఉన్నట్లు గుసగుసలు బహిరంగంగానే వినపడుతున్నాయి. ఈ నలుగురిపై సైబర్ క్రైమ్ పోలీసులు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు విశ్వసనీయ సమాచారం వీరికి సైబర్ క్రైమ్ ఇటీవల సైబర్ క్రైమ్ కేసులో అరెస్ట్ అయిన వ్యక్తులకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో సైబర్ క్రైమ్ ఎస్ఓ టి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.....
పోలీసుల గోప్యత పై అనుమానాలు
రూ 10.కోట్ల విలువైన సైబర్ నేరానికి పాల్పడినట్లు ఆరోపణల కేసులో నమోదయింది ఇందులో కల్లూరు మండలం ఎర్రబోయిన పల్లికి చెందిన పోటు ప్రవీణ్ ప్రధాన నిందితుడుగా



పోలీసులు గుర్తించారు. మరో ఆరుగురి పాత్ర ఉందని పోలీసులు విచారణలో తేల్చారు. ఈ మేరకు ఇటివల ప్రవీణ్ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి రెండు రోజులు గడిచినా పోలీస్ శాఖ నుంచి అధికారికంగా సమాచారం మీడియాకు విడుదల చేయకపోవడం చర్చ నీయంగా మారింది. పోలీస్ శాఖ సవాలుగా తీసుకున్న ఈ కేసు దర్యాప్తు వేగంగా జరుగుతున్నప్పటికీ గోప్యత ప్రదర్శించటానికి పై రాజకీయ ఒత్తిళ్లు కారణమా..? ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతుంది. చిన్న పాటి కేసు నమోదు అయితేనే ప్రెస్ మీట్ పెట్టి లేదా ప్రెస్ నోట్ విడుదల చేస్తారు కానీ దేశాల మధ్య జరిగిన సైబర్ నేరంలో సూత్రధారులు పాత్రధారులు ఎవరు విచారణ ఎంత పూర్తయిందో బయటికి చెప్పకపోవడం పై, రాజకీయ విశ్లేషకులు, స్థానిక ప్రజల నుంచి పలు అనుమానాలు సందేహాలు వ్యక్తంఅవుతున్నాయి.

## పతకాలే లక్ష్యంగా విద్యార్థులకు క్రీడల్లో తర్ఫీదు

### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పతకాలు సాధించేలా తెలంగాణ విద్యార్థులకు క్రీడల్లో తర్ఫీదు వస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. శనివారం అంబేద్కర్ స్టేడియంలో 12వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పథకాలు సాధించేలా విద్యార్థులకు క్రీడా నైపుణ్యాలు మెలకువలు నేర్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని నెలకొల్పిందన్నారు. భవిష్యత్తులో జరిగే అన్ని రకాల క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల ప్రాతినిధ్యం ఉండేలా విద్యార్థులను ప్రోత్సహిస్తామని పొన్నం ప్రభాకర్ అన్నారు. నిత్య జీవితంలో క్రీడలు భాగం కావాలన్నారు. విద్యార్థులే కాకుండా పెద్దవారు కూడా వయసుతో సంబంధం లేకుండా క్రీడల్లో







సాధన చేయాలని, వ్యాయామ అలవాట్లు కొనసాగించాలన్నారు. క్రీడల నిర్వహణకు ప్రభుత్వ ప్రోత్సాహం తప్పకుండా ఉంటుందని మంత్రి తెలిపారు.మానసిక ఉల్లాసానికి, శారీరక దేహ ధారుడ్యానికి క్రీడలు తోడ్పడుతాయని
రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. క్రీడాకారుల్లో మానసిక పరిపక్వత, మనోనిబ్బరం మెండుగా ఉంటుందన్నారు. క్రీడల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అథ్లెటిక్






నిర్వాహకులను ఆయన అభినంది ంచారు. శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు దోహదప డతాయని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యన ారాయణ అన్నారు. అనేక ఒత్తిళ్ల నుంచి క్రీడలు ఉపశమనం కలిగిస్తాయన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, అందుకే ప్రభుత్వం ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాటుప డుతున్నదని కవ్వంపల్లి తెలిపారు.
అందులో భాగంగానే క్రీడలను, క్రీడాకా రులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని ఆ యన గుర్తు చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక క్యాంపు






చర్చ:- హుస్నాబాద్: శనివారం రోజున :సుందరగిరి లో ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక క్యాంపు ప్రారంభించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్సుందరగిరి లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ ఎన్ఎస్ఎస్ యూనిట్ వారిచే ఏడు రోజులపాటు శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి గారు తెలిపారు. శనివారం నాడు జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ శ్రీమతి జంగా శిరీష రమణ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములై ఉండాలని, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. పచ్చదనం పరిశుభ్రత, ఆరోగ్యం పైన అవగాహన, మూఢనమ్మకాలు మరియు సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడటం వంటి కార్యక్రమాల ద్వారా సమాజ శ్రేయసుకు తోడ్పడాలని హితువు పలికారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆత్మీయ అతిథిగా విచ్చేసిన, ఎన్ఎస్ఎస్ ఇందిరాగాంధీ జాతీయ అవార్డు గ్రహీత శ్రీ సంగోజు మనోహరాచారి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం యొక్క లక్ష్యాలను మరియు దానిలో పాల్గొనడం వలన విద్యార్థులకు ఒనగురే ప్రయోజనాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ను ఉత్తేజ పరచుటకై వారు ఆలపించిన గానం అందరిని ఆకట్టుకున్నది. కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామ అభివృద్ధిలో విద్యార్థులు జాతీయ సేవా పథకం ద్వారా భాగస్వాములు కావాలని కోరారు. మండల విద్యాధికారి శ్రీమతి వోజ్జల పావని మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, సేవ వలన మనో వికాసం తో పాటు వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని తెలిపారు. గ్రామ వైద్యాధికారిణి డాక్టర్ నిహారిక స్త్రీలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల గురించి వివరిస్తూ ఆ సమస్యల పట్ల వాలంటీర్లు గ్రామీణ స్త్రీలలో అవగాహన కల్పించాలని తెలిపారుఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి ఇందిర నైనా దేవి ఏడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల పట్టికను వివరించారు. వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని గ్రామ ఉపసర్పంచ్ రాజు తెలిపారు. అనంతరం వాలంటీర్లతో గ్రామ అభివృద్ధికి సమాజ శ్రేయస్సుకు పాటుపడుతామని డాక్టర్ బాలరాజు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, వార్డు మెంబర్లు, అధ్యాపక బృందం మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# తాసిల్దార్, ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ లు శీలం చంద్రశేఖర్ రెడ్డి, భూక్య బాలాజీ





చర్చ :వైరా :వైరా మండలం నారపనేని పల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి ,ఖానాపురం సర్పంచ్ భూక్య బాలాజీ శనివారం వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావుతో కలిసి తాహసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో సక్రియను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారపునేనిపల్లి సెక్రెటరీ వేమిరెడ్డి అనూష, పమ్మి అశోక్ ,వీరంశెట్టి సీతారాములు ,షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు

# ముదిరాజ్ సర్పంచుల సన్మాన సభను విజయవంతం చేయండి

- తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్






హైదరాబాద్, డిసెంబర్ 27, చర్చ:సికింద్రాబాద్ ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. డిసెంబర్ 30 వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతీ ఆడిటోరియంలో ఉదయం 11 గంటలకు జరగనున్న ముదిరాజ్ సర్పంచుల సన్మాన కార్యక్రమంను ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ముదిరాజ్ సమాజం మొత్తం సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సన్మాన సభ ముదిరాజ్ సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి ముదిరాజ్ సర్పంచ్ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన సూచించారు.సాంకేతిక కారణాల వల్ల ఎవరికైనా వ్యక్తిగతంగా ఫోన్ కాల్ లేదా ఆహ్వానం అందకపోయినా, ఈ ప్రకటనను అధికారిక ఆహ్వానంగా భావించి కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన అన్నారు. అదేవిధంగా, ప్రతి ముదిరాజ్ కులస్తుడు ఈ వేడుకను తమ స్వగృహ కార్యక్రమంగా భావించి పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ స్థాయిలో ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో సేవలందిస్తున్న ముదిరాజ్ సర్పంచుల సేవలను గుర్తించి గౌరవించేందుకు ఈ సన్మాన సభ ఒక చారిత్రక వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

- బిగ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని పిలుపు



చర్చ:- అక్కన్నపేట్ : మండలంలో :ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచగా గెలిసిన సర్పంచులను ఉప సర్పంచ్ లను వార్డు సభ్యులను అక్కన్నపేట్ మండలం లోనిమాలిచేరు తండా సర్పంచ్ గుగులోతు మహేందర్ నాయక్, వార్డ్ మెంబెర్ బానోతు కుమార్ రేకొండ సర్పంచ్ ఎడల వనేశ్, వార్డ్ మెంబెర్ ప్రవీణ్ రెడ్డి, కపూర్ నాయక్ తండా సర్పంచ్ మాలోతు మణి-కనకయ్యవార్డ్ మెంబెర్ బానోత్ సంపత్ కేశనాయక్ తండా సర్పంచ్ లౌడియా సులోచన-దేవన్ నాయక్ మరియు వార్డ్ మెంబెర్ లౌడియా అనిల్, శ్రీనివాస్, లలిత,భాస్కర్, గుగులోతు కిషన్, రమేష్ మబ్బుకుంట తండా గ్రామ సర్పంచ్ భూక్య కృష్ణ నాయక్ ఉపసర్పంచ్ మాలోతు రాజేందర్, భూక్య భాస్కర్, మాలోతు రజిత- వీరన్న, భూక్య అరుణ -రాజు లను మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా గెలిచిన సర్పంచులు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను రాబట్టుకోవడంతోపాటు గ్రామస్తుల సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొండరెడ్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

- పూసుకుంట గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.
- గిరిజన గ్రామంలో తుమ్మల, జారే పర్యటన.
- మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేయాలి.
- గిరిజనుల అభివ ృద్ధికి ఎన్ని కోట్లు అయిన ఖర్చు చెయ్యడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధం.





చర్చ:- అశ్వారావుపేట :మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే కొండరెడ్లలో గిరిజన కుటుంబాలలో వెలుగులు నింపేలా ఐటీడీఏ ప్రణాళికలు సిద్ధం చేసి ఆర్థికంగా అభివ ృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవడానికి జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో అన్ని శాఖల అధికారులతో నెలవారి మాస్టర్ ప్లాన్ తయారుచేసి శాశ్వత నిర్మాణాలు చేపట్టి పూసుకుంట గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలో తుమ్మల పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండరెడ్ల గిరిజనుల కుటుంబాలతో పాటు ఎన్నో ఏళ్లుగా జీవిస్తున్న గుత్తి కోయ కుటుంబాలకు కూడా అన్ని సౌకర్యాలు కల్పించాలని ముఖ్యంగా విద్య వైద్యం వ్యవసాయం అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని చేతివ ృత్తులు అంతరించకుండా ఐటీడీఏ ఆధ్వర్యంలో చేయూత అందించాలని కొండరెడ్ల గిరిజన కుటుంబాల అభివ ృద్ధికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ద్వారా ఎన్ని కోట్లయినా ఖర్చు పెట్టడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. ముఖ్యంగా ఈ గ్రామంలో సబ్ సెంటర్ నిర్మాణం అంగనవాడి భవనము పాఠశాల భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. పిల్లలు ప్రతిరోజు పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయులు చూడాలని ఐదవ తరగతి కంటే పై చదువులు చదివే పిల్లలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న గురుకుల పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వ్యవసాయం చేసుకుంటున్న రైతుల భూముల వివరాలు చిన్న పిల్లలకు హెల్త్ కార్డులు జీవిత బీమా సౌకర్యం అలాగే మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు. ప్రతి రైతు పంట పొలాలలో ఉన్న జామాయిల్ చెట్లను తీయించివేసి పామాయిల్ చెట్ల మొక్కలను వేయించి అంతర్ పంటలుగా కూరగాయలు కానీ ఇతర పంటలు వేసుకొని జీవనోపాధి పెంపొందించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. కొండరెడ్ల కుటుంబాలు కోరిన విధంగా ఏప్రిల్ వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని అలాగే సబ్ సెంటర్ నిర్మాణం గ్రామపంచాయతీ భవనం పామాయిల్ మొక్కల పెంచుకునే కుటుంబాలకు బోరు సోలార్ తో కరెంటు సౌకర్యం కల్పిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు రాని కుటుంబాలకు త్వరలో అందరికీ ఇండ్లు వచ్చేలా చూస్తామని అన్నారు. కొండరెడ్ల గ్రామాలకు క్యాజ్ వేలు చెప్తాల నిర్మాణం రోడ్డు సౌకర్యం కొరకు దాదాపు 30 కోట్ల రూపాయలు కేటాయించామని ఏప్రిల్ మాసానికి పనులు ప్రారంభించాలని అన్నారు. అలాగే కొండ రెడ్ల గిరిజన కుటుంబాలలోని ప్రతి సభ్యుడు సంవత్సరానికి రూ.1000 చెల్లిస్తే ఐదు రకాల ప్రమాదాల వలన 15 లక్షల రూపాయలు బీమా వస్తుందని సంబంధిత అధికారులు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలని అన్నారు. నాగరిక సమాజంలో ఎలాంటి సౌకర్యాలు ఉంటాయో అదే రీతిలో ఆదివాసి గిరిజన గ్రామాలలో ఉండేలా సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రాధాన్యమని ఆయన అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే కొండరెడ్ల అభివ ృద్ధి..

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల కాలంలోనే కొండరెడ్ల కుటుంబాల అభివ ృద్ధికి అన్ని కొండరెడ్ల గ్రామాలలో అన్ని సౌకర్యాలు కల్పించామని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ముఖ్యంగా గ్రామాలకు రోడ్లు కరెంటు నీరు వ్యవసాయానికి సంబంధించిన అన్ని వనరులు సమకూర్చామని, 237 కొండ రెడ్ల గిరిజన కుటుంబాలకు వందశాతం ఇల్లు అందించామని అశ్వారావుపేట నియోజకవర్గానికి 11 కోట్ల వ్యయంతో అభివ ృద్ధి పనులు చేపట్టామని ముఖ్యంగా పూసుకుంట గ్రామంలో 21 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ చేసి అందించామని తెలిపారు. గోగులపూడి, తిరుమలకుంట, గాండ్లగూడెం, కట్టుకూరు ఏప్రిల్ నాటికి మిగతా కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. ప్రతి కుటుంబం అంది వచ్చిన వనరులను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగంలో ముందుండాలని అన్నారు.

సమస్యలుంటే నా ద ృష్టికి తీసుకురండి...

ఏమైనా సమస్యలు ఉంటే తన ద ృష్టికి తీసుకురావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు.

మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న కొండరెడ్ల కుటుంబాలు ఏ సమస్య వచ్చిన వెంటనే నా ద ృష్టికి తీసుకొని రావాలని ఏ సమస్య ఉన్న ముందుగా గ్రామ సర్పంచికి తెలియజేయాలని అలాగే వివిధ శాఖల అధికారులు ముఖ్యంగా తాసిల్దార్, ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ కొండరెడ్ల కుటుంబాల ఇంటింటికి తిరిగి వారికి కావాల్సిన మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకోవాలని అన్నారు. కొండరెడ్ల రైతుల భూముల వివరాలు ఆన్లైన్లో పొందుపరిచి ప్రతి గ్రామపంచాయతీలో ప్రదర్శించాలని వ్యవసాయ అధికారులు రైతులు వారి పంట పొలాలలో వేసే పంటలను పరిశీలించాలని అన్నారు. కొండరెడ్ల కుటుంబాలు వ్యవసాయం మీదే కాక హార్టికల్చర్, సెరికల్చర్ హారములపై ద ృష్టి సారించాలని రైతులు సొసైటీ ఏర్పాటు చేసుకుంటే 90 శాతం సబ్సిడీతో పట్టు పురుగుల పెంపకం, కోళ్ల ఫారాలు, మేకల పెంపకం వంటి చిన్న పరిశ్రమలు పెట్టుకొని జీవనోపాధి పొందవచ్చు అని అన్నారు. పట్టుపురుగుల పెంకపం కొరకు మలబరి తోటలు పెంచుకుంటే నెలకు లక్ష రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని అలాగే కౌజు పిట్టల పెంపకం వంటి ఫారాలు కూడా ఏర్పాటు చేసుకోవచ్చని కానీ రైతులు కొద్దిగా కష్టపడితే ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు.మౌలిక వసతుల కల్పనకు క ృషి...గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడానికి తన వంతుగా క ృషి చేస్తానని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ అన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో జీవించే కొండ రెడ్ల కుటుంబాల రాబోయే తరానికి విద్య వైద్యం మౌలిక వసతుల కల్పనకు ఐటిడిఏ ద్వారా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ముఖ్యంగా పూసుకుంట గ్రామానికి మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఈ గ్రామస్తులు కోరిన విధంగా గతంలో టెంట్ హౌస్, వ్యవసాయానికి సంబంధించిన రైతులకు ఐదుగురికి కరెంటు మోటార్లు, అందించామని ఇంకా 12 మంది రైతులకు అందించడానికి ప్రణాళికలు రూపొందించామని, అలాగే పవర్ టిల్లర్స్ సోలార్ లైట్లు రెండు డ్రిప్ట్ ఇరిగేషన్ కి సంబంధించిన మిషన్లు అందించామని యువకులకు నైపుణ్యాలు పెంపొందించు కొనుటకు వివిధ రంగాలలో ప్రత్యేక శిక్షణలు అందించి వారి జీవనోపాధికి క ృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం 18 మంది కొండ రెడ్ల గిరిజన రైతులకు 75 ఎకరాలలో పామాయిల్ మొక్కలు పెంచుకోవడానికి ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్లో పామాయిల్ మొక్కలు నాటి, ఊట్ల రాజారెడ్డి పొలంలోని డ్రిప్ ఇరిగేషన్ మోటారు ప్రారంభించారు. ఒక కోటి 5 లక్షల రూపాయల విలువగల జన్మన్ పథకం కింద శాంక్షన్ అయిన ఇండ్లకు సంబంధించిన అర్హత పత్రాలు 18 మంది కొండ రేడ్ల గిరిజనులకు అందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఊట్ల మాధవరెడ్డి, సత్తెమ్మ, ముత్తారెడ్డి లకు ఒక లక్ష 80 వేల 440 రూపాయల విలువగల కరెంటు మోటార్లు, యాట్ల నాగిరెడ్డి ఉమ్మల రాజిరెడ్డి 24 వేల రూపాయల విలువగల తైవాన్ స్ప్రే మిషన్లు, యాట్ల శ్రీదేవి 50 వేల రూపాయల విలువగల రెండు ఫ్లోర్ మిల్స్ మిషన్లను సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఇందిరమ్మ చీరలు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, హౌసింగ్ పి డి.రవీంద్రనాథ్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, టీజీ ఆయిల్ ప్యాడ్ రాధాకృష?, ఆర్ అండ్ బి డీఈ నాగేశ్వరరావు, ఎంపీఓ రామారావు, ఇన్చార్జి తాసిల్దార్ వాణి, హౌసింగ్ ఏఈ రాము, జిల్లా ఉద్యానవన అధికారి కిషోర్, పూసుకుంట సర్పంచ్ ఊట్ల రాజిరెడ్డి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రబీ వరి పంటకు బోనస్ డబ్బులు వెంటనేవెయ్యా

- జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్



చర్చ: వైరా :రాష్ట్ర ప్రభుత్వం గత రబీ సీజన్లో రైతులకు వేయవలసిన సన్నవట్ల బోనస్ వేయకుండా రైతులను అప్పుల ఊబిలో కూరుకొని పోయే విధంగా చేస్తుంది అసలే రవి పంటలు ధాన్యం దిగబడి రాక రైతులు ఆర్థికంగా నష్టపోవడం పోతున్నారు రైతులు బోనస్ వ స్తుందని ఆశతో సన్న రకం దాన్యం పండించారు, గత సీజన్లో రబీ పంటకు బోనస్ వేయకపోగా రైతులకు ధాన్యములో నాణ్యత లేదని అనధికారికంగా క్వింటాకు ఐదు కేజీల నుండి పది కేజీల వరకు తరుగు తీయడం వలన రైతులు ఒక్కో క్వింటాకు సుమారు 150 నుండి 200 రూపాయల వరకు నష్టపోతున్నారు, రైతులకు మూలికే నక్కపై తాటి కాయ పడ్డట్టు అయింది,గతంలో రబీ పంట బోనస్ ఖరీఫ్ పంటతో కలిపి వేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మాత్రం ఖరీఫ్ పంట సన్నవడ్లకు మాత్రమే కొంతమంది రైతులకు బోనస్ వేయడం జరిగింది ఇలా జరగటం వలన గతరబీ సీజన్లో వేసిన రైతులకు బోనస్ రాదని రైతులే రబి పంట బోనస్ గురించి మర్చిపోయే విధంగా తయారు చేయడం జరుగుతుంది కాబట్టిరైతులు అధైర్యపడుతున్నారు,దీనిపై రైతులకు నిజాలు చెప్పి.రబీ వరి పంట కూడా బోనస్ వేసి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాను..

# అడవి మంటల నివారణపై అవగాహన కార్యక్రమం




చర్చ : వైరా డిసెంబర్ 27: ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం, గద్దలగూడెం గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అడవి మంటల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా అధికారులు మాట్లాడుతూ వేసవికాలంలో అడవుల్లో మంటలు చెలరేగడం వల్ల వ ృక్ష సంపద, వన్యప్రాణులు, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు.

అడవుల్లో నిర్లక్ష్యంగా నిప్పు పెట్టడం, పశువుల మేత కోసం గడ్డి కాల్చడం, వంటల అనంతరం మంటలను పూర్తిగా ఆర్పకపోవడం వంటి కారణాల వల్ల అడవి మంటలు ఏర్పడుతున్నాయని వివరించారు. మంటలు కనిపించిన వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో గుబ్బగుర్తి అటవీ శాఖ సెక్షన్ స్టాఫ్ జి. ఉపేంద్రయ్య,%ఖీదీూ%లు విజయ, అయోధ్యమ్మ, ఖాజాబీ పాల్గొని ప్రజలకు అడవి మంటల నివారణపై అవగాహన కల్పించారు.అడవులను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే అడవి మంటలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

చర్చ
తెలుగు దిన పత్రిక
ఆదివారం, డిసెంబర్ 28, 2025



## గుండె పోటుతో జగిత్యాల డిఎంహెచ్ఓ మృతి జిల్లా వైద్య రంగంలో తీవ్ర విషాదం



చర్చ,జగిత్యాల :జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ ఆకుల శ్రీనివాస్ శనివారం ఉదయం గుండెపోటు తో ఆకస్మికంగా మృతి చెందారు. ఈ సంఘటన జగిత్యాల జిల్లావ్యాప్తంగా తీవ్ర ఆందోళన కలిగించింది. శనివారం ఉదయం ఆయన హఠాత్తుగా నిద్రలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, సహచరులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ వార్త తెలియగానే ఎస్ కే ఎన్ ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, తమ సహచరుడి అకాల మరణాన్ని ఆందోళన కు గురయ్యారు. డిసెంబర్ 18 న విధుల్లో చేరిన శ్రీనివాస్ పది రోజులు గడవక ముందే అకాల మరణం పొందడం జిల్లా వైద్య రంగంలో విషాదాన్ని నింపింది.

అలాగే వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రజారోగ్య రంగంలో అంకితభావంతో పనిచేస్తూ, బాధ్యతాయుత అధికారిగా మంచి గుర్తింపు పొందిన ఆకుల శ్రీనివాస్ మరణం వైద్య శాఖకు తీరని లోటుగా వారు పేర్కొన్నారు. శనివారం ఉదయం ఈ విషాద వార్త వెలువడగానే కలెక్టరేట్ సిబ్బంది, వైద్య విభాగ సహచరులు, మిత్రులు, బంధువులు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటికి చేరుకుంటున్నారు.

## జీవి మాల్ వారి సహకారంతో ఆదివాసి చెంచులకు దుస్తుల పంపిణీ చేసిన పెనుగొండ ఉపేందర్ రావు




చర్చ: వైరా :పట్టణీకరణ చెందిన నేటి రోజుల్లో కూడా ఎంతోమంది ఆదివాసి చెంచులు ఎటువంటి కనీస వసతులు సదుపాయాలు లేకుండా, రాత్రి వేళలో క్రూర మృగాలు తిరిగే గ్రామాల్లో నివసిస్తున్నారని అట్టివారికి జీవి మాల్ వారి విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం శ్రీనివాసరావు, సీత గార్ల సహకారంతో దుస్తులు అందించటం సంతోషదాయకమని లయన్స్ క్లబ్ రీజన్ సెక్రెటరీ, వాసవి క్లబ్ జిల్లా అధికారి, ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. వైరా లో వారి స్వగృహం నందు శ్రీశైలం పరిసర ప్రాంతమైన నల్లమల్ల అడవుల్లో వివిధ గ్రామాలలో విద్యను అభ్యసిస్తున్న చెంచుల విద్యార్థిని విద్యార్థులకు దుస్తులను పంపే క్రమంలో అక్కడ ఆశ్రమాన్ని నెలకొల్పి చెంచుల అభ్యున్నతికై కృషి చేస్తున్నటువంటి చెంచుల గురుస్వామి శివరామకృష్ణ స్వామికి సుమారు 47,000 రూపాయల విలువచేసే 150 జతల యూనిఫామ్స్ అందజేశారు ఈకార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు ఉపాధ్యాయురాలు బండారు సరిత, ఉపాధ్యాయులు రామన అచ్యుతరావు పాల్గొన్నారు, శివరామకృష్ణ స్వామి మాట్లాడుతూ చెంచుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని శ్రీశైలంలో త్వరలో చెంచుల కోసం ఒక సత్రాన్ని కూడా నిర్మించాలని నిర?యం తీసుకున్నామని ప్రభుత్వాలు కూడా సహకరిస్తున్నాయని వివరిస్తూ జీ.వి మాల్ ఖమ్మం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు..

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయం: ఎస్సై పుప్పాల రామారావు



చర్చ:వైరా : వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని వైరా ఎస్సై పుప్పాల రామారావు అన్నారు. శనివారం వైరా మున్సిపాలిటీలోని పదో వార్డు గండగలపాడులోని ప్రేమ జ్యోతి ప్రేయర్ హాల్ లో హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజేషన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో 150 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతుందని ఈ చలి తీవ్రత నుండి వృద్ధులకు కాపాడుకోవడం కోసం దుప్పట్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. సమాజంలోని అవసరమైన వర్గాల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, అవి సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన అన్నారు. మనం డబ్బుతో మాత్రమే జీవించడం కాకుండా, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా మన తర్వాత కూడా ప్రజల హృదయాల్లో జీవించగలమని ఆయన పేర్కొన్నారు. అనంతరం హ్యూమన్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పంతగాని నానయ్య, పంతగాని ప్రసాద్ లను ప్రేమ జ్యోతి ప్రేయర్ హాల్ పాస్టర్ ఏసుదాస్ తో పాటు సంఘం శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ కృష, కిన్నెర వీరయ్య,పూర కంటి రామారావు తో పాటు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మేడా శంకరయ్య సుశీలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్ఈడీ లైట్ల వితరణ



చర్చ:వైరా :వైరా మండలంలోని విప్పల మడక గ్రామపంచాయతీకి మేడా శంకరయ్య - సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 75 వేల విలువ చేసే 100 వాట్స్ ఎల్ఈడి బల్బులను శనివారం వితరణగా అందించారు. విప్పలమడక గ్రామ సర్పంచ్ మేడా హెమీమా చక్రపాణి, గ్రామ కార్యదర్శి ధనమ్మలకు 50 ఎల్ఈడి లైట్లను శంకరయ్య సుశీలమ్మ కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ హెమీమా చక్రపాణి మాట్లాడుతూ మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విప్పలమడక గ్రామ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో విప్పల మడక గ్రామ అభివృద్ధికి ఈ ట్రస్టు మరింత కృషి చేస్తుందని ఆకాంక్షించారు. విప్పలమడక గ్రామానికి వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ బాక్స్ ను అందించేందుకు ఆ క్లబ్ ప్రతినిధులు అంగీకరించారని చెప్పారు. రెండు రోజుల్లో ఎల్ఈడి లైట్లను గ్రామంలో ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పం చ్ల పారుపల్లి కృషా రావు, తుమ్మల జాన్ పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ కొల్లికొండ వీరబాద్రం, గోసు కృష్ణయ్య, మేడా సంపత్, మేడా సూర్య నారా య ణ, రుద్రాక్షల రాంబాబు, వీరపనేని తిరుపతయ్య, మోతుపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల లో దారుణ హత్య

**వివాహేతర సంబధమే హత్య కు కారణమా..**

**దర్యాప్తు లో రూరల్ పోలీసులు**



చర్చ, జగిత్యాల : జగిత్యాల రూరల్ మండలం లోని లక్మిపూర్ లో గత రాత్రి దారుణ హత్య జరిగింది. లక్ష్మి పూర్ లో నివాసం ఉంటున్న పెద్దపెల్లి జిల్లా తురుకల మద్దికుంట గ్రామానికి చెందిన బుర్ర మహేందర్ హత్య కు గురయ్యారు. స్థానికుల కథనం ప్రకారం శుక్రవారం రాత్రి అదే గ్రామములోని ఓ మహిళ ఇంటికి మహేందర్ వెళ్లినట్లు గా గ్రామస్తులు అంటున్నారు. అదే సమయంలో అక్కడికి మహేందర్ వస్తాడని కొందరు కాపు కాసినట్లుగా ప్రచారం జరుగుతుండగా మహేందర్ రాగానే మొదట కళ్ళల్లో కారం చల్లి కర్రలతో చితక బాధడంతోనే మహేందర్ చనిపోయాడని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఈ హత్య కు వివాహేతర సంభందమే కారణం గా స్థానికంగా ప్రచారం జరుగుతోంది. సంఘటన సమాచారం అందుకొన్న రూరల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## రజకులు రాజకీయంగా ఎదగాలి



- **వార్డు సభ్యులను సన్మానించిన జిల్లా సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య**

చర్చ:రామగిరి :రజకులు చైతన్యవంతులై రాజకీయంగా ముందుకు వెళ్లాలని పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య అన్నారు. శనివారం ఇటీవల పంచాయితీ ఎన్నికల్లో వార్డు సభ్యులుగా గెలిచిన రజక సంఘం నాయకులను రామ గిరి మండల రజక సంఘం అధ్యక్షులు ధర్మల రాజయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏఐటీయూసీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ, ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ సిస్టం ద్వారా ఈరోజు మా రజక కుల బాంధవులైనటువంటి మాదాసి శ్రీనివాస్, బేగంపేట వార్డ్ మెంబర్ గా, అదే విధంగా పున్నం మనితేజ రత్నాపూర్ వార్డ్ మెంబర్ గా, అదే విధంగా నాగేపల్లి వార్డ్ మెంబర్ గా మైలారం అనిల్, అలాగే రాజబాబు అనే మిత్రుడు ముత్తారం మండలం పోతారం గ్రామానికి వార్డు మెంబర్ గా, గెలవడం పట్ల రజక కుల బంధువులందరికీ సంతోషమని, ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయా గ్రామాల వార్డులలో రజకులను గుర్తించి వార్డ్ మెంబర్లుగా ఎన్నుకున్నందుకు ఆ గ్రామాల ప్రజలకు రామగిరి మండల రజక సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వార్డ్ సభ్యులుగా ఎన్నికైన వారు వచ్చే ఐదు సంవత్సరాలలో గ్రామాలకు మంచి పనులు చేస్తూ, పేరు ప్రఖ్యాతులు గడించి మరింత ఉన్నతంగా రాజకీయాలలో ఎదిగి ఉన్నత పదవులు అధిరోహించలన్నారు. అనంతరం వార్డు సభ్యులను శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు పున్నం సమ్మయ్య, రామగిరి మండల సలహాదారు

కొలిపాక ఐలయ్య, సి ఎన్ సి ఉపాధ్యక్షులు చెలికట్ల మల్లేష్, రత్నా పూర్ గ్రామ రజక అధ్యక్షులు ధర్మల సంజీవ్ కుమార్, నాయకులు ధర్మల శంకర్, నల్లారి లింగయ్య, ఏదుల సదయ్య,దురిశెట్టి రవీందర్, ధర్మల చిన్న భూమయ్య, దురిశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

## జి ఎం సుధాకర్ రావు ను సన్మానించిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం




చర్చ: రామగిరి: ఈనెల 31 వ తేదీతో పదవీ విరమణ చేయుచున్న ఆర్జీ 3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు ను, ఆర్జీ 3 సేవాసమితి అధ్యక్షురాలు అయిన శ్రీమతి అలివేణి సుధాకర్ రావు లను ఓసిపి వన్ సైట్ ఆఫీసు నందు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సింగిల్ సంపత్ రెడ్డి, ఫిట్ సెక్రటరీ జిటుకు శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో శనివారం రోజున శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు శ్రీకాంత్ రావు డివిజన్ నాయకులు అల్లం తిరుపతి ప్రవీణ్ అశోక్, అసిస్టెంట్ పెట్ సెక్రటరీలు సిహెచ్ శ్రీనివాస్, సైన్ల సత్యనారాయణ మరియు నాయకులు దుర్గి తిరుపతి వేణుగోపాల్ రెడ్డి వేగోల రవీందర్ శ్రీకాంత్ మహేందర్ గర్మిళ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 3 విజేతకు గ్రంథాలయ చైర్మన్ గణ సన్మానం





చర్చ భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు గత కొద్ది సంవత్సరాలుగా చదివి గత సంవత్సరం సింగరేణిలో ఉద్యోగం సాధించిన భూక్య రవి ప్రస్తుతం సింగరేణి హెడ్ ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా వర్క్ చేయుచున్నారు , గ్రూప్ 3 ఫలితాలలో సీనియర్ ఆడిటర్ గా సెలెక్ట్ అయిన వీరికి గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంథాలయ కార్యదర్శి కే కరుణకుమారి ఆధ్వర్యంలో ఘన సన్మానాన్ని ఏర్పాటు చేసి శాలువా కప్పి అభినందించారు. రవి లాంటి విజ్ఞానవంతుడు కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించారని ఇలాంటివారు రాబోయే తరానికి ఆదర్శమని కష్టపడిన వారికి ఫలితం తప్పకుండా ఉంటుందని కార్యదర్శి మరియు చైర్మన్ అభినందించారు. కష్టపడి చదివే వారికి గ్రంథాలయం ఎల్లవేళలా వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని ఇంకా ఎంతో మంది ఉద్యోగాలు సాధించి రాష్ట్రంలోనే మన జిల్లా ఒక స్థానంలో నిలవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పటికే కొన్ని వందల మంది గ్రంథాలయాల ద్వారా ఉద్యోగాలు సంపాదించారని ఇలా ఉద్యోగాలు సంపాదించడం నాకు సంతోషంగా ఉందని కార్యదర్శి చైర్మన్ తెలియజేశారు. గ్రంథ పాలకు ర్యాలీ ప్రోత్సాహం మరువలేదని మరియొకసారి ప్రశంసించారు. ఉద్యోగం సాధించిన రవికి గ్రంథాలయం తరపున ఉద్యోగులందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ గ్రంథాలపాలకురాలు ం

జి మణి మృదుల గ్రంథాలయ సిబ్బంది పాఠకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ పేరు లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర



చర్చ:- హుస్నాబాద్ :హుస్నాబాద్ లో గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుకు వ్యతిరేకంగా నిరసనగ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని సోనియా గాంధీ,మన్మోహన్ సింగ్ నాయకత్వంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సమస్యలతో సతమతవుతున్న ఉపాధి ఇబ్బంది దృశ్య ఈ పథకాన్ని తీసుకొచ్చింది.ఇప్పటికే నెహ్రూ,ఇందిరా గాంధీ,మహతా గాంధీల పేర్లు లేకుండా చేయాలని బీజేపీ కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది.కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా రేపు రాష్ట్ర వ్యాప్తంగా గాంధీ ఫోటోలు పెట్టుకొని ఉపాధి కార్యక్రమాలు చేస్తూ బిల్లుపై నిరసనలు చేయాలన్న మంత్రి పొన్నం ప్రభాకర్.

## మంత్రి తుమ్మల ని కలిసిన తుంబురు యాతాల కుంట సర్పంచ్ లు





చర్చ, సత్తుపల్లి:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో శనివారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పలువురు సర్పంచ్ లు కలిశారు.సత్తుపల్లి మండల పరిధిలోని తుంబూరు గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన వీరబాబు యాతాల కుంట సర్పంచ్ ఆ గ్రామ వార్డు మెంబర్లు మంత్రి తుమ్మల ని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని సన్మానించి, కొత్త సర్పంచులు ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని మంత్రి తుమ్మల వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు తమ్మిన రవి సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివ వేణు తో పాటు వెల్ది జగన్మోహన్ రావు,కొర్ల సంజీవరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసిన కల్లూరు ఏసిపి...





చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లి ఏసీపీ వసుంధర యాదవ్, ఐపీఎస్, సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆమె స్టేషన్ లో అన్ని రికార్డులను సమీక్షించారు, స్వాధీనం చేసుకున్న వాహనాలను ధృవీకరించారు.ఈ సమన్స్ టి యస్ సిఓపీ లను కఠినంగా వ్యవహరించాలని సిబ్బందిని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఎఫ్ ఐ ఆర్ లను పరిశీలించింది. చురుకైన పోలీసింగ్ పై దృష్టి పెట్టాలని, రౌడీ అంశాలు హిస్టరీ-షీటర్ల పై నిఘా ఉంచాలని బృందాన్ని ఆదేశించారు. సమర్థవంతమైన క్షేత్ర పర్యవేక్షణ కోసం కానిస్టేబుళ్లను గ్రామ పోలీసు అధికారులు విపిఓ లు గా నియమించాలని ఆమె స్టేషన్ హౌస్ ఆఫీసర్ ని ఆదేశించారు. స్థానిక నిఘాను బలోపేతం చేయడానికి సిసిటి వి కెమెరాల ఏర్పాటు కోసం కమ్యూనిటీ అవగాహన ప్రచారాన్ని ప్రారంభించాలని కూడా ఏసిపి సిబ్బందిని ఆదేశించారు. సీఈఐ ఆర్ పోర్టల్ ద్వారా దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను త్వరగా స్వాధీనం చేసుకోవాలని ఆమె నొక్కి చెప్పారు. తరువాత, ఆమె పోలీస్ స్టేషన్ పరిమితులను సందర్శించి దానిని పూర్తిగా తనిఖీ చేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ టి, శ్రీహరి, ఎస్సీలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సోములగూడెం సర్పంచ్ కెలోత్ సునీత



చర్చ, పాల్వంచ :ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పాల్వంచ మండలం సోములగూడెం ఇండిపెండెంట్ సర్పంచ్ గా ఎన్నికైన కెలోత్ సునీత కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ జెండా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని),

ఆళ్ల మురళి ఊకంటి గోపాలరావు తూము చౌదరి నాగేందర్ త్రివేది చీకటి కార్తీక్ చింతలపూడి రాజ శేఖర్ ఎర్రంశెట్టి మధుసూదన్ రావు ఏలికా వెంకట్ రావు సోములగూడెం ఉప సర్పంచ్ ఏలికా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐలు తరపున పోటీ చేస్తున్న "మందడపు"




చర్చ, కొత్తగూడెం లీగల్ : ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తరపున తెలంగాణ బార్ కౌన్సిల్ కు పోటీ చేస్తున్న మందడపు శ్రీనివాస రావు శనివారం 27-12-2025 నాడు హైకోర్టు ప్రాంగణం లోని తెలంగాణ బార్ కౌన్సిల్ కార్యాలయం లో తన నామినేషన్ డాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారధి ఐలు నేషనల్ కౌన్సిల్ మెంబర్లు జలసూత్రం శివరామ్ ప్రసాద్, ఏడునూతల శ్రీనివాసరావు, ఐలు మహిళా వింగ్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యులు గాదె సునంద, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐలు నాయకులు కటికం పుల్లయ్య రావిలాల రామా రావు, కిలారు పురుషోత్తం రావు, పోశం భాస్కర రావు, వుడతనేని శ్రీనివాస రావు, తెల్లబోయిన రమేష్, ఉప్పు అరుణ్, దేశబోయిన రాజేంధర్, దూదిపాల రవి కుమార్ పాల్గొన్నారు.

## సీతంపేట బంజరలో సర్పంచ్ జానకిరామ్ ప్రమాణ స్వీకారం

- ప్రమాణస్వీకారంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగసీతరాములు,కోనేరు చిన్ని
- గ్రంథాలయ ఏర్పాటుకు హామీ ఇచ్చిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు




**చర్చ,సుజాతనగర్ :**కొత్తగూడెం నియోజకవర్గం, సుజాతనగర్ మండలం సీతంపేట గ్రామ బంజర సర్పంచ్‌గా ఇటీవల ఎన్నికైన జానకిరామ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందరరేగా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ, తాను మరియు సర్పంచ్ జానకిరామ్ కలిసి చదువుకున్న స్నేహితులమని గుర్తు చేశారు. సీతంపేట బంజర గ్రామ అభివ ృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా సింగరేణి నిధులు మరియు గ్రంథాలయ శాఖ ఫండ్స్ ద్వారా సీతంపేట బంజరలో ఖచ్చితంగా ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చుతానని, గ్రామ యువతకు విద్యా, విజ్ఞాన అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.అనంతరం సర్పంచ్ జానకిరామ్ మాట్లాడుతూ,
గ్రామాభివ ృద్ధికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబుకు క ృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివ ృద్ధి దిశగా ముందుకు సాగుతామని
ఆయ౧న అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్ర తినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 252 జీఓ సవరించాలని జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా

- 252జీఓ అమలు అక్రిడిటేషన్ల 10మంది వేల మందికి ముప్పు
- టీయుడబ్ల్యూజే హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్





**చర్చ, జగిత్యాల:** నూతన అక్రిడిటేషన్ల జారీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 252 జీవో కొన్ని నిబంధనలతోరాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్లను కోల్పోయే ప్రమాదం ఏర్పడనుందని టీయుడబ్ల్యూజే హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 252 జీవోలో తక్షణమే సవరణ చేయాలని కోరుతూ శనివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు ధర్నా చేశారు. ఈ ప్రజాస్వామ్య విలువలు, పత్రికా స్వేఛను గౌరవిస్తూ ప్రభుత్వం నూతన అక్రిడేషన్ల కోసం జీవో జారీ చేయడం అభినందనీయమైన అంశమే అయినప్పటికీ, ఇందులోని కొన్ని నిబంధనలు జర్నలిస్టుల జీవనోపాధికి తీవ్ర ముప్పుగా మారాయని వారు పేర్కొన్నారు.గతంలో అమలులో ఉన్న జీవో నం.239 ప్రకారం పెద్ద పత్రికలకు 20 మంది కరస్పాండెంట్లు, 20 మంది డెస్క్ జర్నలిస్టులు, 4 మంది కెమెరామెన్లకు అక్రిడిటేషన్లు మంజూరు చేయగా, నూతన జీవో నం.252లో ఈ సంఖ్యను వరుసగా 12, 12, 3కి తగ్గించడం వల్ల అనేక మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోల్పోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇదే విధంగా జిల్లా స్థాయిలోనూ కోతలు విధించారని విమర్శించారు.జిల్లా అధ్యక్షుడు శికారి రామక ృష? మాట్లాడుతూ మీడియం పత్రికలు, శాటిలైట్ ఛానళ్లకు కూడా గణనీయమైన తగ్గింపు విధించడమే కాకుండా, గతంలో కేబుల్ ఛానళ్లకు రాష్ట్ర స్థాయిలో ఐ పి ఆర్ ద్వారా ఇచ్చే 12 అక్రిడిటేషన్లను పూర్తిగా రద్దు చేయడం ఆందోళనకరమన్నారు. జిల్లా ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్ మాట్లాడుతూ గతంలో ప్రసారాలు జరుగుతున్న కేబుల్ చానల్ కు ప్రతి జిల్లాకు నాలుగు అక్రిడిటేషన్లు మంజూరు చేయగా, ఇప్పుడు ఒక్క జిల్లాకు కేవలం రెండు మాత్రమే ఇవ్వడం వల్ల జర్నలిస్టులపై తీవ్ర ప్రభావం పడనుందని తెలిపారు. నేషనల్ కౌన్సిల్ మెంబర్ సిరిసిల్ల శ్రీనివాస్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇంతకుముందు నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు అక్రిడిటేషన్లు ఇచ్చేవారని, నూతన జీవోలో ఆ విధానాన్ని పూర్తిగా తొలగించడం అన్యాయమని విమర్శించారు. అలాగే ఒక లక్ష జనాభా ఉన్న మండలానికి ఒక అక్రిడిటేషన్, అంతకంటే ఎక్కువ జనాభా ఉంటే రెండో అక్రిడిటేషన్ ఇచ్చే విధానాన్ని కూడా రద్దు చేయడం పట్ల అసంత ృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేస్తూ 'మీడియా కార్డు' పేరిట విభజన తీసుకురావడం జర్నలిస్టు సమాజంలో తీవ్ర చర్చకు, అసంత ృప్తికి దారితీస్తోందని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ ప్రతిష'కు కూడా భంగం కలిగించే అవకాశముందని అభిప్రాయ పడ్డారు.15 వేల కంటే తక్కువ సర్క్యులేషన్ ఉన్న చిన్న పత్రికలకు కూడా ఈ జీవో ద్వారా అన్యాయం జరుగుతోందని, గతంలో నియోజక వర్గ స్థాయిలో ఇచ్చే అక్రిడిటేషన్లు పూర్తిగా తొలగించడం వల్ల అనేక మంది జర్నలిస్టులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. డెస్క్, ఫీల్డ్ జర్నలిస్టులు అన్న తేడా లేకుండా అందరినీ అక్రిడిటెడ్ జర్నలిస్టులుగా గుర్తిస్తూ, జర్నలిస్టుల హక్కులు, గౌరవం, ఉపాధిని పరిరక్షించేలా జీవో నం.252లో తగిన సవరణలు చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. గంగాధర్, కోరుకంటి విజయ్, కోశాధికారులు కటుకం రాజేశ్, గోపిగౌడ్ , ఎండీ సాజిద్, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లక్కం మల్లేశం, శివకుమార్, పుల్లా శ్రీనివాస్, నవీన్, హరీష్, రత్నాకర్, కటుకం గణేష్, ప్రభాకర్, సంతోష్, ముకేశ్, జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఓటీపీ (డి. ఏ. సి.) చెప్పి గ్యాస్ సిలిండర్ పొందండి

- గ్యాస్ సిలిండర్ వాడే వారికి కేంద్రం స్ట్రిక్ట్ రూల్.. ఫాలో కాకపోతే సిలిండర్ రాదు...
- గ్యాస్ సిలిండర్ బుకింగ్‌లో కొత్త నియమాలు ఓటీపీ లేకుంటె డెలివరీ ఆగిపోతుంది



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :**ఇంటి వంటలకు అవసరమైన గ్యాస్ సిలిండర్ వాడుతున్నవారందరికీ ఒక ముఖ్యమైన అప్‌డేట్. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిరయంతో, సిలిండర్ డెలివరీకి ఓ.టీ.పీ./డి.ఏ.సి. తప్పనిసరి అయింది. ఈ నియమాన్ని పాటించకపోతే, మీ బుకింగ్ రద్దు చేసేసి, చెల్లించిన డబ్బు తిరిగి ఇవ్వకపోవచ్చు. ముఖ్యంగా, సబ్సిడీ పొందాలంటే ఈ ప్రక్రియలో ఎట్టి పొరపాటూ చేయకూడదు. 2025 డిసెంబర్ 20 నుంచి దేశవ్యాప్తంగా ఈ నియమాలు ఖర్చితత్తుగా అమలులోకి వచ్చాయి. ఇది సరఫరాలో మోసాలను అరికట్టడానికి, పారదర్శకతను పెంచడానికి ఉపయోగపడుతుంది.ఎందుకు ఈ ఓటీపీ విధానం తప్పనిసరి గ్యాస్ సిలిండర్ రూల్).గత కొన్ని సంవత్సరాలుగా గ్యాస్ సిలిండర్ల పంపిణీలో అక్రమాలు, దుర్వినియోగాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద ఇచ్చే సబ్సిడీలు తప్పించుకోవడం, బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు ఇలాంటి సమస్యలు తగ్గించాలని కేంద్రం ఈ విధానాన్ని బలోపేతం చేసింది. ఇప్పుడు, సిలిండర్ బుక్ చేసిన తర్వాత మీ రిజిస్టర్డ్ మొబైల్‌కు వచ్చే 4-అంకెల ఓటీపీని డెలివరీ సిబ్బందికి చెప్పాలి. వారు తమ యాప్‌లో దాన్ని ఎంటర్ చేసి ధ ృవీకరిస్తారు, ఇది జరిగితేనే సిలిండర్ అందిస్తారు. లేకపోతే, డెలివరీ ఆగిపోతుంది మరియు ఒకవేళ మీరూ ముందే ఆన్లైన్ లో చెల్లింపు చేసినచో మీ చెల్లింపు మొత్తం వృథా అవుతుంది.ఇంకా, ఈ సంవత్సరం నుంచి ఈ-కేవైసీ కూడా తప్పనిసరి. మీ ఆధార్ కార్డ్‌ను లింక్ చేసి, బయోమెట్రిక్ ధ ృవీకరణ చేయాలి. దీని ద్వారా మీ డేటా సరైనదేనా అని చెక్ చేస్తారు. మీరు ఇంకా చేయకపోతే, ఆన్‌లైన్ బుకింగ్ బ్లాక్ అవుతుంది.

**సిలిండర్ బుక్ చేసే సులభమైన మార్గాలు గ్యాస్ సిలిండర్ రూల్)**
గ్యాస్ సిలిండర్ బుక్ చేయడం ఇప్పుడు చాలా సులభం. మీరు స్మార్ట్‌ఫోన్ వాడుతున్నా, బేసిక్ ఫోన్ వాడుతున్నా ఏ పద్ధతి అయినా పని చేస్తుంది. ముఖ్య గ్యాస్ కంపెనీల వారీగా మిస్డ్ కాల్ నంబర్లు ఇలా ఉన్నాయి:హిందుస్తాన్ పెట్రోలియం 94936 02222కు మిస్డ్ కాల్ ఇవ్వండి....బుక్ చేసిన వెంటనే మీ మొబైల్‌కు కనార్మేషన్ మెసేజ్ వస్తుంది, అందులో ఓటీపీ (డి.ఏ.సి.) కూడా ఉంటుంది. డెలివరీ సమయంలో దాన్ని డెలివేరి బాయ్ కు షేర్ చేయండి. ఇతర ఆప్షన్లు: వాట్సాప్ (కంపెనీ నంబర్‌కు 'రిఫిల్' పంపండి), వెబ్‌సైట్ లేదా యాప్ ఉపయోగించండి.రాయితీ మరియు రాష్ట్ర స్కీమ్‌లు మరిన్ని ప్రయోజనాలు గ్యాస్ సిలిండర్ రూల్) కేంద్రంలో కింద కుటుంబాలకు 14.2 కేజీ సిలిండర్‌కు 300 రూపాయల సబ్సిడీ ఇస్తున్నారు, సంవత్సరానికి 9 రిఫిల్స్ వరకు. తెలంగాణలో మహాలక్ష్మి స్కీమ్ : సిలిండర్‌ను 500 రూపాయలకు కొనుగోలు చేసుకోవచ్చు. ఇది మహిళా సాధికారతకు భారీ ఊరట.
ఈ నియమాలు పాటించడం ఎందుకు ముఖ్యంగ్యాస్ సిలిండర్ రూల్)ఈ మార్పులు మీ సౌకర్యానికి మాత్రమే కాదు, మొత్తం వ్యవస్థకు కూడా లాభదాయకం. మోసాలు తగ్గుతాయి, సరైన వారికి సబ్సిడీ చేరుతుంది. ఇప్పటికే చాలా మంది ఓటీపీ వాడుతున్నారు, కానీ అవగాహన పెంచాలి.
మీ గ్యాస్ ఏజెన్సీలో లేదా ఆన్‌లైన్‌లో పూర్తి చేసుకోండి, ఇది పూర్తిగా ఉచితం. గ్యాస్ సిలిండర్ వాడుతున్న ప్రతి కుటుంబం ఈ రూల్స్‌ను పాటిస్తే, మీరు మాత్రమే కాకుండా, సమాజం మొత్తంకు ప్రయోజనపడుతుంది.

## వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి

- సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి
- కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :**కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ 3టౌన్ పోలీస్ స్టేషన్ ను శనివారం సందర్శించారు.ముందుగా కొత్తగూడెం 3టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ డిఎస్పి రెహమాన్ కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను డిఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందరరేగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు .పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 3టౌన్ సీఐ శివ ప్రసాద్,ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలింపులను అడ్డుకున్న గ్రామస్తులు

- సర్పంచ్ పై వార్డ్ మెంబర్లు ఆగ్రహం
- అక్రమ ఇసుక తరలింపులకు నియంత్రణ కావాలని అర్జీ
- ఇసుక నియంత్రణకు టోకెన్ సిస్టం ప్రవేశపెడతానన్న సర్పంచ్



**చర్చ భద్రాద్రి కొత్తగూడెం :** లక్ష్మీదేవి పల్లి మండలం, పెనుబల్లి గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా ఇసుక దందా జోరుగా సాగుతున్నది. ట్రాక్టర్లలో, అర్ధరాత్రి వేళ లారీలలో ఇసుకను మైనర్ డ్రైవర్లను నియమించి అత్యంత వేగంగా ఇసుక రవాణా చేస్తున్నారు. ఎవరికి వారే స్వయం ఉపాధి పద్ధతి లాగా ఇసుక దందాలు జరుపుతున్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న కేటుగాళ్ళు మేము ఫలానా రాజకీయ నాయకుడి మనుషులమంటూ, స్థానికులను బెదిరిస్తూ వాగులు ఎండిపోయేలా చేస్తున్నారు. దుబ్బని కూడా తోడి నిరుపయోగంగా రోడ్ల పక్కన కుప్పలుగా పోసి వ ృధా చేస్తున్నారు. ఆగ్రహించిన స్థానికులు కొత్తగా నియామకం చేపట్టిన సర్పంచ్ ను ప్రశ్నించడమే గాక, వార్డు మెంబర్లు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన సర్పంచ్ మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాలను అడ్డుకుంటానని, టోకెన్ పద్ధతిలోనే ఇసుకను అమ్మకాలు చేసేలా చేస్తానని, ఇసుక దందా అరికట్టడానికి తగు చర్యలు తీసుకుంటానని, పంచాయతీలో తీర్మానం చేస్తానని హామీ ఇచ్చారు.

## దమ్మపేట లైన్స్ క్లబ్ బంగారమ్మ కుటుంబానికి సహాయం


-2 బియ్యం టిక్కీలు అందజేసిన అంకత ఉమామహేశ్వరరావు




**చర్చ :- అశ్వారావుపేట :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం రాచురుపల్లి గ్రామపంచాయతీ లచ్చాపురం ఎస్సై కాలనీలో కొత్తపెల్లి బంగారమ్మ ఇటీవల మరణించగా బంగారమ్మ దశదినకర్మకు రెండు బియ్యం టిక్కీలను దమ్మపేట లైన్స్ క్లబ్ ద్వారా అందజేసిన దమ్మపేట లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ అంకత ఉమామహేశ్వరరావు నిరుపేదలకు లైన్స్ క్లబ్ ఎప్పుడు అండగా నిలుస్తుందని. కంటి చూపు లోపాలు ఉన్నవారికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి చూపు లోపం ఉన్నవారికి ఆపరేషన్ కూడా లైన్స్ క్లబ్ ద్వారానే జరిపిస్తామని తెలిపారు

## మున్సిపాలిటీ లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు

బిజెపి పాలేరు అభ్యర్థి నున్నా రవి కూమర్
బానోతు విజయ అధ్యక్షతన సన్నాహ సమావేశం





**చర్చ, సత్తుపల్లి:**సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు బానోతు విజయ అధ్యక్షతన సత్తుపల్లి పట్టణ మున్సిపాలిటీ సమస్యలపై రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించాల్సిన కార్యాచరణ పై సాన్దిక బిజెపి కార్యాలయంలో శనివారం సన్నాహ సమావేశం నిర్వహించారు,
ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి పట్టణానికి నూతనంగా ప్రభారీ గా నియమితులైన పాలేరు నియోజకవర్గంలో పోటీచేసిన బీజేపీ అభ్యర్థి నున్న రవి కుమార్, పార్లమెంట్ కన్వీనర్, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నంబూరు రామలింగేశ్వర రావు పాల్గొని, సత్తుపల్లి పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలపై భారతీయ జనతా పార్టీ రాబోయే రోజుల్లో విస్త ృత స్థాయిలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి కార్యకర్త తమ తమ వార్డుల్లో ప్రజల సమస్యలను గుర్తించి, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి పోరాడాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని, అభ్యర్థులను ముందుగానే సిద్ధం చేస్తూ రాబోయే సత్తుపల్లి మున్సిపాలిటీ లో బీజేపీ జెండా రెపరెపలాడించడం ఖాయమని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పట్టణ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట నాగ స్వామి, మండల ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్,కౌన్సిల్ సభ్యులు ఎస్.కె రహమతుల్లా, ఉపాధ్యక్షులు మన్నెం నర్సింహమూర్తి,కార్యదర్శి కార్తీక్ యాదవ్,కోశాధికారి మగసాని ప్రసాద్ యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్ మెరుగు శేషగిరిరావు,తొర్ల పాటి సాయి వర్ధన్,బండి ఆంజనేయులు,మంద సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
డిసెంబర్ 28, 2025



# క్రమశిక్షణ ఈజ్ ముఖ్యం

ఈనాటి వ్యాసాన్ని గూర్చి క్లుప్తంగా ఒక వాక్యంలోనే చెప్తున్నా. "రాణించాలంటే క్రమశిక్షణ తప్పనిసరి. క్రమశిక్షణ లేని ఏ వ్యవస్థా రాణించదు, ఒకవేళ రాణించిన స్థిరపడదు." సో, ఇక చదవండి మరివ్యక్తి కావచ్చు, వ్యవస్థ కావచ్చు, సంస్థ కావచ్చు మరేదైనా కావచ్చు అట్టి సిస్టంలో క్రమశిక్షణా విలువలు గమనించబడితే ఖచ్చితంగా రాణిస్తూ అభివ ృద్ధి సాధిస్తూ నిలదొక్కుకుంటుంది. నేడు క్రమశిక్షణ అంటే ఏంటో, కొందరైతే భారంగా ఫీలవుతుంటారు. చిన్న ప్రయత్నాలతో, చిన్న పెట్టుబడులతో ప్రారంభమై, చక్కని క్రమశిక్షణ విలువలను పాటించడంతో ఉన్నత స్థాయిలకు చేరుకున్న అనేక వ్యవస్థలు న్నాయి. అలాగు కాకుండా హంగు ఆరాటోలతో ప్రారంభమై, పూర్తి క్రమశిక్షణ లోపించి కాలక్రమేణ కనుమరుగైన వ్యవస్థలు ఉన్నాయి. క్రమమైన రీతుల్లో అన్నింటికీ క్రమంలో కంట్రోలులో పద్ధతి ప్రకారం ఉంచేదే క్రమశిక్షణ. క్రమశిక్షణ గల ఏ వ్యవస్థ అయినా సరే పరెఫెక్ట్ గా పని చేస్తుంది. ప్రత్యేకతను కలిగి ఉంటుంది. దేనికైనా ప్రత్యేకతను కలిగి ఉండాలంటే క్రమశిక్షణ తప్పనిసరి. కొన్ని ఉదాహరణలు:- రామాయణంలో రాముడు సకలగుణ సంపన్నుడిగా అన్ని విషయాలలో క్రమశిక్షణ, నైతిక విలువలను అనుసరించి, పాటించి ఆదర్శప్రాయుడుగా నిలిచిపోయారుమహాభారతంలో కౌరవులు వంద మందీమార్భలంతో ఉన్నత స్థితిగతులను కలిగి ఉన్నా, పాండవులు మాత్రం చక్కని క్రమశిక్షణా విలువలను కలిగి ఉన్నందునే దేవుడి అనుగ్రహానికి పాత్రులైనారు.

తన జీవితంలో చక్కని క్రమశిక్షణ, నైతిక విలువలను పాటించిన జోసెఫ్ అత్యంత కఠిన గడ్డు పరిస్థితులను ఎదుర్కొని చివరకు రాజ్యాధినేతగా ఎదగడం చక్కని ఉదాహరణ. మన పూర్వ ప్రధాని దివంగత శ్రీఎం లాల్ బహుదూర్ శాస్త్రి గారు చక్కని క్రమశిక్షణకు పెట్టింది పేరు. క్రమశిక్షణ తన అలవాటు, ఆభరణంగా చేసుకున్న మన పూర్వ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారి గూర్చి ఎంత చెప్పినా తక్కువే. కలాం గారు అతి నిష్టాపరుడు. బాల్యంలోనే సాదాసీదా జీవన పరిస్థితులను అధిగమించి తన విశిష్టమైన జ్ఞానం, వివేచన, క్రమశిక్షణా విలువలతో కీలకమైన రక్షణ వ్యవస్థలో క్షిపణి నిర్మాణంలో ముఖ్య సూత్రధారిగా, సలహాదారునిగా చివరకు రాష్ట్రపతిగా తన విశిష్ట సేవలందించి మన దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నచే గౌరవించబడిన మహానుభావుడు. ఆయన పాటించిన, ఆచరించిన క్రమశిక్షణ విలువలే ఆయనను అత్యున్నత గొప్ప స్థానానికి తీసుకెళ్లాయి. ఇలా అనేకమంది మహానుభావుల గూర్చి తెలుసుకోవచ్చు. వారి సక్సెస్ సీక్రెట్ కేవలం చక్కని క్రమశిక్షణా విలువలను పాటించడవే ఎన్నాళ్లు బ్రతికామన్నది ముఖ్యం కాదు. ఎలా బ్రతికాం అన్నదే ముఖ్యం. ప్రత్యేక జీవన విధానాన్నే విలక్షణత చూపుతుంది. క్రమశిక్షణా విలువలు ఉన్నచోట విలక్షణత గమనించబడితీరుతుంది.

నీచ గుణములెల్ల నిర్మలమైపోవు
కొదువలేదు సుజన గోష్ఠి వలన
గంధ మలద మేని కంపదగినయట్లు
విశ్వదాభిరామ వినురవేమ

దీని భావం:- సుగంధ భరితమైన చందనాన్ని శరీరానికి పూసుకుంటే దేహానికుండే దుర్గంధం ఎలా దూరమవుతుందో అలాగే సుజన గోష్ఠి వలన మనలోని చెడు గుణాలన్నీ దూరమైపోతాయి. అందుచేత సజ్జనుల సహవాసాన్ని సాంగత్యాన్నే కోరుకోవాలి.

ఇచ్చట సజ్జనులంటే క్రమశిక్షణా విలువలను పాటించే మహానుభావులు. వారు పద్ధతితో క్రమంగా జీవిస్తూ ఇతరులకు మాదిరిగా, ఉపయోగకారిగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తారు. వారు క్రమశిక్షణను కలిగి జీవించడమే ఇందుకు కారణం. క్రమశిక్షణను పాటించడం కష్టమే అనిపించినా దాని ఫలాలు మాత్రం అతి మధురంగా ఉంటాయి. అనుభవ పూర్వకంగా చెబుతున్నాను.పూర్వ మానసిక పరిపక్వతతో సురక్షితమైన స్థితితో మనల్ని గమ్యానికి చేర్చునదే క్రమశిక్షణ.

దీనికి కొన్ని ఉదాహరణలు

1) ఆర్థిక క్రమశిక్షణ లోపంతో... అప్పులు, దివాలా, ఐపి, ఆర్థిక సమస్యలు గమనించబడుతుంటాయి.

2) ఆరోగ్య క్రమశిక్షణ లోపంతో .... వ్యాధులు, జబ్బులు, అనారోగ్యం, ఒబేసిటీ, తదితర అనారోగ్య సమస్యలు గమనించబడుతుంటాయి.

3) పర్యావరణ క్రమశిక్షణ లోపంతో.... అతివ ృష్టి, అనావ ృష్టి, కరువులు, అధిక ఉష్ణోగ్రతలు, అల్ప ఉష్ణోగ్రతలు, తీవ్ర వరదలు, క్లౌడ్ బరెస్ట్ లు, భూకంపాలు, సునామీలు, చివరకు ఎడారి ప్రాంతాలలో మంచు కురియటం. భూతాపం పెరిగిపోవడం, సముద్ర మట్టాలు పెరగడం, పలు ప్రక ృతి వైపరీత్యాలు మొదలైనవి.

4) నైతిక క్రమశిక్షణ లోపంతో.... గొడవలు, అలజడులు, ఘర్షణలు, నేరాలు, దోషాలు, కుంఠనలు మొదలైనవి గమనించబడుతుంటాయి. 5) లైంగిక క్రమశిక్షణ లోపంతో.... సుఖ:వ్యాధులు, ఎయిడ్స్, నేరాలు.

6) విద్యారంగంలో క్రమశిక్షణ లేమితో.... కనీస సామర్థ్యాల లోటు, కానరాని గుణాత్మక విద్య, విద్యా ప్రమాణాల లోటు, చదువుకు విలువ లేకపోవడం, ఉత్త పౌరులుగా తయారవడం.

7) వ్యక్తిలో క్రమశిక్షణ లేమితో... ఆశించిన జీవిత లక్ష్యాలను చేరలేకపోవడం, జీవిత స్పష్టీకరణలను పొందలేకపోవడం, అనాసక్తి, విరక్తి... ఇలా చెప్పుకుంటూ పోతే... క్రమశిక్షణా విలువలు లోపించడంతోనే అభివ ృద్ధి ఆమడ దూరంలోనే నిలిచిపోతుంది. క్రమశిక్షణా విలువలను పాటిస్తేనే పురోగతి, పాటించకపోతే తిరోగతి, అధోగతి. క్రమశిక్షణ గూర్చి మరింత విశ్లేషణాత్మంగా చెబితే- సక్రమంగా నేర్చుకోవడం, నేర్చుకున్న దానిని పాటించడం, నిర్దిష్టమైన నియమావళిని అనుసరించడమే క్రమశిక్షణ. మరో రీతిలో చెప్పాలంటే, పూర్తి విధేయతను ప్రదర్శిస్తూ, అధికారానికి లోబడుతూ నిర్దేశించబడిన పనులను యథార్థతతో నిజాయితీగా ఖచ్చితంగా నిర్వర్తించడమే క్రమ శిక్షణకు సూచిక. వినియం, నమ్రత, విధేయతలనేవీ క్రమశిక్షణ యొక్క మౌలిక అంశాలు. ఇవే విజయ పథంలోకి తీసుకెళ్తాయి. క్రమశిక్షణ గలవారు పద్ధతిగా ఉంటూ, నేటి పనిని ఇప్పుడే చేస్తారు. రేపటి పనిని నేడే చేస్తారు. వారికి పెండింగ్ అనే ప్రశ్నే లేదు. అన్ని విషయాలలో ముందు చూపుతో ఊహాత్మకంగా ప్రవర్తిస్తుంటారు. ప్రత్యేకతను కలిగి ఉంటారు.

ఉత్తములు నియమాలకు, నిబంధనలకు, చట్టానికి, అధికారానికి తలొగ్గి అణుకువతో అనుపాలిస్తూ, తమ తమ విధుల పట్ల విద్యుక్తతను కలిగి ఉంటారు. వీరే సమాజానికి ఉపయోగకారిగా విజ్ఞులుగా గుర్తించబడుతుంటారు. ప్రతి వ్యవస్థా నిర్దేశిత క్రమశిక్షణా విలువలను పాటిస్తూ నైతికతతో పనిచేస్తే ఇక తిరుగే లేదు. ఈ పోకడకు విరుద్ధంగా క్రమశిక్షణా విలువలు పాటించకపోతే ఏదైనా సరే ఇక కష్టమే మరి.



డాక్టర్ ఎం. ప్రభుదయాల్-కొత్తగూడెం
పూర్వ ప్రిన్సిపాల్, గిరిజన విద్యా కళాశాల, భద్రాచలం
మాజీ సెనేట్ మెంబర్, కాకతీయ యూనివర్సిటీ
జీవిత సభ్యుడు- ఐ ఏ టి ఈ

## వేదమంత్రాలు, శంఖనాదం మధ్య గోదావరి నదికి ఘనంగా హారతి



**" రామ లక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి జై" నినాదాలతో మారుమోగిన పరివాహక ప్రాంతం**

చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :.శ్రీరామ చంద్రమూర్తి దివ్య సన్నిధానంలో ప్రవహిస్తున్న గోదావరి నది అపారమైన మహిమ కలిగినదని, ఈ నదిలో నిత్యం ఒక కోటి తీర్థాలు కలిసి ప్రవహిస్తాయని పురాణాలు తెలియజేస్తు న్నాయని అర్చకులు తెలిపారు. వేదకాలం నుంచే గోదావరి నదిని తల్లి సమానంగా భావిస్తూ, వేదాల్లో నదికి సంబంధించిన అనేక సూక్తులు, ప్రార్థనలు ఉన్నాయని వారు తెలిపారు. 'సూక్తి' అంటే మంచి మాటలు, కష్టాలు కలగనీ యకుండా కాపాడమని తల్లిని ప్రార్థించే భావం అందులో ప్రతిఫలిస్తుందని వివరించారు.

రామాయణ కాలంలో అరణ్యవాసానికి వచ్చిన సందర్భేలో సీతాదేవి కూడా గోదావరి నదిని దేవతగా భావించి, నదిలో లభించే వనరులు మానవ జీవనానికి ఆధారమని పేర్కొన్న సందరాభేలు ఉన్నాయని అర్చకులు గుర్తు చేశారు. మన జీవనానికి తోడ్పడే ప్రక ృతి అంశా లను భగవంతుడిగా భావించి ఆరాధి ంచడం భారతీయ సంస్క ృతి, సంప్రదాయాల విశిష్టతగా వారు వివరించారు.ఈ పరంపరలో భాగంగా వేదమంత్రాల ఉచ్చారణతో కార్యక్రమాన్ని ప్రారంభించి, శంఖనాదం మధ్య పుష్పాలు సమర్పిస్తూ గోదావరి నదికి ఘనంగా హారతి నిర్వహించారు. గోదావరి హారతి సందర్భేగా అర్చకులు నది హారతి ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు.

ఈ సందర్భేగా " రామ లక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి జై" అనే జయజ యధ్వానాలతో గోదావరి పరివాహక ప్రాంతమంతా మారుమోగి, నది తీర ప్రాంతాలు భక్తి భావంతో ఆధ్యాత్మిక వాతావం ఇంతో నిండిపోయాయి. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని గోదావరి తల్లికి భక్తిశ్రద్ధలతో హారతి సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , దేవస్థానం ఈఓ దామోదర్ రావు, అధికారులు, భక్తులు పాల్గొని గోదావరి నది హారతి కార్యక్రమాన్ని తిలకించారు.

## అక్రమ ఇసుక రవాణాతో భూగర్భజలాలకు ముప్పు

**- మైనర్ డ్రైవర్లతో ఇసుక రవాణా**

**- ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇసుక అంటూ దందా**

**- రామవరం మున్సిపాలిటీలో రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు**



చర్చ, మున్సిపాలిటీ :రామవరం మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతినగర్ కాలనీ ప్రాంతం అక్రమ ఇసుక రవాణాకు అడ్డాగా మారింది. వాగులు, కాలువల్లో నిబంధనలకు విరుద్ధంగా భారీ స్థాయిలో ఇసుకను తోడేస్తూ కొందరు అక్రమార్కులు రోజుకు లక్షల రూపాయల మేర లాభాలు గడిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ రవాణా పగలు%--%రాత్రి తేడా లేకుండా కొనసాగుతున్నప్పటికీ, దీనిని అరికట్టాల్సిన రెవెన్యూ అధికారులు మాత్రం చూస్తూ ఊరుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రశాంతినగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లోని వాగుల్లో యంత్రాల సహాయంతో ఇసుకను విచక్షణ లేకుండా తోడేస్తుండటంతో ప్రక ృతి సమతుల్యత పూర్తిగా దెబ్బతింటోందని స్థానికులు చెబుతున్నారు. అక్రమ ఇసుక రవాణా వల్ల రహదారులు ధ్వంసమవ ుతున్నాయి, దుమ్ము దూళితో ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొం టున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో భారీ లారీలు తిరగడంతో ప్రమాదాలు జరుగ ుతున్నాయని వాహనదారులు, కాలనీ వాసులు వాపోతున్నారు.వాగుల్లో ఇసుక అధికంగా తోడవడం వల్ల భూగర్భజలాల స్థాయి తీవ్రంగా పడిపోతుందని నీటి వనరుల నిపుణులు హెచ్చరిస్తున్నారు. సహజంగా వాగుల్లో ఉండే ఇసుక నీటిని నిల్వ చేసేందుకు కీలక పాత్ర పోషిస్తుందని, అదే తొలగిపోతే నీరు నిల్వ కాకుండా నేరుగా దిగువకు పారిపోయి భూగర్భ జలాలు రీచార్జ్ కాకుండా పోతాయని చెబుతున్నారు. దీని ప్రభావం రాబోయే ఎండాకాలంలో మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వారు స్పష్టం చేస్తున్నారు.

ప్రస్తుతం కూడా ఈ ప్రాంతంలో అనేక బోర్లు, బావుల్లో నీటి మట్టం తగ్గుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయానికి అవసరమైన నీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం ఒక కాలనీ సమస్య కాకుండా, మొత్తం మున్సిపాలిటీ ప్రజల జీవనానికి ముప్పుగా మారిందని వారు పేర్కొంటున్నారు.అక్రమ ఇసుక రవాణాపై ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా సరైన చర్యలు లేకపోవడం వెనుక రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం లేదా అక్రమార్కులతో కుమ్మక్కు ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల మౌనం వల్లే అక్రమ రవాణాదారులు మరింత ధైర్యం చేసి యథేచ్ఛగా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్లు తెరిచి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. వాగుల్లో ఇసుక తవ్వకాలను తక్షణమే నిలిపివేసి, అక్రమ రవాణాలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అక్రమ లారీలను సీజ్ చేయాలని, బాధ్యులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు వినతి చేస్తున్నారు.విలువైన భూగర్భ జలాలను కాపాడటం ప్రభుత్వంతో పాటు అధికారుల బాధ్యత అని, ఇప్పుడే చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో తాగునీటి సంక్షోభం తీవ్రమవు తుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ప్రజల మనుగడకే ప్రమాదంగా మారుతున్న ఈ సమస్యపై ముందస్తు రక్షణ చర్యలు చేపట్టి, ప్రక ృతి వనరులను పరిరక్షించాలని రామవరం మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

## జిల్లాలో ఏడాది కాలంలో 326 మంది మావోయిస్టుల లొంగుబాటు

**- సుమారుగా 30 కోట్ల రూపాయల గంజాయి స్వాదీనం**

**- సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ,చైతన్యం పేరుతో జిల్లాలో మత్తు పదార్థాలపై అనేక కార్యక్రమాల ఏర్పాటు**

**- అసాంఘీక కార్యకలాపాల నియంత్రణ,శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసుల పనితీరు ప్రశంసనీయం**

**- జిల్లా పోలీసుల వార్షిక నివేదిక-2025 ను విడుదల చేసి,మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**






చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో పోలీసు అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అసాంఘిక కార్యకలాపాలను అదుపు చేయడంలో, శాంతిభద్రతల పరిరక్షణలో ముందంజలో ఉన్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.శనివారం ఎస్పీ కార్యాలయంలోని కానారేన్స్ హాలు నందు వార్షిక నివేదిక-2025 సమావేశాన్ని ఏర్పాటు చేసారు.ముందుగా వార్షిక నివేదిక బుక్ లెట్ ను విడుదల చేశారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లా డుతూ శాంతి భద్రతలకు సంబంధించి నివేదికలోని వివరాలను వెల్లడిస్తూ గత ఏడాదితో పోలిస్తే 9.65 శాతం నేరాల శాతం పెరిగిందని గత ఏడాది 5636 కేసులు నమోదు కాగా,ప్రస్తుత సంవత్సరం 2025లో 6180 కేసులు నమోదు కావడం జరిగిందని,దారి దోపిడీ 01, దోపిడిలు 05 కేసులు, దొంగతనాలు 307 కేసులు నమోదు కాబడ్డాయి.హత్యలు 23,మానభంగాలకు సంబంధించి ఏడాదిలో 83 కేసులు నమోదు కాబడ్డాయని వీటితో పాటు వరకట్న మరణాలు, డొమెస్టిక్ నేరాలు తగ్గు ముఖం పట్టగా,గత సంవత్సరం కేసులు 102 నమోదు కాగా,ఈ ఏడాది 122 నమోదయ్యాయని,పోక్సో కేసులు గత ఏడాదిలో 105 కేసులు నమోదు కాగా,ఈ ఏడాది 128 కేసులు నమోదు కాబడ్డాయని ఎస్పీ తెలిపారు.

మహిళలపై నేరాలు తగ్గు ముఖంగత ఏడాదితో పోలిస్తే 420 కేసులు నమోదు కాగా, ప్రస్తుతం కేవలం 384 కేసులు మాత్రమే నమోదు కావడం జరిగింది. దీనితో మొత్తం మీద 8.57 శాతం మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు.

సుమారుగా రూ.28 కోట్ల 54 లక్షల విలువైన గంజాయి పట్టివేత జిల్లా పరిధిలో ఈ ఏడాదిలో 70 కేసుల్లో మొత్తం 221మందిని అరెస్టు చేయడంతో పాటు వీరిని నుండి కోట్ల విలువగల మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోగా,ఇందులో 5707 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, సుమారుగా 22 కోట్ల రూపాయల గంజాయిని ఈ ఏడాది తగులబెట్టడం జరిగిందని తెలిపారు.చోరీలకు సంబంధించి ఏడాది మొత్తం 307 కేసులలో 3,75,10,691/- రూపాయల సొత్తును కోల్పోగా,141 కేసులలోని 1,21,99,297/- రూపాయల సొత్తును రికవరీ చేయడంలో జిల్లా సీసియస్ పోలీసుల పాత్ర కీలకమన్నారు.లోక్ అదాలత్లో ఈ ఏడాది మొత్తం వివిద రకాల 20,595 కేసులు పరిష్కృతమయ్యాయని తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 15,347 కేసులు నమోదు.సైబర్ సైబర్ క్రైమ్ సంబంధించి 196 కేసులు నమోదు చేయబడ్డాయని ఎస్పీ తెలిపారు.జిల్లా పరిధిలో మొత్తం 1824 కేసులు పరిష్కారం కాగా ఇందులో 07 గురికి జీవిత ఖైదు,ఇద్దరికి 20 సంవత్సరాల జైలు శిక్ష,05 గురికి 10 సంవత్సరాలు,ముగ్గురికి 07 సంవత్సరాల శిక్షలు ఖరారు కాబడ్డాయి.రాబోయే నూతన సంవత్సరంలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని,శాంతి భద్రతల పరిరక్షణే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు.ముఖ్యంగా చిన్నపిల్లలపై జరిగే లైంగిక నేరాలు, సైబర్ నేరాలపై ప్రత్యేక ద ృష్టి సారిస్తాము .రోడ్డు ప్రమాదాల నివారించడం,స్థానికంగా గంజాయి సరఫరా, అక్రమంగా రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమములో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఇల్లందు డిఎస్పి చంద్ర భాను,కొత్తగూడెం డిఎస్పి రెహామాన్,పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్: 2025 వార్షిక నేర సమీక్ష

- **నేరాల నియంత్రణలో కరీంనగర్ పోలీసుల రికార్డు పురోగతి: మొత్తం నేరాల్లో 16.84 శాతం తగ్గుదల**
- **మహిళలపై నేరాలు 5.18 శాతం తగ్గింపు.**
- **సైబర్ నేరగాళ్ల నుండి రూ. 1.10 కోట్ల రికవరీ.**
- **ప్రశాంతంగా ఎన్నికలు, పండుగల నిర్వహణ.**
- **వివరాలను వెల్లడించిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్.**



చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 సంవత్సరానికి గాను నేరాల నియంత్రణలో అద్భుతమైన ఫలితాలు సాధించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వార్షిక నివేదికను విడుదల చేశారు.

**నేరాల గణాంకాలు - పురోగతి:**
గత ఏడాదితో (2024) పోలిస్తే ఈ ఏడాది మొత్తం నేరాల సంఖ్యలో 16.84 శాతం గణనీయమైన తగ్గుదల నమోదైందని సీపీ వెల్లడించారు.

**ముఖ్యంగా:**
ఘోర నేరాలు 9.09 శాతం తగ్గాయి.
మహిళలపై నేరాలు 5.18 శాతం తగ్గుముఖం పట్టాయి.
ఆస్తి నేరాల రికవరీలో 24 శాతం వ ృద్ధి సాధించి, రూ. 2.04 కోట్ల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**సైబర్ భద్రత సాంకేతికత:**
సైబర్ నేరాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని సీపీ పేర్కొన్నారు. ఈ ఏడాది 2,437 ఫిర్యాదులు అందగా, అందులో 280 కేసులు నమోదు చేసి, బాధితులకు రూ. 1.10 కోట్లను తిరిగి ఇప్పించినట్లు చెప్పారు.




అలాగే, పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న 500కు పైగా మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసి బాధితులకు అందజేశామని వివరించారు.

**మహిళా భద్రత సామాజిక బాధ్యత:**
మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా టీమ్స్, భరోసా కేంద్రాలు చురుగ్గా పనిచేశాయని సీపీ తెలిపారు. మానవ అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా 9 మంది బాధితులను సురక్షితంగా రక్షించినట్లు వెల్లడించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం 29 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, అక్రమ ఇసుక రవాణాపై 170 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

**శాంతిభద్రతల నిర్వహణ:**
2025లో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించామని సీపీ పేర్కొన్నారు. శ్రీరామనవమి నుండి క్రిస్మస్ వరకు అన్ని పండుగలను మతసామరస్యంతో, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా పూర్తి చేయడంలో ప్రజల సహకారం మరువలేనిదని ఆయన కొనియాడారు.

**ట్రాఫిక్ ప్రజా స్నేహిత పోలీసింగ్:**
ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై 3.83 లక్షల ఈ-చలాన్లు, లేజర్ గన్ ద్వారా 17,491 కేసులు నమోదు చేశామని, దీనివల్ల రోడ్డు ప్రమాదాల్లో స్వల్ప తగ్గుదల కనిపించిందని తెలిపారు. "ప్రజా స్నేహిత పోలీసింగ్, ఆధునిక సాంకేతికత వినియోగంతో కరీంనగర్ను మరింత సురక్షిత నగరంగా తీర్చిదిద్దుతాం" అని సీపీ గౌస్ ఆలం స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ,భీంరావు ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ లతో పాటు పలువురు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమం

- నూతన సర్పంచులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. - రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసినప్పుడే సర్పంచులు సక్సెస్ అవుతారు. - చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం
- పంచాయతీ ఎన్నికల్లో 65% మేర ప్రజల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వం లభించింది - వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- మౌలిక సదుపాయాల కల్పన మెరుగుపరచడం పట్ల సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. - మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ.
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు జరిపే బాధ్యత సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లపై ఉంది - మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి







**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో ఎన్నిక కాబడిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో భాగంగా నేడు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా గార్డెన్స్ లో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసారు.చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం అధ్యక్షతన నిర్వహించబడిన ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్లు సత్తు మల్లేష్, నాగుల సత్యనారాయణ, హుజూరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఓడితల ప్రణవ్, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ, ఆరేపల్లి మోహన్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి , ఆలోర్స్ నరేందర్ రెడ్డి, ఆర్టీఏ సభ్యులు పడాల రాహుల్, సంగీతం శ్రీనాథ్ ,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.ఈ సందరరేగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్ లకు అభినందనలు..ప్రభుత్వం,పార్టీ మీకు అండగా ఉంది. కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రతినిధులుగా మీకు బాధ్యతలు ఉంటాయి.. గ్రామానికి సంబంధించిన అన్ని విషయాల్లో ప్రజలు మిమ్మల్ని చూస్తారనితెలిపారు. ప్రభుత్వ పథకాలు రావడంలో ,ఇతర కష్టాల సమయంలో, రాబోయే ఎంపీటీసీ ,జడ్పీటీసీ సహకార సంఘాల,ఎన్నికల్లో శాసన సభ,పార్లమెంట్ ఎన్నికల్లో మీరు ఉండాలనీ కోరారు. ఎన్నికలు జరగకుండా ఆగిపోయిన నిధులు వస్తాయని.. ముఖ్యమంత్రి, శాసన సభ్యుల నిధులు గ్రామాలకు ఇస్తామని అన్నారు. వేసవికాలంలో గ్రామాలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా సమీక్ష చేసుకొని సమస్య పరిష్కారం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో శానిటేషన్ , స్ట్రీట్ లైట్స్,ప్లాంటేషన్, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, విద్యకు ప్రాధాన్యత కల్పిస్తుందని, స్కూల్ లో విద్యార్థులు ,టీచర్లు వస్తున్నారా అని చూసుకోవాలని అన్నారు. మీ గ్రామాలకు ప్రైవేట్ పాఠశాల బస్సులు రాకుండా చూసుకొని ప్రతి పిల్లవాడు ప్రభుత్వ పాఠశాలలో చదివేలా చూడాలి.. మంచి అనుభవమున్న టీచర్లు ,మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత ప్రభుత్వందిఅని తెలిపారు. మన జిల్లాకు సంబంధించిన కాళేశ్వరం కూలిపోతే ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సి వస్తుందని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తు, పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని.. పేరు తీసేసి జీ రామ్ జీ అని పేరు పెడుతున్నారని మండిపడ్డారు. నెహ్రూ ,ఇందిరా గాంధీల పేర్లు, వారి చరిష్మా చెరిపేయాలని చూస్తున్నారని ఆరోపించారు. వాళ్ళు వేసిన ప్రాజెక్టులు, కేంద్ర సంస్థలు ,గరిభి హటావో లాంటి పథకాలు ఈ దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లాయని, జాతిపిత మహతా గాంధీ స్వాతంత్ర్యం కోసం పోరాడితే ఆయన ను చంపిన గాడ్సే ను ఆరాధిస్తున్నారనీ దుయ్యబట్టారు. రేపు ఉపాధి హామీ కార్యక్రమాల దగ్గర, గాంధీ చౌరస్తాల వద్ద, గాంధీల ఫొటోలు పెట్టుకొని రేపు ప్రతి గ్రామంలో నిరసన తెలపాలనీ పిలుపునిచ్చారు. జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఐక్యంగా పని చేద్దామని, మీకు అండగా ఉంటాం.. మీ వెంట ఉంటామని, కాంగ్రెస్ కుటుంబం ఉంది.. మరింత శ్రమించండి అని భరోసా ఇచ్చారు. ఓడిపోయిన వాళ్ళతో సమావేశం ఏర్పాటు చేస్తామని, వారికి కూడా పార్టీపరంగా అండగా ఉంటామని అన్నారు. గెలిచిన సర్పంచ్ లకు ముఖ్యమంత్రి , పీసీసీ పక్షాన అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గ్రామాలు బాగున్నప్పుడే దేశం బాగుంటదని, పల్లెలే దేశానికి పట్టు కొమ్మలను అని, గ్రామాల్లో స్వరాజ్యం వెలిసినప్పుడు దేశం బాగుపడుతుందని బలంగా నమ్మి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారు వారి హయాంలో స్తానిక సంస్థలను బలోపేతం చేస్తూ నాటి వారి ప్రభుత్వ హయాంలో 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ, రాజీవ్ గాంధీ సూర్తితో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామ సర్పంచులను బలోపేతం చేయాలని ద ృఢ సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా గెలిచిన సర్పంచులను గౌరవించడంతోపాటు, వారి కర్తవ్యం వారికి తెలియజేయాలని ఎంతోమందికి రాని అవకాశం, అద ృష్టం గ్రామ సర్పంచులుగా మీకు వచ్చింది, గ్రామ ప్రథమ పౌరునిగా పిలిచే సర్పంచ్ ఒక్కరే ఉంటారు, ఈ దేశంలో రాష్ట్రపతికి ప్రధాన మంత్రికి ఏవిధంగా అధికారాలు ఉంటాయో, గ్రామ ప్రథమ పౌరునిగా సర్పంచులకు అంతే అధికారం ఉంటుందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు నేరుగా నిధులు ఇచ్చే అధికారం లేదని, కానీ సర్పంచ్ కు నేరుగా నిధులు ఇవ్వడానికి చెక్ పవర్ ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల తర్వాత ఇటీవల జరిగిన ఎన్నికల్లో 70 నుండి 80 శాతం సర్పంచులు గెలిచారని, మన ప్రభుత్వం కొనసాగుతుంది, మన శాసనసభ్యులు మంత్రులు ఉన్నారని, గత ప్రభుత్వంలో చాలామంది సర్పంచులు ఏ విధంగా నిధులు దుర్వినియోగానికి పాల్పడినారో ఆ చెడ్డ పేరు మనకు రాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉండి, పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివ ృద్ధి చేసినప్పుడే సర్పంచులుగా విజయవంతులు అవుతారని హితబోధ చేశారు. మరో ఐదు సంవత్సరాలు దాకా ఎన్నికలు లేవు, గ్రామాలలో పార్టీలకు అతీతంగా ఎన్నికలు జరిగాయి, గెలిచిన ఒక్కరు మిగతా అందరిని కలుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరే విధంగా పనిచేయాలని, పటిష్టంగా పథకాలు అమలు జరిపే బాధ్యత సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన గొప్ప పనులను క్షేత్రస్థాయిలో అమలు చేయకపోతే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, సర్పంచులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పని చేయాలనీ సూచించారు. మన ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేయబడుతున్నాయని, ఏకకాలంలో ఏ దేశంలో చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు లక్షల రుణమాఫీ చేసామని, ప్రతి రైతుకు అదనంగా వెయ్యి రూపాయల రైతు భరోసా అందజేస్తామని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఒక్క పేదవానికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదనీ, మన ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సోదరీమణుల కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ నేత ృత్వంలో మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. 200 లోపు యూనిట్ల విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నామని అన్నారు. గత బిఆర్ఎస్ సర్కార్ పదిఏండ్ల పాలనలో ఏ గ్రామంలో ఉచితంగా ఒక్క గుడిసె కట్టించిన పాపాన పోలేదు, కానీ మన ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి దాదాపు 3500 ఇందిరమ్మ ఇళ్ళను కట్టిస్తున్నమని, మరో మూడు సంవత్సరాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకుంటుందనీ అన్నారు. ఈ పథకాలను అమలు చేసే బాధ్యత నూతనంగా గెలిచిన సర్పంచ్ ల పై ఉందని, మీరు బ్రతికి ఉన్నంతవరకు పలానా సర్పంచ్ హయాంలో మా గ్రామంలో అభివ ృద్ధి జరిగిందని ప్రతి ఒక్కరూ మీ గురించి గొప్పగా చెప్పుకునే విధంగా మీ పరిపాలన ఉండాలనీ అన్నారు. మాజీ మంత్రి టి జీవన్ రెడ్డి మాట్లాడుతూ

రాష్ట్రంలో అత్యధికంగా స్థానాల్లో కాంగ్రెస్ సర్పంచ్ ల గెలుపు ప్రభుత్వ పనితనానికి నిదర్శనమని,

సర్పంచుల బాధ్యత అత్యంత కీలకమైనదనీ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలు వాటి నిర్వహన బాధ్యత సర్పంచులపై ఉంటుందనీ తెలిపారు. మహాత్మా గాంధీ ఆలోచన విధానానికి అనుగుణంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గ్రామ స్వరాజ్యం నెలకొల్పాలనే ఉద్దేశంతో గ్రామస్థాయిలో ప్రత్యక్ష ఎన్నికల ద్వారా సర్పంచులను ఎన్నుకునే విధానంతో పాటు నిధులు సమకూర్చాలని ఆలోచనకు శ్రీకారం చుట్టారనీ, జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గత ప్రభుత్వం వైకుంఠదామాలను, సిసి రోడ్లను, హరితహారం, చెరువుల పూడికతీత ఇలాంటి ఎన్నో పనులను చేపట్టడం జరిగిందని, అంత గొప్ప పథకమైన జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తీసివేయాలని బిజెపి కుట్ర చేస్తుందని, ఇది బీజేపీ వైఖరిని స్పష్టం చేస్తుందని అన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో 65శాతం మేరకు ప్రజల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వానికి లభించిందన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కేసీఆర్ పాలనలో గోదావరి నదీజలాల విషయంలో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని, అసెంబ్లీ సమావేశాల వేళ కేసీఆర్ ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, బీఆర్ఎస్ విష ప్రచారాన్ని తిప్పిగొడుతూ ఆ పార్టీ నాయకుల నైజాన్నిబట్టబయలు చేయాలని ఆయన సర్పంచులను కోరారు.

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను గ్రామాల్లో అమలు చేసే బాధ్యత ముమ్మాటికీ సర్పంచులదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలుతోపాటు గ్రామాల్లో పారిశుధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చడంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో జరుగుతున్న అభివ ృద్ధి, అమలవుతున్న పథకాల గురించి సర్పంచులకు వివరించాలన్నారు. ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు చెప్పడమే కాకుండా పార్టీ బలోపేతానికి క ృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, ఆ దిశగా సర్పంచులు క ృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.

# బీజేపీ పార్టీ గ్రామ స్థాయిలో విశ్వసనీయత కోల్పోయింది



**రాయపోల్, డిసెంబర్ 27:** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం గొల్లపల్లి, ఉదయాపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ భూపాల్, బీజేపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కనకయ్య, వార్డు సభ్యులు సత్తయ్య, కనకయ్య, రవి, నాయకులు కుమార్, మహేష్, కనకయ్య స్వామి, నర్సింలు స్వామి తదితరులు హైదరాబాద్‌లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక విధానాలతో బీజేపీ పార్టీ గ్రామ స్థాయిలో విశ్వసనీయత కోల్పోయిందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని అమలు చేసిన పార్టీ బీఆర్ ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, రైతులు, పేదలు, మహిళలు, యువతకు అండగా నిలిచిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు.గ్రామాల అభివృద్ధికి నిధులు, సంక్షేమ పథకాలు నిలిచిపోయే పరిస్థితి ప్రస్తుతం నెలకొందని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వ్యక్తం చేశారు.బీఆర్ఎస్‌లో చేరిన నాయకులందరూ గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తాం ని, అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు హన్మండ్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ గేమ్స్‌కు మరొకరు బలి



**మేడ్చల్, డిసెంబర్ 27:** జిల్లాలోని సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటుపడ్డ రవీందర్ (24) అనే యువకుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైన రవీందర్ అందులో పెట్టుబడి పెట్టి మోసపోయాడు. దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నా డు. తన మరణానికి ఎవరూ బాధ్యులు కారంటూ వీడియో రికార్డ్ చేశాడు. ఆపై రవీంద్ తన గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు.విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా.. గత కొద్దిరోజులుగా రవీందర్ ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ ఆర్థికంగా నష్టపోయాడు. నష్టాలు పూరించేందుకు స్నేహితులు, తెలిసిన వారి వద్ద నుంచి భారీగా నగదును అప్పుగా తీసుకుని మరోసారి ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లో పెట్టుబడులు పెట్టాడు. అయితే ఎంత పెట్టుబడి పెట్టినా అతడికి లాభాలు రాకపోగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలోనే సూసైడ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది.ఆత్మహత్యకు ముందు రవీందర్ ఓ సెల్ఫీ వీడియోను విడుదల చేశాడు. ఆన్‌లైన్ గేమ్స్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయానని వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నానని, తనలా ఇంకెవరూ మోసపోవద్దంటూ స్నేహితులను కోరాడు. తన చావుకు ఎవరూ బాధ్యులు కాదంటూ వీడియో రికార్డ్ చేసిన అనంతరం గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రవీందర్ ఆర్థిక సమస్యలతో ఎక్కడెక్కడ అప్పులు చేశాడు, ఎంత మేరకు నష్టపోయాడు, సూసైడ్‌కు పూర్తి కారణాలు ఏంటి అనేదానిపై సూరారం పోలీసులు ఆరా తీస్తున్నారు.

# సూర్యాపేట జిల్లా 113 గ్రామాలకు తాగునీరు బంద్ 25 రోజులుగా



**సూర్యాపేట జిల్లా:** తెలుగు రాష్ట్రాలకు జీవనాధారమైన కృష్ణానది నీరు తీవ్ర కాలుష్యానికి గురవుతోంది. నదీ పరీవాహక ప్రాంతాల్లో మురుగునీటిని, పారిశ్రామిక వ్యర్థాలను నిర్లక్ష్యంగా వదలడం వల్ల తాగునీటికి కూడా పనికిరాని దుస్థితి ఏర్పడింది. దీనితో సూర్యా పేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవ ర్గంలోని 113 గ్రామాలకు గత 25 రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయి ంది. దీంతో ఈ జిల్లాలో సాగునీరు, తాగునీటి అవసరాల కోసం కృష్ణా నదిపై ఆధారపడిన వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. కృష్ణానదిని కాపాడాలని, కాలుష్యాన్ని అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.నదీ పరీవాహక ప్రాంతాల్లో మురుగునీటిని నేరుగా నదిలోకి వదిలేస్తున్నారు. అంతేకాకుండా, రాత్రివేళల్లో పారిశ్రామిక వ్యర్థాలను, రసాయనాలను తీసుకువచ్చి రహస్యంగా నదిలో కలుపుతున్నారు. ఈ నిర్లక్ష్యం వల్ల కృష్ణానీరు తాగడానికి కూడా పనికిరాకుండా పోతోంది. ఈ జిల్లాలో గత 25 రోజులుగా 113 గ్రామాలకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీనితో ఆయా గ్రామాల్లోని వేలాది కుటుంబాలు నీటి కోసం అల్లాడుతున్నాయి. నదిని శుభ్రపర్చాలని, కాలుష్యానికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఇదిలా ఉంటే.. కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ నిర్వహణ పనుల కారణంగా హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో సుమారు 36 గంటల పాటు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ తతంగం ఎన్నాళ్ల నుంచి జరుగుతుందని, తాజాగా ఓ సెప్టిక్ ట్యాంక్ డ్రైవర్‌ని పట్టుకున్న స్థానికులు అధికారులకు అప్పగించారు. అలానే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. తాగే నీళ్లలో మనుషుల వ్యర్థాలు అన్‌లోడ్ వ్యవహారంపై హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ (హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు)పై విమర్శలు చేస్తున్నారు.

# ఖైరతాబాద్ ఉప ఎన్నిక ఖాయమా : దానం నాగేందర్

**ఖైరతాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపులు, ఉపఎన్నికల చర్చలు జోరందుకున్న తరుణంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన తన భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతని చ్చారు. రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లేందుకు తనకు పూర్తి ధైర్యం ఉందని.. ఆ బలం తన వెన్నంటి ఉండే కార్యకర్తల ద్వారా నే వచ్చిందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల అండ తోనే తాను ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. ఒకవేళ ఉపఎ న్నిక వస్తే ఖైరతాబాద్ గడ్డపై మళ్లీ గెలిచి చూపిస్తానని సవాల్ విసిరారు.దానం నాగేందర్ రాజకీయ ప్రస్థానం గత కొంత కాలంగా అనేక మలుపులు తిరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గుర్తుపై ఖైరతాబాద్ నుండి విజయం సాధించిన ఆయన.. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ మారడమే కాకుండా.. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ ఎంపీ స్థానానికి పోటీ చేశారు. అయితే.. అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయకు ండానే మరో పార్టీలో చేరడంపై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆయనపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఫిర్యా దు చేసింది. ఈ 'అనర్హత పిటిషన్' వ్యవహారం ప్రస్తుతం న్యాయ స్థానంలో ఉండటంతో ఏ క్షణమైనా ఉపఎన్నికలు రావచ్చనే ప్రచారం సాగుతోంది.ఈ నేపథ్యంలోనే దానం నాగేందర్ బీఆర్ఎస్ నాయకత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రజా స్వామ్యంలో ముఖ్యమంత్రి పదవికి ఇచ్చే కనీస గౌరవాన్ని బీఆర్ ఎస్ నేతలు మరిచారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రాధినేతను ఏకవచనంతో అగౌరవంగా మాట్లాడటం ఆ పార్టీ సంస్కృతికి నిదర్శనమని విమర్శించారు. ఎదుటివారిపై విమర్శలు చేసేటప్పు డు, ప్రతివిమర్శలను కూడా తట్టుకునే శక్తి ఉండాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డి విపక్షాలు బురదజల్లుతున్నాయని ఆయన ఆరోపించారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో తనకున్న పట్టును నిరూపించుకోవడానికి దానం సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. కోర్టు తీర్పు ఎలా ఉన్నా.. ఒకవేళ ఉపఎన్నిక వస్తే కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఆయన తన క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారు. ఒకవేళ రాజీనామా చేయాల్సి వస్తే.. అది తనకు రాజకీయంగా

# వేములవాడలో అక్రమ దర్శనాల దందా ఏడుగురిపై కేసు నమోదు

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం వేములవాడ రాజన్న ఆలయంలో కొందరు వ్యక్తులు భక్తుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు 'బ్రేక్ దర్శనం' చేయిసామంటూ నమ్మించి, వారి వద్ద నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. భీమేశ్వర ఆలయ పరిసరాల్లో ఈ అక్రమ వసూళ్లు జరుగుతుండగా, అప్రమత్తమైన ఆలయ భద్రతా సిబ్బంది నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ ఘటనపై ఆలయ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. భక్తులను మోసం చేస్తూ డబ్బులు దండుకుంటున్న ఏడుగురు వ్యక్తులపై వేములవాడ పోలీసులు కేసు నమోదు చేశారు. సాధారణంగా పండగలు, సెలవు దినాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా




ఉండటాన్ని గమనించి, క్యూ లైన్లలో వేచి ఉండాల్సిన పనిలేకుండా త్వరగా దర్శనం చేయిస్తామని ఈ ముఠా భక్తులను ప్రలోభపెడుతున్నట్లు విచారణలో తేలింది. ఇలాంటి అక్రమ పద్ధతుల ద్వారా సామాన్య భక్తులకు ఇబ్బంది కలగడమే కాకుండా, ఆలయ నిబంధనలకు విఘాతం కలుగుతోందని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు మరియు పోలీసులు భక్తులకు కీలక విన్నపం చేశారు. ఆలయ ప్రాంగణంలో లేదా బయట ఎవరైనా బ్లాక్ టికెట్లు అమ్ముతున్నా, త్వరగా దర్శనం చేయిస్తామని డబ్బులు అడిగినా వారి మాటలు నమ్మవద్దని సూచించారు. దర్శనం కోరుకునే వారు కేవలం దేవస్థానం ఏర్పాటు చేసిన అధికారిక కౌంటర్లలో మాత్రమే టికెట్లు కొనుగోలు చేయాలని కోరారు. నిబంధనలు అతిక్రమించి అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని, భవిష్యత్తులో కూడా నిఘా కొనసాగుతుందని హెచ్చరించారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

**కోదాడ, డిసెంబర్ 27 :** ఆర్యవైశ్యులు వ్యాపార రంగాల్లోనే కాకుండా రాజకీయంగానూ చైతన్యవంతులు కావాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నియామకమైన ఎర్ర శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండి పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో దేశ, విదేశాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఆర్యవైశ్యులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఫెడరేషన్ నిత్యం పనిచేస్తుందన్నారు. వైశ్యుల సంక్షేమం కోసం ఐవిఎఫ్ అండగా ఉంటుందన్నారు. దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పైడిమరి సత్తిబాబు, నారాయణరావు, వెంకటనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, నీలా సత్యనారాయణ, ఇమ్మడి రమేష్, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి మధు, ఓరుగంటి కిట్టు, కుక్కడపు బాబు, యాద సుధాకర్, అశోక్,పందిరి సత్యనారాయణ, చల్లా ప్రకాష్ పాల్గొన్నారు.

# తిరుమల వైకుంఠ ద్వార దర్శనం



**తిరుపతి:** ఈనెల 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలు జరగనున్న మాట్లాడారు. తిరుమల వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదీ టోకెన్స్ ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వారా దర్శనం కల్పిస్తామని ఆయన వెల్లడించారు.టోకెన్ పొందిన ప్రతి భక్తుడికీ రెండు నుంచి మూడు గంటల్లోనే వైకుంఠ ద్వారా దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ ఎటువంటి టోకెన్స్ లేకపోయినా.. సర్వదర్శనం ద్వారా భక్తులకు స్వామివారి దర్శనం కలుగజేస్తామని తెలిపారు. ఈ ఏడాది సుమారు 8లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పుకొచ్చారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామని చెప్పారు. భక్తులు టీటీడీ ఇచ్చిన సూచనలను గమనించి తిరుమల పర్యటనను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.

# ఎంతకు దిగజారారు పవన్ ఫొటోపై అసభ్యకర పోస్ట్



**గుంటూరు, డిసెంబర్ 27:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై తరచుగా అనుచిత పోస్టులు పెట్టడం సంచలనం రేపుతోంది. రాజకీయ, వ్యక్తిగత కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అసభ్యకరమైన వ్యాఖ్యలతో పవన్‌ను ఉద్దేశించి పలువురు అనుచిత పోస్టులు పెట్టడం పరిపాటిగా మారింది. ఇలాంటి కేసుల్లో నిందితులను పోలీసులు అరెస్ట్ చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పుడు తాజాగా మరోసారి పవన్‌పై అసభ్యకరమైన పోస్టు పెట్టడం తీవ్ర కలకలం రేపుతోంది. అది కూడా ఇటీవల ఇప్పటంలో ఓ వృద్ధురాలిని పవన్ కలిసిన ఫొటోలను అసభ్యకర రీతిలో పోస్టు చేశాడో వ్యక్తి. దీనిపై జనసేన నేతలు, కార్యకర్తలు, పవన్ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాగా.. ఇచ్చిన మాట కోసం ఇటీవల గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ ఇంటికి పవన్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆమె కాళ్లను నమస్కరించడంతో పాటు.. వృద్ధురాలిని మాతృభావంతో ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు డిప్యూటీ సీఎం. అంతేకాకుండా వృద్ధురాలికి రూ.50వేలు, మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. ఎప్పుడూ అండగా ఉంటానని పవన్ భరోసా ఇచ్చారు. పవన్ రాకతో వృద్ధురాలు కూడా ఎంతో ఆనందం వ్యక్తం చేసింది.అయితే, సదరు వృద్ధురాలిని పవన్ ఆలింగనం చేసుకున్న ఫొటోను తప్పుడు దృష్టితో చూసిన ఓ వ్యక్తి.. అనుచిత వ్యాఖ్యలతో దాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. నిందితుడు గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జనసైనికులు వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనుచితంగా పోస్ట్ చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన నేతలు డిమాండ్ చేశారు

# వైసీపీ కార్యకర్తల వీరంగం జగన్ ఫ్లెక్సీకి రక్తాభిషేకం



**పశ్చిమ గోదావరి జిల్లా డిసెంబర్ 27:** పశ్చిమ గోదావరి జిల్లా నల్లజర్ల మండలం చోడవరం గ్రామంలో వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. (శుక్రవారం) రాత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటం ఉన్న ఫ్లెక్సీ వద్ద మేకపోతును నరికి, ఆ రక్తంతో వైఎస్ జగన్‌కు రక్తాభిషేకం చేశారు. ఓ కార్యకర్త మేక తల పట్టుకుని వీరంగం సృష్టించాడు. జగన్ పుట్టినరోజు (డిసెంబర్ 21) జరిగి ఆరు రోజులు దాటినా, '2029లో గంగమ్మ జాతర రప్ప రప్ప' అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.సమాచారం అందుకున్న పోలీసులు ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. జంతు హింస చట్టం కింద కేసు నమోదు చేసే అవకాశం ఉంది. ఇటీవల జగన్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి జంతు బలి ఘటనలు జరిగి, అనేక చోట్ల వైసీపీ కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి. ఈ చర్యలు స్థానిక ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. ఇలాంటి రాజకీయ వేడుకలు శాంతియుతంగా జరపాలని అధికారులు సూచిస్తున్నారు.

# రైతుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం




**అమరావతి, డిసెంబ్ 27:** రాజధాని ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సీఆర్డీఏ కార్యాలయంలో త్రీ మెన్ కమిటీ (శనివారం) సమీక్ష నిర్వహించింది. అనంతరం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ.. జరీబు భూ సమస్యలపై సర్వే పూర్తయిందన్నారు. జరీబు భూములపై జెన్యూన్‌గా ఎవరికి ఇవ్వాలి అనేదానిపై కమిటీ రిపోర్ట్ తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. పది సెంట్లు కంటే తక్కువ ప్లాట్లు ఉన్నవాళ్లు 415 మంది ఉన్నారని... వారి సమస్యలు కూడా పరిష్కరిస్తున్నామన్నారు. 2013 కంటే ముందు భూములు ఇచ్చిన రైతులు కూడా తమను ల్యాండ్ పూలింగ్ కింద పరిగణించమని అడుగుతున్నారని... కానీ అవి చట్టపరంగా సాధ్యం కావడం లేదని కేంద్రమంత్రి అన్నారు. వీధి పోటు భూములకు సంబంధించి సుమారు 150 ఉన్నాయని.. వీధి పోటుకు సంబంధించి మరో రెండు అంశాలు రైతుల కోరుతున్నారని. ఆ అంశాలను తర్వాత పరిగణిస్తామని స్పష్టం చేశారు. త్రీ మెన్ కమిటీ నిర్ణయం ప్రకారం తిరిగి లంక భూముల విషయంలో 356కు గాను 79 మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పారు. మిగిలిన వారిని కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోమని కోరారు. గన్నవరం ఎయిర్పోర్ట్ సమస్యలపై కూడా ఈ రివ్యూలో చర్చించినట్లు తెలిపారు. లార్జ్ రిటర్నబుల్ ప్లాట్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని.. పరిష్కారం దిశగా వర్క్ చేస్తున్నామన్నారు. హెల్త్ కార్డ్స్, పెన్షన్లు తదితర అంశాలపై కూడా చర్చించినట్లు చెప్పారు. స్థానికంగా 1596 మందిని క్యాపిటల్ వర్క్స్‌లో అధికారులు జాయిన్ చేసుకున్నారని.. ఇవి కాకుండా మరో 10 వేల మందిని రాజధానిలో ఉండే స్థానికులను కలిపే విధంగా ప్రయత్నిస్తున్నామని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను జనవరి 1 నుంచి ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నామన్నా రు. పెండింగ్ ఉన్న 2% రైతులకు కొన్ని సమస్యలు ఉన్నాయని.. వాటిని ఒక్కోటిగా పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. ఇప్పటి వరకు లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నట్లు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పుకొచ్చారు. వారందరికీ పెన్షన్లు ఇస్తాం: ఎమ్మెల్యే శ్రావణ్‌ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. రోడ్ల నిర్మాణలు, భారీ వాహనాల రాకపోకల వల్ల కొన్ని చోట్ల స్మశాన ప్రాంతాలు ఇబ్బందికరంగా మారుతు న్నాయన్నారు. మల్కాపురం, వెంకటాపురం గ్రామాల్లో స్మశానాలు లేవని... అలాగే మరికొన్ని ప్రాంతాల్లో బరెల గ్రౌండ్ ఏర్పాటు చేయాలని చెప్పామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నాలుగు వేలకు పైగా పెన్షన్లను రిజెక్ట్ చేశారని.. ఎవరెవరికి పెన్షన్లు మిస్ అయ్యాయో వాటి వివరాలు సేకరిస్తున్నామన్నారు. అలాగే కొత్తగా పెళ్లయిన వారికి కూడా పెన్షన్లు అందజేయాలని చూస్తున్నామని చెప్పారు.శవ రాజకీయాలు మానుకోండి అమరావతిలో భూమి ఇచ్చిన వారికి బిలో పావర్టీ లైన్ ( తో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిన్న జరిగిన ఒక గ్రామ సభలో మాట్లాడుతూ ఉండగా రైతు రామారావు అకస్మాత్తుగా మరణించడం జరిగిందన్నారు. ఆ రైతుకు ఐదు ఎకరాల భూమి ఉందని... సభలో కూడా రామారావు మాట్లాడుతూ తమకు అందించే భూమి ఎక్కడ వస్తుందో స్పష్టంగా చెప్పాలని అడిగార న్నారు. చాలా వివరంగా, ఆయన మామూలుగా మాట్లాడుతూ ఉండగా అనుకోకుండా జరిగిన ఘటనను కొన్ని పత్రికలు, వైసీపీ నాయకులు శవాల మీద రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏమీ లేని చోట ఇలాంటి దుష్ప్రచారాన్ని చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# నడిరోడ్డుపై నిలబడి ధర్మాన బ్రదర్స్‌కు దువ్వాడ సవాల్



**శ్రీకాకుళం, డిసెంబర్ 27:** జిల్లాలో వైసీపీ రాజకీయాలు రచ్చకెక్కాయి. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వర్సెస్ ధర్మాన సోదరుల మధ్య వివాదం చిలికిచిలికి గాలివానగా మారింది. దువ్వాడను వైసీపీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత ధర్మాన సోదరులు కుట్రకు తెరలేపారనే వ్యాఖ్యలు చేస్తూ గత కొంతకాలంగా ధర్మాన సోదరుల అక్రమాలపై దువ్వాడ గళమెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం దువ్వాడ సతీమణి దివ్వెల మాధురికి నిమ్మాడకు చెందిన వైసీపీ కార్యకర్త ఫోన్ కాల్ చేశారు.దువ్వాడపై ధర్మాన సోదరులు దాడి చేయబోతున్నారని తెలిపారు. త్వరలో నర్సన్నపేట లేదా నిమ్మాడ దగ్గర దువ్వాడపై దాడి చేయాలని ధర్మాన సోదరులు వ్యూహం రచించినట్లు మాధురికి అప్పన్న చెబుతున్న ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిందిఈ నేపథ్యంలో గత అర్ధరాత్రి దువ్వాడ శ్రీనివాస్ నేషనల్ హైవేపై హల్‌చల్ చేశారు. తనపై కుట్ర జరుగుతోందని అన్నారు. ధర్మాన సోదరులు తనను అంతం చేయడానికి ప్రయత్నిస్తున్నారని.. ఇందుకోసం అల్లరి మూకలు సిద్ధం చేస్తున్నారని ఆరోపించారు. తనను చంపడానికి ఎవడొస్తాడో రండి అంటూ నేషనల్ హైవేపై నిలబడి దువ్వాడ సవాల్ విసిరారు. తనకు ఏం జరిగినా ధర్మాన సోదరులదే బాధ్యత అని అన్నారు. ఈ వ్యహారంపై నేడు జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేస్తామని దువ్వాడ చెప్పారు. ప్రస్తుతం దువ్వాడ సెల్ఫీ వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారింది.

# జిల్లాల పునర్విభజనపై ప్రభుత్వం కీలక నిర్ణయం



**అమరావతి,డిసెంబరు 27 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లాల పునర్విభజనపై డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ విడుదల చేయనుంది. సీఎం చంద్రబాబు జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై శనివారం రోజున సచివాలయంలో.. మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా పలు కీలక అంశాల మీద చర్చించారు. ఈ సమావేశంలోనే ఏపీలో జిల్లాల పునర్విభజనపై చంద్రబాబు మంత్రులకు, అధికా రులకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాలు ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. మదనపల్లె, పోలవరం, మార్కాపురం జిల్లాలను ఏర్పాటు చేయనున్నట్లు నవంబర్ నెలాఖరులో ప్రకటించింది. అలాగే కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలం ఏర్పాటుపైనా నవంబ ర్ 27న ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ ప్రాథమిక నోటిఫికేషన్ మీద అభ్యంతరాలు తెలపడానికి ఏపీ ప్రభుత్వం నెల రోజులు సమయం ఇచ్చింది. ఈ గడువు డిసెంబర్ 27తో పూర్తికాగా.. ప్రాథమిక నోటిఫికేషన్ మీద వ్యక్తమైన అభ్యంతరాలపై సీఎం చంద్రబాబు మంత్రులు, అధికారులతో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా 927 అభ్యంతరాలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ అభ్యంతరాల పరిశీలన అనంతర ం.. మార్పులు, చేర్పులతో డిసెంబర్ 31వ తేదీన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల పునర్విభజనపై తుది నోటిఫికేషన్ ఇవ్వనుంది.మరోవైపు జిల్లాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా రాజంపేటను వైఎస్సార్ కడప జిల్లాలో కలిపి, రాయచోటిని మదనపల్లి జిల్లాలో కలిపే ప్రతిపాదనలపై ఏపీ ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. అలాగే కురిచేడు, దొనకొండ ప్రాంతాలను మార్కాపురం జిల్లాలో కలపటంతో పాటుగా.. పొదిలిని ప్రకాశం జిల్లాలో కలపాలనే ప్రతిపా దనపైనా చర్చించినట్లు సమాచారం. రైల్వే కోడూరును తిరుపతి లో, గూడూరును నెల్లూరులో కలపాలనే ప్రతిపాదనపైన చర్చించి నట్లు తెలిసింది. ఈ విషయం మీద మరోసారి సమావేశమై.. కేబినెట్ గ్రీన్ సిగ్నల్ తర్వాత డిసెంబర్ 31వ తేదీన తుది నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించారు. మరోవైపు రంపచోడవరం జిల్లా కేంద్రంగా పోలవరం జిల్లాతో పాటుగా.. మార్కాపురం వాసులు ఎన్నో ఏళ్ల నుంచి కోరుతున్నట్లుగా మార్కాపురం ప్రత్యేక జిల్లాగా, మదనపల్లెను జిల్లాగా ఏర్పాటు చేయాలని నవంబర్ నెలలో ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రివర్గ ఉపసంఘం నివేదికను పరిశీలించిన అనంతరం.. సీఎం చంద్రబాబు ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు.

# కత్తి తీస్తే కటకటాలకే గుర్తుపెట్టుకోండి వైసీపీకి హోంమంత్రి హెచ్చరిక



**అమరావతి, డిసెంబర్ 27:** మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు సం దర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తల వికృత చేష్టలపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా అని ప్రశ్నించారు. నడిరోడ్లపై అకారణంగా మూగజీవాల ఉసురు తీసి బలులు, రక్తాభిషేకాలు చేశారని మండిపడ్డారు. వైసీపీ సైకో మూక వికృత చేష్టలు చూస్తుంటే మానవత్వం ఉందా లేదా అనిపిస్తోందన్నారు. అధికారం కోల్పోయిన తరువాత కూడా రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి వైసీపీ ముఠా ఎంతకైనా దిగజారుతోందని వ్యాఖ్యలు చేశారు. మూగ జీవాలను బలి తీసుకుని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వైసీపీ పార్టీ ఉన్మాదాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల, రాప్తాడు, కదిరి, పుట్టపర్తి, ధర్మవరం, కుప్పం, గోపాలపురం... ఇలా పలుచోట్ల మేక తలలు నరికి బహిరంగంగా నెత్తురు చల్లిన సంఘటనలు ఉన్నాయన్నారు. మీరు చేస్తున్నది తప్పు అని చెప్పిన గర్భిణీ స్త్రీ మీద వైసీపీ మూక ఉన్మాదుల మాదిరి దాడులు చేశారని ఫైర్ అయ్యారు. గర్భిణి మీద వైసీపీ సైకో దాడి జరిగితే ఈ రోజు వరకు జగన్మోహన్ రెడ్డి తప్పు అని ఖండించలేదన్నారు. గర్భిణీపై దాడి చేసిన కేసులో నీచుడిని అరెస్ట్ చేస్తే జనసేన కార్యకర్త అని మరో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అతను జనసేన కార్యకర్త అయితే జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో ఎందుకు పాల్గొంటారని ప్రశ్నించారు.జగన్మోహన్ రెడ్డి రాజకీయ పబ్బం కోసం 20 ఏళ్ళ లోపు యువతని బలితీసుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు డ్రగ్స్‌కు బానిసలుగా మార్చి రాష్ట్ర యువత భవితను నాశనం చేశారని.. ఇప్పుడు రప్పా రప్పా అంటూ వైసీపీ ముఠా యువతను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రప్పా రప్పా అంటే జైలుకు పంపడం ఖాయమని స్పష్టం చేశారు. కత్తి తీస్తే కటకటాలపాలవడం ఖాయమని వైసీపీ మూక గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఇది రాక్షసుడు నడిపే ఆటవిక వైసీపీ పాలన కాదని.. శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే చంద్రన్న నాయకత్వంలో నడిచే కూటమి ప్రభుత్వ పాలన అని అన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఎటువంటి హింసను సహించదని, ఉపేక్షించదని హోంమంత్రి అనిత తేల్చిచెప్పారు.

# తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదాపై మంత్రి నారాయణ క్లారిటీ



**అమరావతి,డిసెంబరు 27 :** తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదా కల్పించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చారు. జనగణన ఉన్నందున విలీనానికి సంబంధించిన కొన్ని ఇబ్బందులు ఉండటంతో ఈ విషయంపై చర్చించలేదని తెలిపారు. జనగణన జరగబోతోంది కాబట్టి ప్రస్తుతం డీలిమిటేషన్ చేయకూడదనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రస్తుతం గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రక్రియను కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు మంత్రి నారాయణ.జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (శనివారం) ఏపీ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు మంత్రి నారా యణ. ఈ సమావేశంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై చర్చించామని తెలిపారు. మరోసారి సమావేశమై గ్రేటర్ తిరుపతి, గ్రేటర్ విజయవాడ అంశాలపై కీలక నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.జరీబు, నాన్ జరీబు భూములపై రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు చేశామని వ్యాఖ్యానించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయం భూములకు సంబంధించి కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్స్‌లో 42మంది మార్పులు కోరారని తెలిపారు. రిటర్నబుల్ ప్లాట్ మార్చుకోవాలనుకునే అన్నదాతలు దరఖాస్తు చేసుకుంటే వాటిని మారుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# రెచ్చిపోతున్న వైసీపీ శ్రేణులపై పోలీసుల ఉక్కుపాదం



**అమరావతి,డిసెంబరు 27 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు వికృత చేష్టలు, అరాచకాలకు పాల్పడ్డారు. ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేసేలా జగన్ బర్త్ డేను వైసీపీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గర్భిణిని కాలితో తన్ని అరాచకం సృష్టించారు వైసీపీ కార్యకర్తలు. బహిరంగ ప్రదేశాల్లో వేట కొడవళ్లను ప్రదర్శిస్తూ జంతు బలి చేసి జగన్ చిత్రపటాలకు రక్తాభిషేకం చేశారు.బహిరంగంగా జంతు బలి చేసి ప్రజలను భయభ్రాంతులకు వైసీపీ కేడర్ గురి చేశారు. 'నువ్వు సృష్టించే విధ్వంసం చూడాలని ఉంది జగనన్నా' అంటూ కత్తులతో కూడిన ఆయన చిత్రాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నానా హంగామా సృష్టించారు. వైసీపీ నేతలు సృష్టించిన ఈ అరాచకంపై వివిధ పోలీస్ స్టేషన్లల్లో ప్రజలు ఫిర్యాదులు చేశారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులతో వివిధ ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. బహిరంగ ప్రదేశాల్లో కత్తుల ప్రదర్శన, జంతు బలి చేసి రక్తాభిషేకాలు చేసిన వారిపై కేసులు నమోదు చేశారు. బాణసంచా శబ్దాలతో తనకు ఇబ్బందిగా ఉందని చెప్పిన సంధ్యారాణి అనే గర్భిణిని కాలితో మానవత్వం లేకుండా వైసీపీ కార్యకర్త అజయ్ దేవా తన్ని భయాందోళనలకు గురిచేశాడు.ఆయనను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో ట్రీట్‌మెంట్ ఇచ్చారు పోలీసులు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, శింగనమల నియోజకవర్గాల్లో గొర్రెల తలను నరికి, రక్తంతో జగన్ ఫ్లెక్సీకి అభిషేకం చేశారు వైసీపీ కార్యకర్తలు. రాప్తాడు నియోజకవర్గంలో జగన్ ఫ్లెక్సీకి గొర్రెను బలిచ్చి వేడుకలు నిర్వహించారు. గొర్రె రక్తంతో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ఫ్లెక్సీపై చల్లి వైసీపీ కార్యకర్తలు భయాందోళనకు గురిచేశారు. ఈ ఘటనలో ఓ వైసీపీ సర్పంచ్‌తో సహా 13మందిపై కేసు నమోదు చేశారు. పలువురిని అదుపులోకి తీసుకుని విచారించారు పోలీసులు. పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గాల్లోనూ అదే తంతుగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి భయాందోళనలకు గురిచేశారు. గోపాలపురంలోనూ వివాదస్పద వ్యాఖ్యలతో జగన్ చిత్రంతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీని తొలగించి కేసు నమోదు చేశారు పోలీసులు. ఈ తరహా వ్యవహారాలపైవైసీపీ శ్రేణులపై కఠిన చర్యలకు ఏపీ పోలీస్ శాఖ సిద్ధమవుతోంది.

# బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై దిగ్విజయ్ ప్రశంసలు

**న్యూఢిలీ:** కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ దిగ్విజయ్ సింగ్ చేసిన సోషల్ మీడియా పోస్ట్ హస్తం పార్టీకి కొత్త తలనొప్పి తెచ్చి పెట్టి ంది. ప్రధాని నరేంద్ర మోదీ పాత ఫొటోను షేర్ చేస్తూ, బీజేపీ, ఆరెస్సెస్ సంస్థాగత బలాన్ని ఆయన ప్రశంసించడం రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరుగుతున్న సమయంలోనే దిగ్విజయ్ సింగ్ ఈ పోస్ట్ చేయడం మరింత ప్రాధాన్యతను సంతరిం చుకొన్నది.అసలేం జరిగిందికాంగ్రెస్ సీనియర్ నేత అయిన దిగ్విజయ్ సింగ్ 1990ల నాటి ఓ అరుదైన ఫొటోను సోషల్? మీడియాలో పోస్టు చేశారు. అందులో బీజేపీ దిగ్గజం ఎల్?కే అద్వాణి కుర్చీలో కూర్చొని ఉండ గా, ఆయన పాదాల చెంతలో నేలపై ఒక సామాన్య కార్యకర్తలా (నేటి ప్రధాని) నరేంద్ర మోదీ కూర్చొన్నారు. ఆ చిత్రం కింద దిగ్విజయ్ సింగ్ ఓ ఆసక్తికరమైన విషయం చెప్పారు. "ఒక సమా న్య ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్, జన్‌సంఘ్/బీజేపీ కార్యకర్త–? నేల మీద కూర్చునే స్థాయి నుంచి దేశ ప్రధాని స్థాయికి ఎదిగారంటే, అది ఆ సంస్థ క్రమశిక్షణకు, బలానికి నిదర్శనం" అని అన్నారు.అధిష్టానమే టార్గెట్‘దిగ్విజయ్ పెట్టిన ఈ పోస్టును కేవలం ఒక ప్రశంసగా మాత్రమే చూడలేం. ఎందుకంటే ఆయన ఈ ట్వీట్?ను నేరుగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీలకు ట్యాగ్ చేశారు. అంటే



ఆయన నేరుగా అధిష్టానాన్నే టార్గెట్ చేశారు. బీజేపీలా కాంగ్రెస్? సంస్థాగతంగా బలంగా లేదని సూటిగానే చెప్పారు. కాంగ్రెస్?లో కింది స్థాయి కార్యకర్తలకు గుర్తింపు లేదని, పార్టీలో సంస్థాగత లోపాలు ఉన్నాయని ఆయన పరోక్షంగా చురకలు అంటించారు' అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.రాహుల్ గాంధీని ఒప్పిం చడం కష్టం!తాను పెట్టిన ఈ పోస్టు గురించి తీవ్రస్థాయిలో దుమా రం చెలరేగిన నేపథ్యంలో దిగ్విజయ్ సింగ్ తాజాగా దీనిపై స్పంది ంచారు. "నేను కేవలం ఆర్ఎస్ఎస్, బీజేపీల సంస్థాగత నిర్మాణం గురించి మాత్రమే చెప్పాను. బీజేపీ భావజాలాన్ని ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటాను" అని స్పష్టం చేశారు.కానీ ఇక్కడే ఒక విషయాన్ని గమనించాలి. ఆయన రాహుల్?ను పరోక్షంగా హెచ్చరించడం ఇదే మొదటిసారి కాదు.

ఓ వారం క్రితం ఆయన రాహుల్? గాంధీని ఉద్దేశిస్తూ, "మిమ్మల్ని ఒప్పించడం అంత సులభం కాదు. కానీ మన కాంగ్రెస్ పార్టీలో కచ్చితంగా అధికార వికేంద్రీకరణ జరగాలి" అని అన్నారు. ఇది కూడా పార్టీలో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. పోస్టును ఆసరాగా చేసుకుని బీజేపీ రాహుల్ గాంధీపై, కాంగ్రెస్ పార్టీపై సెటైర్లు వేసింది. "కాంగ్రెస్?లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని, ఒకే కుటుంబం చేతిలో ఆ పార్టీ బందీ అయ్యిందని దిగ్విజయ్ సింగ్ మాటలే నిరూపిస్తున్నాయి. మరి ఆయన వేసిన ట్రూత్ బాంబుపై రాహుల్ గాంధీ స్పందించగలరా" అని బీజేపీ ప్రతినిధి సీఆర్? కేశవన్? ఎద్దేవా చేశారు.మొత్తంగా చూసుకుంటే, ఓ వైపు కేరళకు చెందిన పార్టీ సీనియర్ నేత శశిథరూర్? పలు సందర్భాల్లో ప్రధాని మోదీని ప్రశంసించడం కాంగ్రెస్?కు పెద్దతలనొప్పిగా మారింది. కాగా ఇప్పుడు దిగ్విజయ్ సింగ్ లాంటి సీనియర్లు బాహాటంగా పార్టీ అధిష్టానంపై అసంతృప్తి వెళ్లగక్కడం, ఆ పార్టీని తీవ్ర ఇరకాటంలోకి నెట్టేసింది. మరి దీనిపై రాహుల్?, ప్రియాంక గాంధీలు ఎలా స్పందిస్తారో చూడాలి. అయితే పార్టీలో సంస్కరణలు కావాలంటూ ఆయన రాసిన లేఖను పాజిటివ్?గా తీసుకుంటే, అది ఆ పార్టీకే లాభం చేకూరుస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభం



**న్యూఢిల్లీ డిసెంబర్ 27:** న్యూఢిల్లీ లోని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో (శనివారం) కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభమైంది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశానికి హాజరైన ఇతర కాంగ్రెస్ ప్రముఖుల్లో.. హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సీనియర్ నేత హరీష్ రావత్, మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ఎంపీ శశి థరూర్ ఇతరులు ఉన్నారు. చండీగఢ్ ఎంపీ మనీష్ తివారీ ఈ సమావేశానికి గైర్హాజరు కావడం విశేషం.ఇటీవల బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి, కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు (డిప్యూటీ సీఎం డీకే శివకు మార్‌కు ఆహ్వానం లేకపోవడం), శశి థరూర్ ఇటీవలి కాంగ్రెస్ కార్యక్రమాలకు గైర్హాజరు కావడం వంటి అంశాల నేపథ్యంలో ఈ సమావేశం జరుగుతోంది. అజెండా వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. బీజేపీ నుంచి విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# హిందువులు ఏకమవ్వకపోతే బంగ్లాలో అదే పరిస్థితి

**బంగ్లాదేశ్:** బంగ్లాదేశ్ లో మైనారిటీలపై, ముఖ్యంగా హిందు వులపై జరుగుతున్న దాడులు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. ఈ ఘటనలకు నిరసనగా బీజేపీ శ్రేణులు బంగాల్ లోని సిలిగురిలో కాగడాల ర్యాలీ నిర్వహించాయి. ఈ ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నేత అనితా మహతో మాట్లాడుతూ, "హిందు వులు ఏకమవకపోతే ఇలాంటి హింసాత్మక ఘటనలు కొనసాగు తూనే ఉంటాయి. బంగ్లాదేశ్‌లో సనాతన హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాలు బాధాకరమైనవి. మతం కోసం కూడా మనం జీవనాధారాల కోసం పోరాడినట్లే పోరాడాల్సిన అవసరం ఉంది" అని వ్యాఖ్యానించారు.దాడులు ఆపాలని డిమాండ్ బంగ్లాదేశ్‌లో ఇటీవల ఇద్దరు హిందువులు మూక దాడి, హత్యకు గురికావడం భారత రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బంగాల్?తో పాటు అసోం రాష్ట్రాల్లోనూ ఆందోళనలు జరిగాయి. కోల్‌కతా వీధుల్లో శు క్రవారం పెద్ద సంఖ్యలో నిరసనకారులు, ముఖ్యంగా కాషాయ దుస్తులు ధరించిన హిందూ కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించారు. మైనారిటీలపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు.ఇదిలా ఉండగా, బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై కొనసాగుతున్న హింసపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన విదేశాంగ మంత్రిత్వ శాఖ (%వీజూా%) ప్రతినిధి రంధీర్ జైస్వాల్, "బంగ్లాదేశ్‌లో హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు వంటి మైనారిటీలు ఎదుర్కొంటున్న నిరంతర శత్రుత్వం మాకు తీవ్రంగా కలవరపె



డుతోంది. మైమెన్సింగ్‌లో ఇటీవల ఓ హిందూ యువకుడి హత్యను మేం ఖండిస్తున్నాం. ఈ నేరానికి పాల్పడినవారిని చట్టం ముందు నిలబెట్టాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు.పౌర యుద్ధంలాంటి పరిస్థితులుఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ మంత్రి జయవీర్ సింగ్ కూడా స్పందించారు. "బంగ్లాదేశ్‌లో అధికార మార్పు తర్వాత అక్కడ పరిస్థితులు పౌరయుద్ధంలా తయారయ్యాయి. ముఖ్యంగా హిందూ సమాజమే ఎక్కువగా లక్ష్యంగా మారుతోంది. వారి ఆస్తులను తగలబెడుతున్నారు. ఇది తీవ్ర ఆందోళనకరమైన విషయం. ఈ అంశంపై దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయి. భారత్ ఈ పరిస్థితిని సహించదు" అని ఆయన వ్యాఖ్యానించారు.మైనారిటీల రక్షణ అక్కడి ప్రభుత్వ బాధ్యతే మరోవైపు, బీజేపీ నేత షాజియా ఇల్మీ కూడా బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసను తీవ్రంగా ఖండించారు. "అతివాదులు హిందువులను హత్యలు చేయడం, లించింగ్‌కు పాల్పడటం తాత్కాలిక ప్రభుత్వ నాయకత్వం కళ్లముందే లేదా వారి ప్రోత్సాహంతోనే జరుగుతున్నట్టు కనిపిస్తో ంది. ఇది అత్యంత దురదృష్టకరం. ఏ నాగరిక సమాజంలోనూ ఇది ఆమోదయోగ్యం కాదు" అని ఆమె అన్నారు. బంగ్లాదేశ్‌లోని మైనారిటీల రక్షణ అక్కడి ప్రభుత్వ బాధ్యతేనని, ఈ విషయంలో మానవ హక్కుల సంస్థలు, ప్రతిపక్షాలు ఎంపిక చేసిన విధంగా స్పందించకూడదని ఆమె సూచించారు.నిర్ధరించాల్సిన బాధ్యత భారత ప్రభుత్వానిదే!కాంగ్రెస్ పార్టీ కూడా ఈ అంశంపై స్పందించింది. కాంగ్రెస్ ఎంపీ అఖిలేశ్ ప్రసాద్ సింగ్ మాట్లాడుతూ, "బంగ్లాదేశ్‌లో హిందువుల భద్రతను నిర్ధరించాల్సిన బాధ్యత భారత ప్రభుత్వానిదే. ఈ సమస్యను సంభాషణల ద్వారా పరిష్కరించాలి. విదేశాంగ మంత్రి, ప్రధాని మోదీ వెంటనే బంగ్లాదేశ్ ప్రభుత్వంతో మాట్లాడాలి" అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేత హరీశ్ రావత్ మాట్లాడుతూ, "ప్రపంచంలోని అన్ని నాగరిక దేశాలు బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింసను ఖండిస్తున్నాయి. ఈ అంశంపై మన హైకమిషన్లు, రాయబార కార్యాలయాల ద్వారా అంతర్జాతీయంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి" అని అన్నారు. బంగ్లాదేశ్?లోని జరుగుతున్న ఘటనలపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తూ పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తోంది. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వం బంగ్లాదేశ్‌ను కోరుతోంది.

# న్యూఇయర్ వేడుకల ముందు భారీ ఆపరేషన్ 350 మంది అరెస్ట్, 40 ఆయుధాలు స్వాధీనం



**ఢిల్లీ డిసెంబర్ 27:** ఢిల్లీలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల భద్రత కోసం ఢిల్లీ పోలీసులు 'ఆపరేషన్ ఆఘాత్' పేరుతో నగర వ్యాప్తంగా పెద్ద ఎత్తున దాడులు నిర్వహించారు. నేడు (డిసెంబర్ 27) ప్రకటించిన ఈ ఆపరేషన్‌లో దక్షిణ ఈశాన్య జిల్లాలోని హాట్‌స్పాట్‌లపై రాత్రివేళ దాడులు చేశారు.ప్రధాన వివరాలు:350 మంది నేరస్థులు అరెస్ట్.40కు పైగా ఆయుధాలు స్వాధీనం.డ్రగ్స్ లాట్లు, అక్రమ మద్యం, లక్షల రూపాయల నగదు జప్తు.సుమారు 1,000 మంది అనుమానితులను విచారణకు పిలిచిన అధికారులు.ఈ ఆపరేషన్ నగరంలో ఆర్గనైజ్డ్ క్రైమ్ నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయడం, వారి నేర కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా జరిగింది. ఈ దాడులు రాబోయే రోజుల్లోనూ కొనసాగుతాయని సీనియర్ పోలీసు అధికారులు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరిగేందుకు ఢిల్లీ పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. ప్రజలు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

# దిల్లీ పేలుడులో 40 కిలోల పేలుడు పదార్థాన్ని ఉపయోగించారు

**దిల్లీ :** దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటన గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం కీలక ప్రకటన చేశారు. ఈ బ్లాస్ట్ కోసం నిందితులు 40 కిలోల పేలుడు పదార్థాన్ని ఉపయోగించారని వెల్లడించారు. శుక్రవారం దిల్లీలో ఎన్ఐఏ నిర్వహించిన యాంటీ టెర్రరిజం కాన్ఫరెన్స్–2025ను ప్రారంభించిన సందర్భంగా అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.వ్యవస్థీకృత నేరాలపై 360 డిగ్రీల దాడి : అమిత్ షాఎన్ఐఏ నిర్వహించిన యాంటీ టెర్రరిజం కాన్ఫరెన్స్–2025లో పాల్గొన్నారు అమిత్ షా. ఈ క్రమంలో ఎన్ఐఏకు చెందిన ఆర్గనైజ్డ్ క్రైమ్ నెట్ వర్క్ డేటాబేస్, ఆయుధాల డేటాబేస్, క్రైమ్ మాన్యువల్ ను ఆయన ఆవిష్కరించారు. వ్యవస్థీకృత నేరాలపై 360 డిగ్రీల దాడిని ప్రారంభించడానికి కొత్త ప్రణాళికను తీసుకురానున్నామని తెలిపారు. ఈ డేటాబేస్?లు జీరో టెర్రర్ పాలసీ తాలుక ప్రధాన ఆస్తిగా ఏర్పడతాయని స్పష్టం చేశారు. ఈ డేటాబేస్?లను దేశవ్యాప్తంగా చట్ట అమలు సంస్థలు ఉపయోగించుకోవాలని అన్నారు. యాంటీ టెర్రరిజం కాన్ఫరెన్స్–2025లో దేశవ్యాప్తంగా ఉన్న పోలీసు ఉన్నతాధి కారులు, కేంద్ర సంస్థల అధికారులు హాజరయ్యారు. ఈ క్రమం లో వ్యవస్థీకృత నేరస్థులు, ఉగ్రవాదుల మధ్య సంబంధాలను అమిత్ షా హైలైట్ చేశారు."వ్యవస్థీకృత నేర నెట్?వర్క్?లు మొదట్లో విమోచన, దోపిడీ కోసం పనిచేస్తాయి. కానీ వారి



నాయకులు విదేశాలకు పారిపోయి అక్కడ స్థిరప డినప్పుడు ఆటోమేటిక్‌గా ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఏర్పరుచుకుంటారు. దోపిడీ ద్వారా వచ్చే ఆదాయాన్ని దేశంలో ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడానికి ఉపయోగిస్తారు. ప్రతి రాష్ట్రం ఎన్ఐఏ, సీబీఐ మార్గదర్శకత్వంలో, ఐబీ సహకారంతో ఈ డేటాబేస్?లను ఉపయోగించుకోవాలి. వీటి ద్వారా వారి అధికార పరిధిలో ఉగ్రవాదాన్ని నిర్మూలించాలి" అని అమిత్ షా తెలిపారు."హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఎన్ఐఏ, ఐబీ సాంకేతికత, డేటా కోసం సజావుగా జాతీయ స్థాయి ఫ్రేమ్ వర్క్?ను అభివృద్ధి చేయడానికి చర్చలు జరపాలి. దానిని బలోపేతం చేయడంలో రాష్ట్రాలకు మద్దతు ఇవ్వాలి. ఉగ్రవాదులు, నేరస్థుల డేటాబేస్?ను జీరో టెర్రర్ విధానంలో ఒక ప్రధాన ఆస్తిగా మార్చాలి. పోలీస్ డైరెక్టర్ జనరల్?లు డేటాబేస్ ఫ్రేమ్ వర్క్?ను అమలు చేస్తారని నేను ఆశిస్తున్నాను. రాబోయే రోజుల్లో, వ్యవస్థీకృత నేరాలపై 360 డిగ్రీల దాడిని ప్రారంభించడానికి ఒక ప్రణాళికను తీసుకువస్తున్నాం. డీజీపీల సదస్సు, భద్రతా వ్యూహ సదస్సు, ఉగ్రవాద నిరోధక సదస్సుల మధ్య సమన్వయం, సహకారం, సమాచార మార్పిడిలో ఒక కొత్త స్టాండర్డ్ అభివృద్ధి చెందింది. ఈ నాలుగు స్తంభాలను మనం విడివిడిగా చూడలేం. వీటన్నింటిలోనూ ఒక సాధారణ సూత్రంగా ఉగ్రవాద నిరోధక సదస్సు కొనసాగుతోంది."–అమిత్ షా, కేంద్ర హోం మంత్రిపహల్గాం ఉగ్రవాద దాడికి ప్లాన్ చేసిన వారిని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా శిక్షించామని అమిత్ షా తెలిపారు. 'ఆపరేషన్ మహాదేవ్' ద్వారా ఉగ్రదాడికి పాల్పడినవారిని భారత భద్రతా దళాలు తరిమికొట్టాయని స్పష్టం చేశారు. ఇది ఉగ్రవాదానికి నిర్ణయాత్మక ప్రతిస్పందన అన్నారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి యావత్ దేశాన్ని కుదిపేసిందని వెల్లడించారు. జమ్ముకశ్మీర్ లో మత సామరస్యాన్ని దెబ్బతీసి, అభివృద్ధిని అడ్డుకునేందుకు ఆ దాడి చేశారని ఆరోపించారు.

# కర్ణాటకలో 200కు పైగా ఇళ్లు కూల్చివేత

**బెంగళూరు:** కర్ణాటకలో 200కుపైగా ఇళ్లను అధికారులు కూల్చివేశారు. దీంతో సుమారు 400 ముస్లిం కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. ఉత్తరాది రాష్ట్రాల బుల్డోజర్ చర్యను ఇక్కడ అమలు చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. డిసెంబర్ 22న తెల్లవారుజామున 4 గంటల సమయంలో బెంగళూరు శివారు కోగిలు



గ్రామంలోని ఫకీర్ కాలనీ, వాసిం లేఅవుట్‌లోని సుమారు 200కు పైగా ఇళ్లను అధికారులు కూల్చివేశారు. బెంగళూరు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ నిర్వహించిన ఈ డ్రైవ్‌లో నాలుగు జేసీబీలు వినియోగించారు. 150 మందికి పైగా పోలీసు సిబ్బందిని మోహరించారు. ఉర్దూ ప్రభుత్వ స్కూల్‌కు ఆనుకుని ఉన్న సరస్సు ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారని కర్ణాటక ప్రభుత్వం ఆరోపించింది. ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది.కాగా, వందల సంఖ్యలో ఇళ్లను కూల్చివేయడంతో సుమారు 400కు పైగా కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. వీరిలో ఎక్కువగా ముస్లిం కుటుంబాలే ఉన్నాయి. తమకు ముందస్తు నోటీసు అందలేదని, పోలీసులు బలవంతంగా తమను ఖాళీ చేయించి ఇళ్లను కూల్చివేశారని నివాసితులు ఆరోపించారు. తీవ్ర చలికాలంలో వృద్ధులు, పిల్లలతో పాటు వందలాది మంది తాత్కాలిక గుడారాల కింద తలదాచుకుంటున్నట్లు వాపోయారు.మరోవైపు ఇళ్ల కూల్చివేతల నేపథ్యంలో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో అమలు చేస్తున్న బుల్డోజర్ రాజ్యాన్ని ఇక్కడ అమలు చేస్తున్నారని వామపక్ష పార్టీలు మండిపడ్డాయి. కేరళ సీఎం పినరయి విజయన్ దీనిపై సీరియస్‌గా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ 'మైనారిటీ వ్యతిరేక' రాజకీయాలకు పాల్పడుతున్నదని ఆయన విమర్శించారు.

# 2027 నాటికి 40 శాతానికి బంగ్లాదేశ్ ముస్లింలు

**అసోం:** జనాభాలో వేగంగా మార్పులు జరుగుతున్నాయని ఆ రాష్ట్ర సీఎం హిమంత బిస్వ శర్మ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ంలో వేగంగా మారుతున్న జనాభా నిష్పత్తిపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 2027లో జనాభా లెక్కల నాటికి రాష్ట్రంలో బంగ్లాదేశ్ మూలాలున్న ముస్లింల జనాభా ఏకంగా 40 శాతానికి చేరుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏళ్ల తరబడి అనుసరించిన 'బుజ్జగింపు రాజకీయాల' వల్లే రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు వచ్చాయని మండిపడ్డారు. గువాహటిలోని శ్రీమంత శంకరదేవ కళాక్షేత్రంలో శనివారం జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సీఎం మాట్లాడారు.2011 జనగణన నాటికి అసోంలో ముస్లింల జనాభా సుమారు 34 శాతంగా ఉందని, అందులో సుమారు 3 శాతం మంది స్థానిక అస్సామీ ముస్లింలను మినహాయిస్తే, బంగ్లాదేశ్ మూలాల ముస్లింల జనాభా దాదాపు 31 శాతంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. గత జనగణనల నివేదికలను పరిశీలిస్తే అసోంలో ముస్లిం జనాభా సగటున 4 శాతం చొప్పున పెరుగుతోందన్నారు. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, 2027లో జగనణన నాటికి బంగ్లాదేశ్ మూలాల ముస్లింల జనాభా సుమారు 40 శాతానికి చేరవచ్చని అంచనా వేశారు.నాగరికతకు ముప్పుఅసోంలో బంగ్లాదేశ్ మూలాలున్న ముస్లిం జనాభా పెరగడం అనేది ఇది కేవలం రాజకీయ సమస్య కాదని, నాగరికతకు సంబంధించిన



సమస్య అని హిమంత స్పష్టం చేశారు. "మన సమాజాన్ని బలహీనపరిచేందుకు జరుగుతున్న కుట్ర ఇది. కాంగ్రెస్ పార్టీ అనుసరించిన బుజ్జగింపు విధానాల వల్ల దాదాపు 1.5 కోట్ల మందితో కూడిన ఒక 'కొత్త నాగరికత' (న్యూ సివిలిసాటిన్) క్రమంగా తయారైంది. ఇది అసోం సామాజిక, సాంస్కృతిక అస్థిత్వానికే ముప్పుగా పరిణమిస్తోంది. ఈ పరిణామాలు రాష్ట్ర భవిష్యత్తుపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.శంకర్–అజాన్ సంస్కృతి లేదుఅసోం సాంస్కృతిక వారసత్వంపైనా సీఎం హిమంత స్పష్టమైన వైఖరిని వెల్లడిం చారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ఆయన తప్పుబట్టా రు. "అసోంలో కేవలం శంకర్ దేవ్, మాధవ్ దేవ్ (ప్రముఖ వైష్ణవ గురువులు) వారసత్వం మాత్రమే ఉంది. ఇక్కడ 'శంకర్–అజాన్' (హిందూ–ముస్లిం మిశ్రమ సంస్కృతి) అనే భావన లేదు" అని తేల్చి చెప్పారు. చరిత్రలో అజాన్ ఫకీర్ ఉన్నప్పటికీ, ఆయన సేవలను ఆ కోణంలోనే చూడాలని సూచించారు. దాన్ని అసోం వ్యాఖ్యానించారు.మొఘలులను ఓడించిన గొప్ప యోధుడు లచిత్ బోర్ఫుకాన్ గురించి కూడా సీఎం ప్రస్తావించారు. "లచిత్ బోర్ఫుకాన్ వారసత్వానికి సంబంధం లేని వ్యక్తులను ఆపాదించి మన పోరాటాన్ని బలహీనపరచకూడదు. మొఘలులను తరిమికొట్టిన ఏకైక వీరుడిగా లచిత్‌ను మనం చూడాలి" అని పిలుపునిచ్చారు. చరిత్రను వక్రీకరించి, అనవసరమైన పాత్రలను ఇరికించే ప్రయత్నాలను ఆయన ఖండించారు. మొత్తానికి జనాభా మార్పులు, కాంగ్రెస్ విధానాలపై అసోం సీఎం చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయని పలువురు విశ్లేషకులు అంటున్నారు.అసోం అసెంబ్లీ ఎన్నికల వేళ హిమంత బిస్వ శర్మ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అసోంలో జనాభా మార్పులపై ఆయన కొత్త చర్చకు దారితీశారు. రాష్ట్ర రాజకీయాల్లో సామాజిక%–%సాంస్కృతిక అంశాలు మరోసారి కేంద్రబిందువుగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్?ను ఇరుకున పెట్టేందుకు ఈ అంశాలను ప్రచారాస్త్రాలు హిమంత బిస్వ శర్మ ఎంచుకునే అవకాశాలు ఉన్నట్లు తలుస్తోంది.

# బహిష్కృత నేత నుంచి హత్య బెదిరింపులు

**పాట్నా:** బీహార్‌కు చెందిన జనశక్తి జనతాదళ్ (జేజేడీ) చీఫ్ తేజ్ ప్రతాప్ యాదవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పార్టీ బహిష్కరించిన నేత నుంచి తనకు హత్య బెదిరింపులు వస్తున్నాయని ఆరోపించారు. తనకు భద్రత పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడైన తేజ్ ప్రతాప్ యాదవ్‌ను పార్టీతో పాటు కుటుంబం నుంచి వెలివేశారు. ఈ నేపథ్యంలో జేజేడీ పార్టీ ఏర్పాటు చేసిన ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో మహువా స్థానం నుంచి పోటీ




చేసి ఓడిపోయారు.కాగా, జేజేడీ జాతీయ ప్రతినిధిగా రేణును నియమించినట్లు తేజ్ ప్రతాప్ యాదవ్ తెలిపారు. అయితే పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఆయన పనిచేస్తున్నట్లు విమర్శించారు. ఉద్యోగాలు, ఇతర హామీలతో పార్టీ కార్యకర్తలు, ఇతరుల నుంచి ఆయన డబ్బులు తీసుకున్నట్లు ఆరోపించారు.మరోవైపు ఈ ఆరోపణల నేపథ్యంలో డిసెంబర్ 14న రేణును పార్టీ నుంచి బహిష్కరించినట్లు తేజ్ ప్రతాప్ యాదవ్ తెలిపారు. ఆ తర్వాత నుంచి సోషల్ మీడియాలో తనను దుర్భాషలాడడంతోపాటు చంపుతానని బెదిరిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.అలాగే తనకు భద్రత పెంచాలని ప్రభుత్వాన్ని తేజ్ ప్రతాప్ కోరారు. డిప్యూటీ సీఎం, హోంమంత్రి సామ్రాట్ చౌదరికి లేఖ రాశారు. దీనిని ఆయన ధృవీకరించారు. తేజ్ ప్రతాప్ యాదవ్ ఫిర్యాదుపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
డిసెంబర్ 28, 2025



# ఆస్ట్రేలియా ఓటమితో టీమిండియాకు లాభం..




ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ బాక్సింగ్ డే టెస్ట్ కేవలం 2 రోజుల్లోనే ముగిసింది. నాలుగో టెస్టులో మొదటి రోజు ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 152 పరుగులకు ఆలౌట్ అయింది. అయితే ఇంగ్లాండ్ ప్రదర్శన ఆసీస్ కంటే దారుణంగా ఉంది. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 110 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్‌లో కూడా ఆస్ట్రేలియా పరిస్థితిలో మార్పు రాలేదు. ఆసీస్ రెండో ఇన్నింగ్సులో 132 పరుగులు మాత్రమేచేసింది. 175 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లాండ్ మూడో సెషన్‌లో ఛేదించింది. తొలి ఇన్నింగ్స్ లో తడబడిన ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ లో రాణించింది. దాంతో ఆసీస్ గడ్డమీద 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-2027 సైకిల్‌లో ఇది ఆస్ట్రేలియాకు తొలి ఓటమి. ఈ మ్యాచ్ ఫలితం భారత జట్టుకు కూడా కొంత ప్రయోజనం చేకూర్చింది.మెల్‌బోర్న్ టెస్టు లో టాస్ గెలిచి ఇంగ్లాండ్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ఇంగ్లాండ్ తరపున తొలి ఇన్నింగ్స్‌లో జోష్ టంగ్ 5 వికెట్లు పడగొట్టడంతో ఆతిథ్య జట్టు ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో 152 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా బౌలర్లు మైఖేల్ నెసెర్, స్కాట్ బౌలాండ్ విరుచుకుపడటంతో ఇంగ్లాండ్ 110 పరుగులకే ఆలౌట్ అయింది. మైఖేల్ 4 వికెట్లు, స్కాట్ 3 వికెట్లు తీశారు. మిచెల్ స్టార్క్ ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లను ఔట్ చేశాడు. రెండో ఇన్నింగ్స్ మరింత ఉత్కంఠగా సాగింది. ఇంగ్లాండ్ బౌలర్లు చెలరేగడంతో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 8 మంది బ్యాట్స్‌మెన్‌లు రెండంకెల స్కోరు కూడా చేయలేకపోయారు. ట్రావిస్ హెడ్ 46, స్టీవ్ స్మిత్ 24 పరుగులు చేశారు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లాండ్ తరపున జాక్ క్రాలీ (37), బెన్ డకెట్ (34) మంచి ఆరంభాన్ని అందించారు. ఆ తర్వాత జాకబ్ బెథెల్ 40 పరుగులతో విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో ఇది ఇంగ్లాండ్‌కు మూడో విజయం మాత్రమే. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ఇంగ్లాండ్‌తో జరుగుతున్న 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఇప్పటికే గెలిచింది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-2027 సైకిల్‌లో ఇది ఆస్ట్రేలియాకు తొలి పరాజయం. ఈ ఓటమి తర్వాత కూడా జట్టు పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలోనే ఉంది. అయితే ఈ ఓటమితో ఆస్ట్రేలియా గెలుపు శాతం 100 నుండి 85.71కి తగ్గింది. జట్టుకు 72 పాయింట్లు ఉన్నాయి. ఈ ఓటమి భారత్ సహా ఇతర జట్లకు కలిసొస్తుంది. ఎందుకంటే ఆసీస్ మొదటి 6 టెస్టుల్లో ఒక్క టెస్టు కూడా ఓడిపోలేదు. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ జట్టు రెండో స్థానంలో ఉంది. న్యూజిలాండ్ 3 మ్యాచ్‌లలో 2 గెలిచింది. ఆస్ట్రేలియా ఈ ఓటమితో న్యూజిలాండ్‌తో పాటు దక్షిణాఫ్రికా, శ్రీలంక, పాకిస్తాన్‌లకు, భారత్‌కు ప్రయోజనం కలిగింది. భారత జట్టు 9 టెస్టుల్లో 4 మ్యాచ్‌లు గెలిచి, 4 టెస్టులో ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రా అయింది. ఇండియా 48.15 గెలుపు శాతంతో పట్టికలో ఆరో స్థానంలో ఉంది.

# బౌలర్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చిన విరాట్ కోహ్లీ..




విజయ్ హజారే ట్రోఫీలో విరాట్ కోహ్లీని ఔట్ చేసిన గుజరాత్ స్పిన్నర్ విశాల్ జైస్వాల్‌ను అందరూ ప్రశంసిస్తున్నారు. విశాల్ వేసిన ఒక బంతికి కింగ్ కోహ్లీ ముందుకు వచ్చి షాట్ ఆడబోయాడు. కానీ ముందుకు వచ్చిన తర్వాత కోహ్లీ ఆ షాట్ ఆడలేనని గ్రహించి, డిఫెన్స్ చేయబోయాడు. అయితే కోహ్లీ బంతిని ఆపలేకపోయాడు. బంతి టర్న్ అయి బయటకు వెళ్లింది, వికెట్ కీపర్ స్టంప్ చేసి కోహ్లీ ఇన్నింగ్స్‌ను ముగించాడు. అయితే విజయ్ హజారే ట్రోఫీలో ఈ మ్యాచ్ ఢిల్లీ గెలిచింది. మ్యాచ్ తర్వాత కోహ్లీ తన వికెట్ తీసిన బౌలర్ విశాల్‌కు ఒక స్పెషల్ గిఫ్ట్ ఇచ్చాడు. రన్ మేషిన్ విరాట్ కోహ్లీతో పాటు ఢిల్లీకి చెందిన నలుగురు బ్యాట్స్‌మెన్‌లను విశాల్ జైస్వాల్ ఔట్ చేశాడు. అతను నితీష్ రాణా, రిషబ్ పంత్, అర్పిత రాణాలను ఔట్ చేశాడు. అందులో కోహ్లీ వికెట్ చాలా ప్రత్యేకం. విశాల్ మాట్లాడుతూ, కోహ్లీ వికెట్ జీవితాంతం మర్చిపోలేనని చెప్పాడు.విశాల్ జైస్వాల్ విరాట్ కోహ్లీని ఔట్ చేసిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ, "ప్రపంచ క్రికెట్‌లో అతన్ని డామినేట్ చేయడం చూడటం నుంచి, అతడితో ఒకే స్టేడియంలో ఆడటం, ఆపై కోహ్లీ వికెట్ తీయడం వరకు, ఇది నేను ఎప్పుడూ ఊహించని ఒక క్షణం. విరాట్ భాయ్ వికెట్ తీయడం నేను ఎప్పటికీ గుర్తుంచుకునే క్షణం. ఈ అవకాశం, ఈ జర్నీ, ఈ ఆట నాకు ఇచ్చిన ప్రతిదానికీ నేను క ృతజ్ఞుడను" అని క్యాప్షన్‌లో రాశాడు. తన వికెట్ తీసిన బంతిపై కోహ్లీ సంతకం చేసి ఆ బౌలర్ విశాల్ జైస్వాల్‌కు స్పెషల్ గిఫ్ట్ ఇచ్చాడు. యంగ్ బౌలర్ ను ప్రత్యేకంగా అభినందించడంతో పాటు అతడిలో నూతనోత్సాహాన్ని నింపేందుకు కోహ్లీ తన వికెట్ తీసిన బౌలర్ కు ఆ బంతిపై సిగ్నేచర్ చేసి ఇచ్చాడు. దాంతో ఆ బౌలర్ కు ఈ జీవితంలో మరుపురాని క్షణంలా మారిపోయింది. విరాట్ కోహ్లీ 2010 తర్వాత మొదటిసారి విజయ్ హజారే ట్రోఫీలో భాగస్వామి అయ్యాడు. కోహ్లీ డిసెంబర్ 24న ఆంధ్రతో జరిగిన మొదటి మ్యాచ్‌లో 131 పరుగులు చేశాడు. 101 బంతుల్లో ఆడిన ఈ ఇన్నింగ్స్‌లో అతను 3 సిక్సర్లు, 14 ఫోర్లు కొట్టాడు. కోహ్లీ రెండో మ్యాచ్‌లో గుజరాత్‌పై 61 బంతుల్లో 1 సిక్సర్, 13 ఫోర్ల సహాయంతో 77 పరుగులు చేశాడు. కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో తొలి 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడేందుకు ఢిల్లీ జట్టుతో చేరాడు. అయితే అతను ఢిల్లీ కోసం మరో మ్యాచ్ ఆడే అవకాశం ఉందని వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కానీ ఇది న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్ కోసం జట్టుతో చేరడంపై ఆధారపడి ఉంటుంది.

# హర్మన్ ప్రీత్ కౌర్ అరుదైన ఘనత..




అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో టీమిండియా మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ చరిత్ర స ృష్టించింది. మహిళల టీ20 క్రికెట్‌లో అత్యధిక మ్యాచుల్లో విజయాన్ని అందించిన కెప్టెన్‌గా రికార్డులకు ఎక్కింది. తిరువనంతపురం వేదికగా శ్రీలంకతో జరిగిన మూడవ టీ20 మ్యాచ్‌లో.. భారత్ విజయం సాధించడం ద్వారా హర్మన్ ఈ అరుదైన ఘనత అందుకుంది. టీ20ల్లో కెప్టెన్‌గా హర్మన్‌కు ఇది 77వ విజయం. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజ ప్లేయర్ మెగ్ లాన్నింగ్‌ను అధిగమించింది. మెగ్ లాన్నింగ్ 100 మ్యాచ్‌ల్లో ఆసీస్‌కు కెప్టెన్‌గా వ్యవహరించగా 76 మ్యాచ్‌ల్లో విజయాన్ని అందించింది. ఇక హర్మన్ విషయానికి వస్తే.. 130 మ్యాచ్‌ల్లో సారథ్యం వహించగా 77 మ్యాచ్‌ల్లో గెలిపించింది.అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఒకే ప్రత్యర్థిపై అత్యధిక విజయాలను అందించిన కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్ కౌర్ చరిత్ర స ృష్టించింది. శ్రీలంకపై కెప్టెన్‌గా హర్మన్‌కు ఇది 16వ విజయం. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ఈ మ్యాచ్‌లో శ్రీలంక మహిళల జట్టు మొదట బ్యాటింగ్ చేసింది. నిరీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది. భారత బౌలర్లలో పేసర్ రేణుకా సింగ్ నాలుగు వికెట్లు పడగొట్టింది. స్పిన్నర్ దీప్తి శర్మ మూడు వికెట్లు తీసింది. ఆ తరువాత షెఫాలి వర్మ (79 నాటౌట్ బీ 42 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్లు) దంచికొట్టడంతో 113 పరుగుల లక్ష్యాన్ని భారత్ 13.2 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి అందుకుంది. ఈ విజయంతో భారత జట్టు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సొంతం చేసుకుంది.

# మూడో టీ20లో శ్రీలంక చిత్తు




## సిరీస్ ఇండియా మహిళల జట్టు కైవసం

తిరువనంతపురంలో భారత్, శ్రీలంకల మధ్య జరిగిన మూడో టీ20లో ఇండియా 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే 3-0 తేడాతో సిరీస్ భారత్ కైవసం అయ్యింది. తొలుత రేణుకా సింగ్, దీప్తి శర్మ బౌలింగ్ అటాక్ వల్ల శ్రీలంక 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 112 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ చాలా సులువుగా ఛేదించింది. కేవలం 13.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. షెఫాలీ వర్మ (79పరుగులు: 3 సిక్స్‌లు, 11 ఫోర్లు) వరుసగా రెండో అర్ధశతకంతో అదరగొట్టింది. హర్మన్‌ప్రీత్ కౌర్ (21పరుగులు: 2 ఫోర్లు) రాణించింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక నెమ్మదిగా బ్యాటింగ్ చేసింది. వాస్తవానికి హాసిని పెరీరా (25 పరుగులు: 5 ఫోర్లు) దూకుడుగా బ్యాటింగ్ చేసినప్పటికీ, మరో ఎండ్‌లో ఉన్న కెప్టెన్ చమరి ఆటపట్టు (3 పరుగులు) పరుగులు తీయడానికి బాగా ఇబ్బంది పడింది. చివరికి 5వ ఓవర్లో దీప్తి శర్మ బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి ఆటపట్టు ఔటైంది. అనంతరం రేణుకా సింగ్ లిటరల్‌గా మాయ చేసింది. ఆరో ఓవర్లో 2 వికెట్లు పడగొట్టింది. రెండో బంతికి హాసినీని, చివరి బంతికి హర్షిత (2)ను పెవిలియన్ పంపించింది. తరువాత రేణుకా బౌలింగ్‌లోనే నిలాక్షిక సిల్వ (4) ఎల్బీగా వెనుదిరిగింది. 10 ఓవర్లు ముగిసే సరికి ఆ జట్టు నాలుగు వికెట్లు కోల్పోయి 45 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆ తరువాత దూకుడుగా ఆడిన కవీషా (20 పరుగులు: 1 సిక్స్, 2 ఫోర్లు)ను దీప్తి ఔట్ చేసింది. దీంతో 85 పరుగులకే శ్రీలంక టీమ్ సగం వికెట్లు కోల్పోయింది. 16వ ఓవర్లో రేణుకా సింగ్ పరుగులేమీ ఇవ్వకుండానే ఓ వికెట్ తీసింది. అనంతరం దీప్తి బౌలింగ్‌లో శ్రీలంక ఏడో వికెట్ కోల్పోయింది. దీంతో 20 ఓవర్లకు లంక జట్టు 112 పరుగులు మాత్రమే చేయగలిగింది. టీమ్‌ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ప్రపంచ రికార్డును అందుకుంది. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్న ఆస్ట్రేలియా పేసర్ మెగాన్ షట్ (151)ను ఆమె సమం చేసింది. శ్రీలంకతో మూడో టీ20లో 4 ఓవర్లలో 18 పరుగులిచ్చి 3 వికెట్లు తీసిన దీప్తి.. షట్ రికార్డును చేరుకుంది. దీప్తి 131 టీ20ల్లో 18.73 సగటుతో 151 వికెట్లు తీసింది. షట్ కంటే దీప్తి 8 మ్యాచ్‌లు ఎక్కువ ఆడింది. మొత్తంగా మహిళల క్రికెట్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో దీప్తి (333) మూడో స్థానంలో ఉంది. జులన్ గోస్వామి (భారత్-355), కేథరిన్ బ్రంట్ (ఇంగ్లాండ్-335) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. శ్రీలంకతో టీ20 సిరీస్ ముగిసేలోపు ఆమె రెండో స్థానానికి చేరుకోవచ్చు. "ఇది మాకు గొప్ప సిరీస్. ప్రపంచకప్ విజయం తర్వాత మేం మా ఆటతీరు ఎలా ఉండాలన్నదానిపై చర్చించుకున్నాం. టీ20ల్లో మరింత దూకుడుగా ఆడాలనుకున్నాం. ఎందుకంటే ఈ ఫార్మాట్లో తర్వాతి ప్రపంచకప్ ఆడాల్సి ఉంది. ఇప్పటిదాకా మా ప్రదర్శన పట్ల చాలా సంతోషంగా ఉన్నాం. బౌలర్ల ప్రదర్శన ఎక్కువ సంత ృప్తినిస్తోంది. టీ20ల్లో బౌలింగ్ చాలా కీలకం. ఈ సిరీస్ విజయంలో బౌలర్ల పాత్రే కీలకం. ఈ మ్యాచ్‌లో రేణుక గొప్పగా బంతులేసింది. శ్రీలంకకు టాప్ ఆర్డరే ప్రధానం. ప్రధాన బ్యాటర్ల వికెట్లు తీసి రేణుక మాకు పైచేయి సాధించే అవకాశమిచ్చింది. తొలి ఓవర్లో బంతులు సరిగా పడకపోయినా.. తర్వాత పుంజుకుని నాలుగు వికెట్లు తీయడం గొప్ప విషయం" అని హర్మన్‌ప్రీత్ సింగ్ తెలిపింది.

# దుమ్మురేపుతున్న జీషన్ అన్సారీ



ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ స్పిన్నర్ జీషన్ అన్సారీ దుమ్మురేపుతున్నాడు. ఈ టోర్నీలో ఉత్తరప్రదేశ్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న జీషన్ అన్సారీ.. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో నాలుగేసి వికెట్లతో మొత్తం 8 వికెట్ల పడగొట్టాడు. అతని సంచలన బౌలింగ్ ప్రదర్శనతో యూపీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. చండీగఢ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో యూపీ 227 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూపీ నిరీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 367 పరుగులు చేసింది. రింకు సింగ్(60 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లతో 106) భారీ శతకంతో చెలరేగగా.. ధ్రువ్ జురెల్(67) హాఫ్ సెంచరీతో రాణించాడు. అనంతరం చండీగఢ్ 29.3 ఓవర్లలో 140 పరుగులకే ఆలౌటైంది. జీషన్ అన్సారీ(4/29) నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. హైదరాబాద్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనూ జీషన్స్ అన్సారీ(4/31) నాలుగు వికెట్లతో యూపీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో యూపీ 324/5 స్కోర్ చేయగా.. హైదరాబాద్ 240 పరుగులకే ఆలౌటైంది. జీషన్ అన్సారీ సంచలన ప్రదర్శన నేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత సీజన్‌లో హైదరాబాద్ తరపున 10 మ్యాచ్‌లు ఆడిన జీషన్ అన్సారీ 6 వికెట్లు మాత్రమే తీసాడు. ఇందులో ఒకే మ్యాచ్‌లో మూడు వికెట్లు పడగొట్టాడు. అతని వైఫల్యం ఆరెంజ్ ఆర్మీ విజయవకాశాలను దెబ్బతీసింది. అయినా అన్సారీపై నమ్మకం ఉంచిన సన్‌రైజర్స్ అతన్ని రిటైన్ చేసుకుంది.సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ నమ్మకాన్ని నిలబెడుతూ జీషన్ అన్సారీ దేశవాళీ క్రికెట్‌లో చెలరేగుతున్నాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీకి దూరంగా ఉన్న అన్సారీ.. విజయ్ హజారే ట్రోఫీలో మాత్రం మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. జీషన్ అన్సారీ ప్రదర్శనకు సన్‌రైజర్స్ కూడా ఫిదా అయ్యింది. అతని ప్రదర్శనను కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌లు పెట్టింది. అన్సారీ సూపర్ ఫామ్‌పై సంతోషం వ్యక్తం చేస్తున్న అభిమానులు.. ఐపీఎల్ 2026లో ఇక గత్తరలేపుడేనని కామెంట్ చేస్తున్నారు.

# ఐపీఎల్ లో బంగ్లా క్రికెటర్లు ఆడితే పిచ్‌లు డ్యామేజ్ చేస్తాం

## ఐపీఎల్‌లో బంగ్లా ప్లేయర్లు ఉండకూడని సాడువుల వార్నింగ్

బంగ్లాదేశ్‌లో చెలరేగిన హింస తాజాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వరకు చేరుకుంది. అక్కడి నిరసనల సెగలు ఐపీఎల్‌ను తాకాయి. వచ్చే ఏడాది వేసవిలో జరగనున్న ఐపీఎల్‌లో బంగ్లాదేశ్ ఆటగాళ్లు ఆడేందుకు అనుమతిస్తే, ఐపీఎల్ మ్యాచ్‌లను అడ్డుకుంటామని మధ్యప్రదేశ్ ఉజ్జయిన్‌కు చెందిన సాధువులు, హిందూ మత పెద్దలు హెచ్చరిక జారీ చేశారు. ఈ లీగ్‌లో బంగ్లా ప్లేయర్లు ఆడేందుకు వీల్లేదని వారు పేర్కొన్నారు.ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన ఈ హింసాత్మక దాడిలో హిందూ సమాజానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మ ృతి చెందారు. దీంతో యావత్ హిందూ సమాజం దిగ్భ్రాంతికి గురైంది. ఈ క్రమంలోనే ఉజ్జయిన్ రిన్‌ముక్తేశ్వర్ మహాదేవ్ ఆలయ ప్రధాన పూజారి మహావీర్ నాథ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన క్రికెటర్లు పాల్గొన్నట్లైతే, ఆ మ్యాచ్‌లను ఆపడానికి సాధువులు, యోధులు స్టేడియంలోకి ప్రవేశిస్తారని హెచ్చరించారు. మైదానంలోని పిచ్‌లను ధ్వంసం చేసి మ్యాచ్‌లకు అంతరాయం కలిగిస్తామని తీవ్ర హెచ్చరిక జారీ చేశారు.యితే బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దారుణాలను ఇక్కడి అధికారులు పట్టించుకోకపోవడమే కాకుండా, ఆ దేశ క్రికెటర్లను భారత్‌లో ఆడటానికి అనుమతిస్తున్నారంటూ సాధువులు మండిపడ్డారు. బంగ్లాదేశ్‌కు చెందిన ఏ క్రికెటర్ కూడా ఐపీఎల్‌లో ఆడేందుకు అనుమతించకూడదని తెలిపారు. ఈ మేరకు ప్రముఖ వార్తా ఏజెన్సీ %ఞాచీూ%తో పేర్కొన్నారు. 2026 మినీ వేలంలో బంగ్లాదేశ్ ఆటగాడు ముస్తాఫిజుర్ రహ్మాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ భారీ ధరకు దక్కించుకుంది. అతడిని రూ. 9.20 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. 2016 నుంచి ఈ బంగ్లా ఫాస్ట్ బౌలర్ ఐపీఎల్ ఆడుతున్నాడు.

ఆదివారం,
డిసెంబర్ 28, 2025

చర్చ
తెలుగు దిన పత్రిక





# స్టన్నింగ్ లుక్ లో మృణాల్..

టాలీవుడ్, బాలీవుడ్ లో హీరోయిన్ గా అతి తక్కువ సమయంలోనే స్టార్డం సంపాదించుకున్న వారిలో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ కూడా ఒకరు. అందం, అభినయంతో పాటు అదిరిపోయే ఫిట్నెస్ ని మెయింటైన్ చేస్తూ ఉంటుంది. 2013లో మొదటిసారి హిందీ సీరియల్ ద్వారా కెరీర్ ను ఆరంభించిన ఈమె.. ఆ తర్వాత 2014లో హాలో నందన్ అనే మరాఠీ చిత్రం ద్వారా హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. అలా హిందీ , మరాఠీ అంటూ ఎన్నో చిత్రాలలో నటించినా కూడా పెద్దగా క్రేజ్ రాలేదు. కానీ ఎప్పుడైతే తెలుగులో సీతారామం అనే చిత్రంలో నటించిందో.. అప్పుడే ఊహించని క్రేజ్ లభించింది. హను రాఘవపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి వారసుడు ప్రముఖ హీరో దుల్కర్ సల్మాన్ నేరుగా తెలుగులో నటించిన చిత్రం ఇది. ఇటు ఇద్దరికీ కూడా ఈ సినిమా మంచి విజయాన్ని అందించింది. ఈ సినిమా తర్వాత హాయ్ నాన్న, ది ఫ్యామిలీ స్టార్ వంటి సినిమాలలో నటించింది ఈ ముద్దుగుమ్మ. అయితే ది ఫ్యామిలీ స్టార్ డిజాస్టర్ కావడంతో అవకాశాలు తలుపు తట్టలేదు. కానీ ఇప్పుడు అడవి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాలో హీరోయిన్ గా అవకాశం అందుకుంది. ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇదిలా ఉండగా మరోవైపు నిరంతరం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ పలు గ్లామర్ ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. కొన్నిసార్లు తన అందాలతో బ్లాస్ట్ చేయడమే కాకుండా మరికొన్నిసార్లు ఆశ్చర్యపరిచేలా ఫోటోలను షేర్ చేస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ లైఫ్ స్టైల్ ఇండియా కవర్ పేజ్ కోసం ఫోటోలకు ఫోజులిచ్చింది ఆ ఫోటోలను తాజాగా తన ఇంస్టాగ్రామ్ లేదు కదా పంచుకుంది. ఈ ఫోటోలలో మృణాల్ ఠాకూర్ చాలా స్టైలిష్ లుక్కులో కనిపించడమే కాకుండా తన డ్రెస్సింగ్ స్టైల్ తో కూడా అందరినీ ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఫుల్ స్లీవ్ బ్లాక్ కలర్ టీషర్ట్ ధరించిన ఈమె.. దీనికి కాంబినేషన్లో గ్రీన్ అండ్ వైట్ బ్లాక్ చెక్స్ తో డిజైన్ చేసిన షార్ట్ ధరించింది. బ్లాక్ కలర్ చైర్ వద్ద స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. అలా స్టన్నింగ్ లుక్ లో కనిపించిన ఈ ముద్దుగుమ్మ తన అందాలతో మరోసారి అభిమానులను మెస్మరైజ్ చేసింది. మృణాల్ ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. అడవి శేషుతో డెకాయిట్ చిత్రంలో , కార్తీ నటిస్తున్న సన్నాఫ్ సర్దార్ 2 , అల్లు అర్జున్ 22వ చిత్రంలో కూడా నటిస్తోంది. వీటితోపాటు మరో రెండు , మూడు హిందీ చిత్రాలలో కూడా నటిస్తోంది మృణాల్ ఠాకూర్. ఏది ఏమైనా ఈమధ్య భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలలో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే ఇంకొక వైపు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోటోలతో ఫాలోవర్స్ ను పెంచుకుంటుంది ఈ ముద్దుగుమ్మ.

# పన్వేల్ ఫామ్‌హౌస్‌లో సల్మాన్ ఖాన్ 60వ బర్త్‌డే..

## హాజరైన ధోనీ, బాలీవుడ్ సెలబ్రిటీలు



బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ 60వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా తన పన్వేల్ ఫామ్‌హౌస్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకకు సినీ, క్రీడా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు.సల్మాన్ తల్లిదండ్రులు సలీం ఖాన్, సల్మా ఖాన్ వేడుక ప్రాంగణం వద్ద కనిపించారు. సోదరులు అర్బాజ్ ఖాన్ తన భార్య షురా ఖాన్, వారి నవజాత శిశువుతో కలిసి హాజరు కాగా, సోహైల్ ఖాన్ కూడా పాల్గొన్నారు. సోదరీమణులు అర్పితా ఖాన్ శర్మ, అల్విరా ఖాన్ అగ్నిహోత్రి తమ కుటుంబాలతో కలిసి ఈ వేడుకలో పాలుపంచుకున్నారు.ఈ పార్టీకి నటులు సంజయ్ దత్, ఆదిత్య రాయ్ కపూర్, క్రికెటర్ ఎంఎస్ ధోనీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరితో పాటు రితేశ్ దేశ్‌ముఖ్ తన భార్య జెనీలియా, కుమారులతో విచ్చేశారు. అలాగే సంగీతా బిజ్లానీ, మహేశ్ మంజ్రేకర్, హుమా ఖురేషి, మికా సింగ్, మనీశ్ పాల్ వంటి పలువురు ప్రముఖులు సల్మాన్ పుట్టినరోజు వేడుకలకు హాజరయ్యారు.

ఇక, సినిమాల విషయానికొస్తే.. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం అపూర్వ లఖియా దర్శకత్వంలో “బ్యాటిల్ ఆఫ్ గల్వాన్” అనే చిత్రంలో నటిస్తున్నారు. 2020లో గల్వాన్ లోయలో భారత, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ ఘర్షణలో 20 మంది భారత సైనికులు వీరమరణం పొందిన విషయం తెలిసిందే.

# ‘దండోరా’ ఎంతో ఆకట్టుకుందన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



శివాజీ, నవదీప్, నందు, బింధు మాధవి కీలక పాత్రల్లో నటించిన సినిమా ‘దండోరా’ ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలకు ముందే, సామాజిక అంశాలపై ఆధారపడిన కథతో ఆసక్తిని రేపిన ఈ సినిమా... విడుదలైన తర్వాత కూడా అదే స్థాయిలో పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా గ్రామీణ నేపథ్యం, సహజమైన పాత్రలు, భావోద్వేగాలను తాకే కథనం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి.థియేటర్లలో స్పందన పెరుగుతున్న కొద్దీ, రోజురోజుకూ ఈ సినిమా ప్రదర్శితమవుతున్న స్క్రీన్ల సంఖ్య కూడా పెరుగుతోంది. మొదటి షో నుంచే మంచి వసూళ్లు రాబడుతూ దూసుకెళుతోంది.ఇదిలా ఉండగా, తాజాగా తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ చిత్రాన్ని వీక్షించారు. సినిమా చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. తెలంగాణ మట్టిలో పుట్టిన కథగా ‘దండోరా’ తనను ఎంతో ఆకట్టుకుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ జీవనశైలిని, ఇక్కడి మనుషుల మధ్య ఉన్న సూక్ష్మమైన సంబంధాలను చాలా సహజంగా చూపించారని ప్రశంసించారు. మన చుట్టూ జరుగుతున్నా, చాలాసార్లు పట్టించుకోని ఒక సామాజిక సమస్యను ఈ సినిమా సున్నితంగా ప్రశ్నిస్తుందని, ప్రేక్షకులను ఆలోచించేలా చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. వినోదంతో పాటు విలువైన సందేశాన్ని అందించడంలో ‘దండోరా’ పూర్తిగా విజయవంతమైందని అన్నారు. ‘బలగం’ సినిమా తర్వాత అదే స్థాయిలో హృదయాన్ని తాకిన చిత్రంగా ‘దండోరా’ను కోమటిరెడ్డి అభివర్ణించారు. ఈ సినిమా ద్వారా తెలంగాణ సంస్కృతి, భావోద్వేగాలు మరోసారి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాయని పేర్కొన్నారు. మంచి సందేశంతో కూడిన సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన ‘దండోరా’ టీమ్‌కు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# చిరు-వెంకీల మాస్ జాతర..

## ‘మన శంకరవరప్రసాద్ గారు’ సాంగ్ ప్రోమో విడుదల

సంక్రాంతి బరిలో నిలవనున్న మెగాస్టార్ చిరంజీవి కొత్త చిత్రం ‘మన శంకరవరప్రసాద్ గారు’ నుంచి ఓ అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలోని ‘ఆర్ యూ రెడీ’ అనే మాస్ సాంగ్ ప్రోమోను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ పాటలో చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ కలిసి స్టెప్పులేయడంతో అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.ఈ ప్రోమోలో మెగాస్టార్ తనదైన గ్రేస్‌తో అదరగొడితే, వెంకటేశ్ తన మార్క్ స్టైల్‌తో ఆకట్టుకున్నారు. ఇద్దరు అగ్ర తారలను ఒకే ఫ్రేమ్‌లో చూసి ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. విడుదలైన కొద్దిసేపటికే ఈ సాంగ్ ప్రోమో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఈ చిత్రంలో వెంకీ ఓ కీలకమైన అతిథి పాత్రలో నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి.అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12 విడుదల కానుంది. ప్రేక్షకులు, అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పూర్తి పాటను డిసెంబర్ 30న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.



# 5 కోట్లు దాటేసిన ‘శంబాల’.. బాక్సాఫీస్ దగ్గర ఆది జోరు!

యంగ్ హీరో ఆది సాయికుమార్ చాలా కాలం తర్వాత బాక్సాఫీస్ దగ్గర స్ట్రాంగ్ గా నిలబడ్డాడు. రొటీన్ మాస్ మసాలా కథలకు దూరంగా, ‘శంబాల’ అనే మిస్టిక్ థ్రిల్లర్ తో వచ్చి ప్రేక్షకుల మనసు గెలుచుకున్నాడు. డిసెంబర్ 25న విడుదలైన ఈ సినిమాకు తొలి షో నుంచే పాజిటివ్ టాక్ వచ్చింది. విభిన్నమైన కథాంశం, ఉల్క పడటం అనే కొత్త పాయింట్ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో థియేటర్ల దగ్గర సందడి కనిపిస్తోంది. సాధారణంగా చిన్న సినిమాలకు మౌత్ టాక్ చాలా ముఖ్యం. ‘శంబాల’ విషయంలో అదే మ్యాజిక్ జరుగుతోంది. సినిమా బాగుందనే మాట ఒకరి నుంచి ఒకరికి పాకడంతో, రెండవ రోజు బుకింగ్స్ బాగా పెరిగాయి. కేవలం థ్రిల్లర్ ఎలిమెంట్స్ మాత్రమే కాకుండా, కథలో ఉన్న ఎమోషన్ కూడా వర్కౌట్ అవ్వడంతో ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా ఆసక్తి చూపిస్తున్నారు. %ూాశ్రీంశీ =ముఃు% – సూర్యతో వెంకీ రిస్క్ తీసుకోవడం లేదుగా? సినిమాలో ఆది సాయికుమార్ నటన చాలా సెటిల్డ్ గా ఉండటం, మేకింగ్ క్వాలిటీ రిచ్ గా ఉండటం సినిమాకు ప్లస్ అయ్యింది. దర్శకుడు యుగంధర్ ముని ఎంచుకున్న పాయింట్, దాన్ని తెరపై ఆవిష్కరించిన విధానం ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తోంది. ముఖ్యంగా క్లైమాక్స్ ఎపిసోడ్స్, సాయికుమార్ వాయిస్ ఓవర్ సినిమా స్థాయిని పెంచాయని ఆడియెన్స్ అంటున్నారు. అందుకే ఎలాంటి భారీ ప్రచార ఆర్భాటాలు లేకపోయినా జనం థియేటర్లకు వస్తున్నారు. బాక్సాఫీస్ నంబర్స్ విషయానికి వస్తే, ఆది కెరీర్ లోనే బెస్ట్ ఫిగర్స్ నమోదవుతున్నాయి. సినిమా సక్సెస్ ను సెలబ్రేట్ చేస్తూ చిత్ర బృందం లేటెస్ట్ గా ఒక పోస్టర్ ను రిలీజ్ చేసింది.






# చరణ్ తో

కన్నడ భామ రుక్మిణి వసంత్ ఇప్పుడు అన్ని భాషల్లో హాట్ ఫేవరేట్ హీరోయిన్ అయ్యింది. సప్త సాగరాలు దాటి సినిమాతో ఆమె పాపులర్ అవగా తెలుగులో నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసింది. ఐతే ఆ సినిమా ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. ఇక రీసెంట్ గా కాంతారా చాప్టర్ 1 తో సూపర్ హిట్ అందుకున్న అమ్మడు నెక్స్ట్ ఎన్టీఆర్ డ్రాగన్ లో ఛాన్స్ పట్టేసింది. తారక్ తో సినిమా పడితే అమ్మడికి స్టార్ స్టేటస్ వచ్చినట్టే లెక్క. ఈ క్రమంలో తెలుగులో రుక్మిణికి ఫుల్ డిమాండ్ ఏర్పడింది. రుక్మిణి కూడా తెలుగులో వస్తున్న ఆఫర్లకు సూపర్ హ్యాపీగా ఉంది.ఎన్టీఆర్ సినిమా పూర్తి కాకముందే రుక్మిణికి ఉన్న ఫాలోయింగ్ చూసి స్టార్ ఛాన్స్ లు వస్తున్నాయి. ఈ క్రమంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన నెక్స్ట్ సినిమాలో రుక్మిణితో రొమాన్స్ చేయబోతున్నాడట. పెద్ది తో మార్చి ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యాడు చరణ్. ఈ సినిమా తర్వాత సుకుమార్ తో ఒక సినిమా ప్లానింగ్ ఉంది. రంగస్థలం తో ఈ కాంబో సూపర్ హిట్ సెన్సేషన్ అనిపించుకోగా మరోసారి ఇద్దరు కలిసి సినిమా చేస్తున్నారు.సుకుమార్, చరణ్ సినిమాలో హీరోయిన్ గా రుక్మిణి వసంత్ ని ఫిక్స్ చేస్తున్నట్టు తెలుస్తుంది. మొన్నటిదాకా రష్మిక వెంట పడిన టాలీవుడ్ మేకర్స్ ఇప్పుడు రుక్మిణి వసంత్ తో సినిమాకు రెడీ అనేస్తున్నారు. అమ్మడు కూడా తన లుక్స్ తో ఆకట్టుకుంటుంది. కాంతార 1 తో రుక్మిణి సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమా తర్వాత సౌత్ లోనే కాదు నేషనల్ వైడ్ గా ఎక్కువగా సెర్చ్ చేసే హీరోయిన్ గా సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది రుక్మిణి.సో ఆ పాపులారిటీని క్యాష్ చేసుకోవాలనే ప్లానింగ్ తోనే మన మేకర్స్ అమ్మడికి వరుస ఛాన్స్ లు ఇస్తున్నారు. తెలుగులో ఎన్ టీ ఆర్ సినిమా వెంటనే చరణ్ సినిమా పడటంతో రుక్మిణికి నిజంగానే టాప్ రేంజ్ క్రేజ్ వచ్చేలా ఉంది.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com